సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM

'ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలి. అందుకు సంక్షేమ పథకాలు పెద్దన్న పాత్ర పోషించాలి'
పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 16
సంచిక: 205



'అష్ట' దిగ్బంధం

14 లో

వన్డే ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై అజేయ రికార్డును కొనసాగిస్తూ భారత్ వరుసగా ఎనిమిదో విజయం సాధించింది. అహ్మదాబాద్‌లో జరిగిన లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. భారత బౌలర్లు బుమ్రా, సిరాజ్, హార్దిక్ పాండ్యా, కుల్దీప్, జడేజా 2 వికెట్లు చొప్పున పడగొట్టి పాకిస్తాన్‌ను 191 పరుగులకే కట్టడి చేశారు. అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ (63 బంతుల్లో 86), శ్రేయస్ అయ్యర్ (62 బంతుల్లో 53 నాటౌట్) భారత విజయాన్ని ఖరారు చేశారు. ఈ ప్రపంచకప్‌లో వరుసగా మూడో గెలుపుతో పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానంలోకి వచ్చింది.

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



హమాస్ కమాండర్ హతం

ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి సారథ్యం వహించిన హమాస్ మిలిటెంట్ సంస్థ కమాండర్ అలీ ఖాదీ హతమయ్యాడు.

వివరాలు 6లో ►



235 మందితో రెండో విమానం

'ఆపరేషన్ అజయ్'లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి మరో 235 మంది భారతీయులను కేంద్రం క్షేమంగా స్వదేశానికి తీసుకువచ్చింది.

వివరాలు 6లో ►



ప్రమాదాలూ.. చికిత్సలు

ఏటా అక్టోబర్ 17ను 'వరల్డ్ ట్రామా డే'గా పాటిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలప్పుడు అందించాల్సిన చికిత్సలపై కథనం.

వివరాలు 13లో ►



న్యూజిలాండ్ ప్రధానిగా క్రిస్టఫర్

న్యూజిలాండ్ ప్రధానిగా క్రిస్టఫర్ లుక్సన్ ఎన్నికయ్యారు. నేషనల్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఆయన 40 శాతం ఓట్లు సాధించారు.

వివరాలు 6లో ►

ఫ్యాక్ట్‌చెక్

అప్పులపై తప్పుడు కథనం

- ఐదు నెలల్లోనే ఏడాది అప్పు అంటూ రామోజీ గగ్గోలు
- బాబు హయాంలో 2018–19లో బడ్జెట్ అనుమతికి మించి అదనంగా రూ.9,546 కోట్లు అప్పు

12 లో

అంచనా ఓకే



పోలవరం తొలిదశ సవరించిన అంచనా వ్యయం రూ.31,625.38 కోట్లకు సీడబ్ల్యూసీ ఆమోదం

- ఇప్పటివరకూ తొలిదశ పనులకు చేసిన వ్యయం రూ.16,119.57 కోట్లు
- మిగిలిన పనుల వ్యయం రూ.15,505.81 కోట్లు
- ఈ మేరకు నిధులివ్వాలని కేంద్ర జలశక్తి శాఖకు కేంద్ర జలసంఘం సిఫారసు..దీనిని కేంద్ర ఆర్థిక శాఖకు పంపనున్న జలశక్తి శాఖ
- ఆర్థిక శాఖ ఆమోదించాక కేంద్ర కేబినెట్‌కు.. అక్కడ ఆమోదిస్తే పోలవరానికి నిధులు విడుదల
- ఫలిస్తున్న సీఎం వైఎస్ జగన్ కృషి

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపిస్తున్న చొరవ.. చేస్తున్న కృషి సత్ఫలితాలిస్తోంది. గత టీడీపీ హయాంలో జరిగిన తప్పిదాలను.. కమీషన్ల వేటలో నాటి సీఎం చంద్రబాబు ప్రాజెక్టు నిర్మాణంలో అవలంబించిన అస్తవ్యస్త విధానాలను ఒక్కోటి సరిదిద్దుతూ ప్రస్తుత ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధపట్ల సాగు నీటి రంగ నిపుణులు సైతం ప్రశంసిస్తున్నారు. ఎందుకంటే.. ఈ ప్రాజెక్టు తొలిదశ సవరించిన అంచనా వ్యయాన్ని రూ.31,625.38 కోట్లుగా కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) తాజాగా తేల్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ఛైర్మన్ కుశ్వీందర్‌సింగ్ వోరా ఆమోదించి దాన్ని కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి శుక్రవారం రాత్రి పంపారు. ఈ ప్రతిపాదనను లాంఛనంగా ఆమోదించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్‌కు

మిగతా 2వ పేజీలో ►

వచ్చే నెల 15 తర్వాత రాష్ట్రంలో 'కుల గణన'

2 లో

నేటి అలంకారము
శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి



NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venco CHICKEN
సూచించిన నేటి గ్రుడ్లు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గ్రుడ్ల రిటైల్ ధర ₹ 72 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	132	డ్రస్సిడ్ స్కిన్‌తో	223
	రిటైల్ లైవ్ బర్డ్	154	స్కిన్‌లెస్	254

బాబు ఆరోగ్యం బాగుంది

67 కిలోల బరువు ఉన్నారు

- జీజీహెచ్ నుంచి ప్రత్యేక వైద్య బృందం ఏర్పాటు చేశాం
- వైద్య పరీక్షల్లో ఏ మార్పూ లేదు: జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్
- చంద్రబాబు శరీరంపై దద్దుర్లకు మందులు ఇచ్చాం: వైద్య బృందం

2 లో



మీడియా సమావేశంలో వైద్యాధికారి, జైళ్ల శాఖ డీఐజీ

టవర్ ఏసీ ఏర్పాటు చేయండి: ఏసీబీ కోర్టు

2 లో

పురందేశ్వరి 'సిండికేట్' రాజకీయం

- ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం షాపులు
- గతంలోకంటే షాపుల సంఖ్య భారీగా తగ్గింపు.. ఆదాయం కోల్పోయిన మద్యం సిండికేట్లు
- సిండికేట్ల కోసం రంగంలోకి ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు
- బాబు అరెస్టుతో ఈ బాధ్యతలు నెత్తికెత్తుకున్న పురందేశ్వరి

- వివరాలు 8లో

క్లుప్తంగా...

వైజాగ్‌పోర్టు, ఎన్‌బీసీసీ మధ్య ఎంవోయూ



ఎంవోయూ పత్రాలతో పోర్టు, ఎన్‌బీసీసీ అధికారులు

సాక్షి, విశాఖపట్నం: పోర్టు పరిధిలో భవనాల ఆధునికీకరణకు విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ (వీపీఏ), నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ(ఎన్‌బీసీసీ)తో పరస్పర అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ మేరకు పోర్టు తరఫున చైర్మన్ డా.అంగముత్తు, ఎన్‌బీసీసీ తరఫున జీఎం(రిటైల్) పీఎస్ రావు ఎంవోయూ పత్రాలపై శనివారం సంతకాలు చేశారు. ఒప్పందంలో భాగంగా విశాఖ పోర్టు పరిధిలోని పలు భవనాలను రూ. 30 కోట్లతో ఆధునికీకరించే పనిని ఎన్‌బీసీసీ చేపడుతుంది. భవనాల్లోని స్థలాన్ని సరైన దిశగా వినియోగించుకోవడం, ఉద్యోగులకు మంచి పని వాతావరణాన్ని కల్పించడం, తద్వారా ఉద్యోగుల నైపుణ్యాన్ని వినియోగించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని పోర్టు కార్యదర్శి వేణుగోపాల్ తెలిపారు. చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఆర్ఎస్ హరికృష్ణ, చీఫ్ ఇంజినీర్ వేణుప్రసాద్ పాల్గొన్నారు.

విశాఖపట్నం ఎన్‌ఆర్‌డీసీకి జాతీయ అవార్డు



గోయల్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సాహు

సాక్షి, విశాఖపట్నం: నేషనల్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్‌డీసీ) విశాఖపట్నం శాఖ జాతీయ అవార్డును సొంతం చేసుకుంది. కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నేషనల్ ఐపీ అవార్డ్స్–2023 వేడుకలు శనివారం నిర్వహించారు. ఇందులో భాగంగా.. మేధో సంపత్తి హక్కులను అందించేందుకు ప్రోత్సహిస్తోన్న ఎన్ఆర్‌డీసీ విశాఖకు ప్రత్యేక అవార్డు వరించింది. స్పెషల్ సైటేషన్ అవార్డుని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ చేతుల మీదుగా ఎన్ఆర్‌డీసీ రీజనల్ మేనేజర్ అండ్ హెడ్ డా.బీకే సాహు అందుకున్నారు.

■ తెలంగాణ

హామీలను నెరవేర్చిన పార్టీలకే ఓటేయాలి

ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో ప్రజల మేనిఫెస్టో విడుదల

సాక్షి, హైదరాబాద్: 'మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన పార్టీలకు, మంచి చేస్తారనే అభ్యర్థులకే ఓటేయాలి. అధికారంలోకి రావడం కోసం అనేక వాగ్దానాలు చేస్తుంటారు. కానీ అవి అమలయ్యే హామీలా? కాదా? అనేది చూడాలి. అలాగే ఇంతకుముందు ఇచ్చిన హామీలను ఏ మేరకు అమలు చేశారో చూడాలి. పార్టీలిచ్చే హామీలు రాష్ట్ర బడ్జెట్‌ను మించిపోతున్నాయి. కొన్ని పార్టీల మేనిఫెస్టోలు ఉత్తుత్తివిగా ఉంటున్నాయి' అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ (ఎఫ్‌జీజీ) 'ప్రజల మేనిఫెస్టో–2023'ని విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వరరావు, ఎఫ్‌జీజీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం పోయేలా ఉంది. పార్టీలు చట్టాల పరిధిలో లేక తామే ఒక చట్టంగా వ్యవహరిస్తున్నాయి. గెలిచిన పార్టీలు అంతా తమదే అనుకుంటున్నాయి. మార్పు కోసం రాజ్యాంగ సంస్కరణలు రావాలి' అని చెప్పారు.

బాహుబలి తెరకు 'ప్రపంచ' రికార్డు

హైటెక్స్‌లో క్రికెట్ మ్యాచ్‌ల వీక్షణానికి భారీ తెర



మాదాపూర్ (హైదరాబాద్): ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్‌లను అభిమానులు వీక్షించేందుకు మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన భారీ తెర వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. హైటెక్స్ బయట 80 అడుగుల వెడల్పు, 36 అడుగుల ఎత్తు భారీ తెరను, హైటెక్స్‌లోని హాల్–2లో 64 అడుగుల వెడల్పు, 22 అడుగుల ఎత్తు తెరను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నటి శ్రేయశరణ్ తెరను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంధ క్రికెటర్లకు బ్యాట్లు, బాల్స్ అందజేశారు. కార్యక్రమంలో పెర్నోడ్ రికార్డ్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ, ఏపీ రీజియన్ హెడ్ అనంత్‌స్వరూప్, మార్కెటింగ్ హెడ్ నవనీత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాబు ఆరోగ్యం బాగుంది

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని జైళ్ల శాఖ డీఐజీ రవికిరణ్ స్పష్టం చేశారు. ఆయన వైద్య పరీక్షలకు ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామని చెప్పారు. చంద్రబాబు ఆరోగ్యంపై ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు చేస్తున్న అసత్య ఆరోపణలపై జీజీహెచ్ వైద్య బృందం, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లతో డీఐజీ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. చంద్రబాబు 67 కిలోల బరువు ఉన్నారన్నారు. ఆయనకు నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఎటువంటి మార్పు లేదని తెలిపారు. జీజీహెచ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ సర్జరీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివకుమార్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్కండేయులు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ డెర్మటాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సునీతాదేవి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అనస్థీషియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహేంద్ర, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పాథాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.హిమజ బృందం చంద్రబాబు ఆరోగ్యాన్ని పూర్తిగా పరిశీలించిందని వెల్లడించారు.



మీడియాతో మాట్లాడుతున్న డీఐజీ రవికిరణ్, ఎస్పీ పి.జగదీష్, వైద్య బృందం

స్టెరాయిడ్స్ ఇవ్వడం లేదు..

ఈ సందర్భంగా వైద్య బృందం మాట్లాడుతూ.. చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి అన్నీ బాగున్నాయని చెప్పారు. తమతో ఆయన బాగా మాట్లాడారన్నారు. అన్ని విషయాలు అడిగామన్నారు. షుగర్ కూడా అదుపులోనే ఉందని తెలిపారు. చంద్రబాబు వాడుతున్న మందులను కూడా పరిశీలించామన్నారు. శరీరంపై దద్దుర్లు ఉన్నాయని.. వాటికి ఆయన వాడుతున్న మందులతో పాటు తాము కొన్ని రకాల మందులు ఇచ్చామని వివరించారు. స్టెరాయిడ్స్ ఇస్తున్నారన్న మాట పూర్తిగా అసత్యమన్నారు. శరీరంపై ఉన్న దద్దుర్ల దృష్ట్యా చల్లని వాతావరణంలో ఆయన ఉండాలని చెప్పారు. జీజీహెచ్‌లో చంద్రబాబుకు వైద్య పరీక్షల నిమిత్తం ప్రత్యేక గది ఏర్పాటు చేయలేదన్నారు. నిత్యం జీజీహెచ్‌లో ఒక ప్రత్యేక గది ఉంటుందని స్పష్టం చేశారు. కాగా చంద్రబాబుకు ఏసీ ఏర్పాటు చేస్తారా అని మీడియా అడిగిన ప్రశ్నకు డీఐజీ రవికిరణ్ సమాధానం చెబుతూ ఇప్పటివరకు జైళ్ల శాఖలో ఖైదీలకు ఏసీ ఏర్పాటు చేయలేదన్నారు. కాబట్టి తాము ఏసీని ఏర్పాటు చేయలేమని స్పష్టం చేశారు. వైద్య బృందం ఇచ్చిన నివేదికను కోర్టుకు అందజేస్తామన్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని తెలిపారు. జైలు లోపల 85 ఏళ్ల వృద్ధ ఖైదీ కూడా ఉన్నారన్నారు. జైలు లోపల ఉన్న అందరినీ జాగ్రత్తగా చూస్తామని చెప్పారు. చంద్రబాబు ప్రత్యేక ఖైదీ అయినందున మరింత శ్రద్ధ తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. జైలులో జరుగుతున్న ప్రతి విషయాన్ని కోర్టుకు నివేదిస్తున్నామని వివరించారు.

చంద్రబాబును కలిసిన లోకేశ్

చంద్రబాబును ఆయన తనయుడు నారా లోకేశ్, భువనేశ్వరి, తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ములాఖత్‌లో కలిశారు. శనివారం మధ్యాహ్నం 40 నిమిషాల పాటు జరిగిన ములాఖత్ అనంతరం వారు జైలు నుంచి నేరుగా వారు ఉంటున్న క్యాంప్‌కు వెళ్లారు. కాగా ములాఖత్‌లో లోకేశ్ డీఐజీ రవికిరణ్‌తో వాగ్వాదానికి దిగారని సమాచారం. తన తండ్రి ఆరోగ్యం బాగాలేదని, ప్రభుత్వ వైద్యులు నివేదిక ఇచ్చినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. డీహైడ్రేషన్ బారిన పడిన చంద్రబాబును వైద్యులు సూచించిన మేరకు చల్లటి వాతావరణంలో ఎందుకు ఉంచడం లేదని నిలదీసినట్టు తెలిసింది.

రిపోర్టును బయట ఎవరికీ ఇవ్వలేదు..

చంద్రబాబుకు నిర్వహించిన వైద్య పరీక్షల రిపోర్టును జీజీహెచ్ వైద్య బృందం తమకు అందించిందని డీఐజీ రవికిరణ్ చెప్పారు. ఆ రిపోర్టును తాము బయట ఎవరికీ ఇవ్వలేదన్నారు. చంద్రబాబు తరఫున వచ్చిన లాయర్లు ఇవ్వాలని అడిగితే ఆయన అనుమతి తీసుకుని, సంతకం చేయించుకుని రిపోర్టును లాయర్లకు అందజేశామని తెలిపారు. అందులో ఒక లైనును జైలు అధికారులు బ్లాక్ మార్కర్‌తో కనిపించకుండా చేశారన్న వార్తలు పూర్తిగా అవాస్తమన్నారు. ఆ లెటర్‌పై బ్లాక్ మార్కు చేసి ఎవరు వైరల్ చేస్తున్నారో తమకు తెలియదని చెప్పారు. కాగా తమ పట్ల డీఐజీ దురుసుగా ప్రవర్తించారని లోకేశ్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. ములాఖత్ సమయం ముగిసిందని.. నిబంధనల ప్రకారం మీరు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైందని మాత్రమే చెప్పానన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే @5.28 కోట్లు

- రికార్డు స్థాయిలో వైద్య పరీక్షలు
- ఇప్పటి వరకు 5,28,33,324 (ఏడు రకాల) ఉచిత వైద్య పరీక్షలు
- అందుబాటులో 172 రకాల మందులు
- జీవనశైలి వ్యాధులు, పోషకాహారంపై ఆరోగ్య శిబిరాల్లో కౌన్సెలింగ్
- పెద్ద చికిత్సలు అవసరమైన వారిని నెట్‌వర్క్ ఆస్పత్రులకు రిఫర్

జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేలో ఈ నెల 11వ తేదీ నాటికి నిర్వహించిన ఆరోగ్య పరీక్షలిలా..

రక్తపోటు(బీపీ)	1,79,78,298
మధుమేహం(షుగర్)	1,53,29,761
హిమోగ్లోబిన్	1,90,00,958
మూత్రం(యూరిన్)	1,89,076
మలేరియా	1,15,547
డెంగీ	65,812
కఫం	1,53,872
మొత్తం ఆరోగ్య పరీక్షలు	5,28,33,324

సాక్షి, అమరావతి : జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే ద్వారా రాష్ట్రంలో పౌరులకు రికార్డు స్థాయిలో ఉచితంగా వైద్య పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నెల 11వరకు మొత్తం 5,28,33,324(ఏడు రకాల) వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ నెల 16వ తేదీ నుంచి ఏఎన్ఎంలు, కమ్యునిటీ హెల్త్ ఆఫీ సర్‌లు ఇంటింటికీ వెళ్లి ఆ ఇంట్లో వారికి ఆరోగ్య పరీక్షలు చేయడం ప్రారంభించారు. మరోవైపు, గత నెల 30వ తేదీ నుంచి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శిబిరాలకు భారీగా జనం వచ్చి అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు మందులు తీసుకుంటున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేలో మొత్తం ఏడు రకాల పరీక్షలు చేస్తున్నారు. బీపీ, షుగర్, మూత్ర (యూరిన్), హిమోగ్లోబిన్, మలేరియా, డెంగీ, కఫం పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆరోగ్య శిబిరాలకు రాక ముందే పౌరుల ప్రొఫైల్‌తో కూడిన కేస్ షీట్‌ను ప్రింట్ చేసి ఇస్తున్నారు. అలాగే ఇంటింటి సర్వే రోగులకూ ఆరోగ్య శిబిరాల్లో కేస్ షీట్ ఇస్తున్నారు. వీరందరికీ ఆరోగ్య శిబిరాల్లో స్పెషలిస్ట్ సేవలందిస్తున్నారు. మహిళా రోగుల కోసం ప్రత్యేకంగా మహిళా వైద్యులు సేవలందిస్తు న్నారు. 172 రకాల డ్రగ్స్ అందుబాటులో ఉంచి.. అవసరాన్ని బట్టి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఎల్ఎఫ్‌టీ, ఆర్ఎఫ్‌టీ, సీరమ్ వంటి 53 రకాల తదుపరి పరీక్షల కోసం పీహెచ్‌సీలకు అను సంధానం చేయడంతో పాటు ఏఎన్ఎం ద్వారా పరీ క్షల ఫలితాలను తెలియజేస్తున్నారు. ఆ తర్వాత ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఫాలోఅప్ చేయిస్తున్నారు. పెద్ద చికిత్సలు అవసరమైన వారిని నెట్‌వర్క్ ఆస్ప త్రులకు రిఫర్ చేస్తున్నారు. పోషకాహార ప్రదర్శనలతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎలా తయారుచేయాలనే దానిపైనా కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఆరోగ్య శిబిరాల్లో టీబీ, కుష్ఠు పరీక్షలు చేసిన ప్పుడు పాజిటివ్ అని తేలితే ఉచితంగా వైద్యం అందిస్తున్నారు.

శిబిరాల్లోనే ఆరోగ్యశ్రీ కార్డులు

ఆరోగ్య శ్రీ కార్డుల్లేని అర్హులైనవారికి ఆరోగ్య శిబిరాల్లోనే కార్డులు మంజూరుచేస్తున్నారు. తీవ్రమైన పోషకాహార లోపం కేసులను గుర్తించడంతో పాటు, పోషకాహార పునరావాస కేంద్రాలకు సిఫారుసు చేస్తున్నారు. పిల్లల్లో పుట్టకతో వచ్చే లోపాలను గుర్తించి అవసరమైన చికిత్సలు సూచిస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో చికిత్సలకు వచ్చే వారి కోసం కుర్చీలు, తాగునీటి వసతి కల్పిస్తున్నారు. ఆరోగ్య శిబిరాల నిర్వహణకు ఒక్కో విలేజ్ క్లినిక్‌కు రూ.20 వేల చొప్పున, పట్టణ పీహెచ్‌లకు రూ.40 వేల చొప్పున ప్రభుత్వం విడుదల చేసింది. ఆరోగ్య శిబిరాలను సజావుగా నిర్వహించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో పీహెచ్‌సీ పరిధిలో నలుగురు, పట్టణాల్లో 4–5 పీహెచ్‌సీల పరిధిలో ఒకరిని పర్యవేక్షణ కోసం నియమించారు.

బాబుకు టవర్ ఏసీ ఏర్పాటు చేయండి

- రాజమహేంద్రవరం జైలు అధికారులకు ఏసీబీ కోర్టు ఆదేశం
- ఏసీ ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలంటూ చంద్రబాబు పిటిషన్
- ఆన్‌లైన్‌లో విచారణ జరిపిన న్యాయస్థానం జైలు అధికారులు, వైద్యులను విచారించిన కోర్టు
- స్కిన్ అలర్జీ తప్ప మరే సమస్యలు లేవన్న వైద్యులు



సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అరెస్టయి ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబుకు టవర్ ఏసీ సదుపాయం కల్పించాలని జైలు అధికారులను ఏసీబీ కోర్టు ఆదేశించింది. ఈ మేరకు బాబు ఉంటున్న బ్యారెక్‌లో చల్లదనం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించింది. అందులో భాగంగా ఆయన గదిలో టవర్ ఏసీ ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేసింది. వాతావరణం కారణంగా బ్యారెక్‌లో ఉక్కపోతగా ఉండటంతో ఇప్పటికే తనకున్న చర్మ సమస్యల కారణంగా చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారు. అయితే జైలులో ఏసీ ఏర్పాటు చేసేందుకు జైలు నిబంధనలు అనుమతించకపోవడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. వైద్యుల సూచనల మేరకు తన బ్యారెక్‌లో చల్లదనం ఉండేలా ఏర్పాటు చేయాలని జైలు అధికారులను ఆదేశించాలని కోరుతూ శనివారం రాత్రి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఏసీబీ న్యాయస్థానం ఆన్‌లైన్‌లో విచారణ జరిపింది. ఈ సందర్భంగా ఏసీబీ కోర్టు న్యాయాధికారి రాజమండ్రి జైలు అధికారులు, వైద్యులతో కూడా మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు స్కిన్ అలర్జీ ఉందని వైద్యులు కోర్టుకు తెలిపారు. ఇది కాకుండా చంద్రబాబుకు మరేమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా? అని వైద్యులను కోర్టు ప్రశ్నించింది. మరే ఆరోగ్య సమస్యలు లేవని, కేవలం స్కిన్ అలర్జీతో మాత్రమే ఆయన బాధపడుతున్నారని వైద్యులు వివరించారు. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సీఐడీ తరఫున స్పెషల్ పీపీ యడవల్లి నాగ వివేకానంద వాదనలు వినిపించారు. చంద్రబాబుకున్న స్కిన్ అలర్జీ సమస్యను లూథ్రా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. చల్లని వాతావరణంలో ఆయన ఉండాలని వైద్యులు సిఫారసు చేశారని కోర్టుకు వివరించారు. న్యాయాధికారి స్పందిస్తూ.. చంద్రబాబు అభ్యర్థనపై మీరేమంటారని వివేకానందను ప్రశ్నించారు. నిర్ణయాన్ని కోర్టు విచక్షణకే వదిలేస్తున్నామని వివేకానంద చెప్పారు. దీంతో న్యాయాధికారి రాజమండ్రి జైలులో చంద్రబాబు ఉంటున్న బ్యారెక్‌లో టవర్ ఏసీ ఏర్పాటు చేయాలని జైలు అధికారులను ఆదేశించారు. ఎంత సేపట్లో ఏసీ సదుపాయం ఏర్పాటు చేయగలరని ప్రశ్నించారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని జైలు అధికారులు తెలిపారు. దీన్ని న్యాయాధికారి రికార్డ్ చేశారు.

వచ్చే నెల 15 తర్వాత రాష్ట్రంలో 'కుల గణన'

- రాష్ట్రంలో కులాల వారీగా వివరాల సేకరణ
- గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల ద్వారా వివరాల సేకరణ
- మండల స్థాయిలో ఆర్ఐ, డివిజన్ స్థాయి ఆర్డీవో ఆధ్వర్యంలో శాంపిల్ రీవెరిఫికేషన్
- సర్వేకు మొబైల్ యాప్‌ను సిద్ధం చేస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల శాఖ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో కులాల వారీగా అధికారిక సర్వే(కుల గణన)కు ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 15 తర్వాత రాష్ట్రమంతటా ఈ సర్వే మొదలుపెట్టేందుకు అధికారులు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. వలంటీర్లతో సంబంధం లేకుండా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు ద్వారా ఈ సర్వే చేపడతారు. సచివాలయాల ఉద్యోగులు ఆయా సచివాలయాల పరిధిలో ఉండే ఇంటింటి వివరాలు సేకరిస్తారు. పారదర్శకత కోసం.. సచివాలయాల వారీగా జరిగిన సర్వేపై మండల స్థాయిలో శాంపిల్‌గా అక్కడక్కడా పది శాతం ఇళ్లకు సంబంధించి సంబంధిత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ)ఆధ్వర్యంలో పునః పరిశీలన జరుపుతారు. మూడో స్థాయిలోనూ.. కింది స్థాయిలో జరిగిన సర్వేపై రెవెన్యూ డివిజన్ స్థాయిలో అక్కడి స్థానిక ఆర్డీవో ఆధ్వర్యంలోనూ శాంపిల్ పునఃపరిశీలన చేపడతారు. రాష్ట్ర ప్రణాళిక శాఖతో పాటు బీసీ, సాంఘిక సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఈ కుల గణనకు సంబంధించిన పూర్తి స్థాయి విధివిధానాలపై రూపకల్పన జరుగుతోంది. మరో పక్క క్షేత్ర స్థాయిలో సమర్థంగా సర్వే చేపట్టేందుకు వీలుగా గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇందుకోసం మొబైల్ యాప్‌ను సిద్ధం చేస్తోంది. కులగణన ప్రత్యేక మొబైల్ యాప్ తయారీపై ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల శాఖలో కీలక అధికారుల స్థాయిలో రెండు విడతల సమావేశాలు కూడా ముగిశాయి. జనాభా ప్రాతిపదికన సమాన అవకాశాలు పొందేలా దేశ వ్యాప్తంగా కులగణన జరపాలంటూ బీసీ సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నో ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రక్రియలో భాగంగా..ఏపీలో ప్రత్యేకంగా కుల గణన చేపట్టేందుకు సీఎం జగన్ గతంలోనే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఇదిలా ఉంటే, నవంబర్ 15కు ముందే రాష్ట్రంలోని వివిధ కుల సంఘాల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

అంచనా ఓకే

▶ మొదటి పేజీ తరువాయి


ఆమె పంపనున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదించాక దానిని కేంద్ర కేబినెట్‌కు నివేదిస్తారు. అంతకుముందు.. తాజా ధరలను పరిగణలోకి తీసుకుని పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయడానికి నిధులిచ్చి సహకరించాలని సీఎం వైఎస్ జగన్ చేసిన విజ్ఞప్తికి ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో.. సవరించిన అంచనాలకు కేంద్ర కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం దాదాపు ఖాయం. దీంతో పోలవరానికి నిధుల సమస్య తీరడంతోపాటు ప్రాజెక్టు సత్వర పూర్తికి మార్గం సుగమం అవుతుంది. కమీషన్ల కక్కుర్తితో చంద్రబాబు చేసిన పాపాలను ప్రక్షాళన చేస్తూ పోలవరాన్ని పూర్తిచేయడానికి సీఎం వైఎస్ జగన్ చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నారనడానికి ఇది మరో నిదర్శనమని అధికార వర్గాలు కొనియాడుతున్నాయి. కేంద్ర జల్‌శక్తి శాఖ మార్గదర్శకాల మేరకు తొలిదశ పనులు పూర్తయ్యాక రెండో దశ పనుల సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం సీడబ్ల్యూసీకి పంపుతుంది.

రూ.15,505.81 కోట్ల పనులు మిగులు..

పోలవరం ప్రాజెక్టు తొలిదశలో ఇప్పటికే పూర్తయిన పనులకు చేసిన వ్యయం.. కాంట్రాక్టర్లకు అప్పగించిన పనుల్లో మిగిలిన పనుల వ్యయం.. చంద్రబాబు నిర్వాకంవల్ల దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పునర్నిర్మాణం వంటి అదనంగా చేపట్టాల్సిన పనులు.. లైడార్ సర్వేలో 41.15 మీటర్ల కాంటూర్ పరిధిలోకి వచ్చే 36 గ్రామాల ప్రజలకు పునరావాసం కల్పించడానికి అయ్యే వ్యయాలను పరిగణలోకి తీసుకుని సవరించిన అంచనా వ్యయాన్ని సీడబ్ల్యూసీ ఆమోదించింది. దీని ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు తొలిదశ సవరించిన అంచనా వ్యయం రూ.31,625.38 కోట్లు. ఇందులో రూ.16,119.57 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. రూ.15,505.81 కోట్ల పనులు మిగిలాయి. కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేస్తే నిధుల సమస్య పరిష్కారమవుతుంది.

'రెండో దశ' సవరించిన అంచనా వ్యయానికీ ఓకే..

పోలవరం ప్రాజెక్టు కనీస నీటి మట్టం 41.15 మీటర్లు (119.4 టీఎంసీలు) కాగా.. గరిష్ట నీటి మట్టం 45.72 మీటర్లు (194.6 టీఎంసీలు). సీడబ్ల్యూసీ మార్గదర్శకాల మేరకు ప్రాజెక్టు పూర్తయ్యాక మొదటి ఏడాది నిల్వ సామర్థ్యంలో 1/3వ వంతు నీటిని నిల్వచేస్తారు. ఆ మరుసటి ఏడాది 2/3వ వంతు.. ఆ తరువాత పూర్తిస్థాయిలో నీటినిల్వ చేయాలి. నీటి నిల్వచేసే సమయంలో ఏవైనా లీకేజీలుంటే వాటికి అడ్డుకట్ట వేసి ప్రాజెక్టుకు భద్రత చేకూర్చాలన్న ఉద్దేశంతోనే సీడబ్ల్యూసీ ఈ మార్గదర్శకాలను రూపొందించింది. వీటి ప్రకారం పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యాక తొలిఏడాది 41.15 మీటర్లలో నీటినిల్వ చేస్తారు. ఆ తరువాత దశల వారీగా నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తూ గరిష్ట నీటి మట్టం 45.74 మీటర్లలో నీటినిల్వ చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఇక రెండో దశలో 45.72 మీటర్ల వరకూ అంటే.. పూర్తిస్థాయిలో నీటి నిల్వకు నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికి, మిగిలిన పనులకు సంబంధించి సవరించిన వ్యయ ప్రతిపాదనను తొలిదశ పనులు పూర్తయ్యే దశలో పంపాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సూచించింది.



సీడబ్ల్యూసీ ఆమోదించిన ప్రకారం పోలవరం ప్రాజెక్టు తొలిదశ సవరించిన అంచనా వ్యయం ఇలా.. (రూ.కోట్లలో)

పనులు	మార్చి 31, 2023 నాటికి పూర్తయిన పనుల వ్యయం	మిగిలిన పనుల వ్యయం	మొత్తం వ్యయం
భూసేకరణ	3,143.25	2,125.27	5,268.53
నిర్వాసితుల పునరావాసం	1,878.73	5,677.58	7,556.31
హెడ్ వర్క్స్	7,754.13	6,867.03	14,621.16
ఎడమ కాలువ	1,465.58	782.14	2,247.73
కుడి కాలువ	1,877.87	53.78	1,931.65
మొత్తం	16,119.57	15,505.81	31,625.38

సీఎం జగన్ కృషి ఫలితమిది



పోలవరం నిర్మాణ బాధ్యతలను దక్కించుకున్న సమయంలో 2013–14 ధరల ప్రకారం పనులు చేస్తామని 2016, సెప్టెంబరు 7న రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. దాని ప్రకారం పోలవరం వ్యయం రూ.20,398.61 కోట్లే. కానీ.. భూసేకరణ, పునరావాసం కల్పనకే రూ.33,168.23 కోట్లు అవసరం. ఈ నేపథ్యంలో.. 2013–14 ధరల ప్రకారం ప్రాజెక్టును పూర్తిచేయడం అసాధ్యం. ఇదే అంశాన్ని ప్రధాని మోదీకి సీఎం వైఎస్ జగన్ పలుమార్లు వివరించారు. తాజా ధరల మేరకు నిధులు సకాలంలో ఇచ్చి పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తికి ప్రధాని సానుకూలంగా స్పందించారు. ఫలితంగానే పోలవరం తొలిదశ సవరించిన అంచనా వ్యయాన్ని సీడబ్ల్యూసీ ఆమోదించింది.

– శశిభూషణ్‌కుమార్, ముఖ్య కార్యదర్శి, జలవనరుల శాఖ.

పోలవరానికి చంద్రబాబు చేసిన ద్రోహం ఇదీ..

☛ నిజానికి.. విభజన చట్టం ప్రకారం కేంద్రమే కట్టాల్సిన పోలవరం నిర్మాణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలంటూ 2014, జూన్ 8 నుంచి కమీషన్ల కక్కుర్తితో చంద్రబాబు ఒత్తిడి తెస్తూ వచ్చారు. ఈ క్రమంలో ప్రత్యేక హోదాను కూడా తాకట్టు పెట్టేందుకు సిద్ధమవడంతో పోలవరం నిర్మాణ బాధ్యతలను అప్పగించేందుకు కేంద్రం అంగీకరించింది.

☛ పోలవరం నిర్మాణ బాధ్యతలను అప్పగిస్తూనే 2016, సెప్టెంబరు 7న అర్ధరాత్రి నాటి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్‌జైట్లీ చేసిన ప్రకటనలో.. 2013–14 ధరల ప్రకారం నీటిపారుదల విభాగంలో మిగిలిన వ్యయాన్ని మాత్రమే భరిస్తామని మెలికపెట్టారు. దీనికీ చంద్రబాబు అప్పట్లో తలఊపారు.

☛ ఆ తర్వాత.. 2016, సెప్టెంబరు 26న పోలవరానికి నాబార్డు నుంచి రూ.1,981.54 కోట్ల రుణాన్ని విడుదల చేస్తూ.. ఇకపై బడ్జెట్ ద్వారా కాకుండా నాబార్డు రుణం రూపంలోనే నిధులు విడుదల చేస్తామని కేంద్రం పెట్టిన మెలికకు చంద్రబాబు సరేనన్నారు.

☛ అనంతరం.. 2016, సెప్టెంబరు 30న కేంద్ర ఆర్థిక శాఖ కేంద్ర జలశక్తి శాఖకు పంపిన మెమొరాండంలో 2014, ఏప్రిల్ 1 నాటికి పోలవరం ప్రాజెక్టులో మిగిలిపోయిన నీటిపారుదల విభాగం పనులకు అయ్యే వ్యయాన్ని మాత్రమే ఇస్తామని పునరుద్ఘాటించింది.

☛ ఆ తర్వాత ఐదున్నర నెలలకు 2017, మార్చి 15న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో.. 2014, ఏప్రిల్ 1 నాటికి పోలవరం ప్రాజెక్టు పనుల్లో మిగిలిపోయిన నీటిపారుదల విభాగం పనులకయ్యే వంద శాతం వ్యయాన్ని మాత్రమే ఇస్తామని.. అది ఎంతన్నది పోలవరం ప్రాజెక్టు అథారిటీ మదింపు చేస్తుందని.. ఆ ప్రకారమే నిధులిస్తామని స్పష్టంచేసింది. ఆ సమావేశంలో ఉన్న టీడీపీకి చెందిన మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజనాచౌదరి నోరుమెదపలేదు.

☛ అలాగే, 2014, ఏప్రిల్ 1 నాటికి నీటిపారుదల విభాగం వ్యయంలో మిగిలిన మొత్తాన్ని మాత్రమే రీయింబర్స్ చేస్తామని.. అంతకంటే అంచనా వ్యయం పెరిగితే.. దాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని 2017, మే 8న రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర జల్‌శక్తి శాఖ లేఖ రాసినా చంద్రబాబు స్పందించలేదు.

☛ ఇక 2016, సెప్టెంబరు 30న కేంద్ర ఆర్థిక శాఖ జారీచేసిన మెమొరాండం ప్రకారం 2014, ఏప్రిల్ 1 నాటి ధరల ప్రకారం సవరించిన అంచనా వ్యయ ప్రతిపాదనలను సీడబ్ల్యూసీకి పంపామని.. వాటిని ఆమోదించి నిధులు (రూ.20,398.61 కోట్లు) ఇవ్వాలంటూ 2018, జనవరి 12న చంద్రబాబు ప్రధానికి లేఖ రాశారు. నిజానికి.. భూసేకరణ, నిర్వాసితులకు పునరావాసం కల్పించడానికే రూ.33,168.23 కోట్లు అవసరం. అలాంటిది మొత్తం ప్రాజెక్టును రూ.20,398.61 కోట్లకే పూర్తిచేస్తానని చంద్రబాబు అంగీకరించడంలో అంతర్యమేమిటన్నది బహిరంగ రహస్యమే.

☛ నిర్మాణ బాధ్యతలు దక్కించుకున్నాక.. తొలుత అప్పటి టీడీపీ ఎంపీ రాయపాటికి చెందిన ట్రాన్స్‌ట్రాయ్‌ని అడ్డుపెట్టుకుని పనులన్నీ సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించి.. ఆ తర్వాత రామోజీ రావు సమీప బంధువుకు చెందిన నవయుగ, యనమల వియ్యంకుడు సుధాకర్ యాదవ్‌లకు నామినేషన్‌పై పనులు కట్టబెట్టారు. మొత్తం మీద.. సులభంగా చేయగలిగి, అధికంగా లాభాలు వచ్చే పనులు చేసి, కాంట్రాక్టర్లకు దోచిపెట్టి కమీషన్లు వసూలుచేసుకున్న చంద్రబాబు పోలవరాన్ని అస్తవ్యస్తం చేశారు.


గంగపుత్రుల సంక్షేమం కోసమే ‘సాగర్ పరిక్రమ’

కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల

ముత్తుకూరు: గంగపుత్రుల సంక్షేమం కోసమే ‘సాగర్ పరిక్రమ’ కార్యక్రమం చేపట్టినట్లు కేంద్ర మత్స్య, పశుసంవర్థక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి పురుషోత్తం రూపాల చెప్పారు. సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారుల స్థితిగతులు, జీవన ప్రమాణాలు పరిశీలించడానికి ఆయన శనివారం చెన్నై నుంచి ప్రత్యేక నౌకలో నెల్లూరు జిల్లాలోని అదాని కృష్ణపట్నం పోర్టుకు వచ్చారు. ఆయనకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, పోర్టు సీఈవో జీజే రావు స్వాగతం పలికారు. రూపాల పోర్టులో పర్యటించి అక్కడ జరుగుతోన్న అభివృద్ధి, ఎగుమతి దిగుమతుల వివరాలను తెలుసుకున్నారు. సముద్రతీర ప్రాంతంలో ఫిషింగ్ జెట్టీల నిర్మాణాన్ని చేపట్టినట్టు మంత్రి కాకాణి ఆయనకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మత్స్యకార భరోసాపై మంత్రి అప్పలరాజు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు ఎంపీ బీద మస్తాన్‌రావు, మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు, ఎంపీ జీవీఎల్‌తో కలిసి కృష్ణపట్నం ఆర్కాట్‌పాళెంలోని మత్స్యకార గ్రామాలను రూపాల సందర్శించారు.



కృష్ణపట్నం పోర్టు వద్ద కేంద్ర మంత్రి రూపాల, రాష్ట్ర మంత్రులు కాకాణి, సీదిరి



పింఛన్ల పంపిణీ శైలి ఆదర్శనీయం

మంత్రి నారాయణస్వామి



దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు అందజేస్తున్న కేంద్ర మంత్రి నారాయణస్వామి

సాక్షి ప్రతినిధి, విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ పింఛన్ల పంపిణీ విధానం ఆదర్శనీయమని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి ఎ నారాయణస్వామి కితాబు నిచ్చారు. దివ్యాంగులకు పరిశ్రమలు, కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులను శతశాతం కేటాయించాలని కోరారు. విజయనగరంలోని రాజీవ్ క్రీడా ప్రాంగణంలో అలింకో సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ఉపకరణాలను సమకూర్చడంలో విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (వైఎస్సార్‌సీపీ) కృషి అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ. 3.25 కోట్ల మేర నిధులు సమకూర్చిందని చెప్పారు. దివ్యాంగులకు నెలకు రూ.3వేల పింఛను అందజేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పింఛనర్లు అందరికీ నేరుగా వారి ఇంటి వద్దకే, అవినీతికి తావులేకుండా పారదర్శకత పాటిస్తూ పింఛన్లు అందజేస్తున్న వాలంటీరు వ్యవస్థ ఆదర్శప్రాయమని ప్రశంసించారు. అలాగే దివ్యాంగులకు కేంద్రం అందజేసే యూఐడీ కార్డుల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం శతశాతం పూర్తి చేసిందని తెలిపారు. విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ డిప్యూటీ స్పీకరు కోలగట్ల వీరభద్రస్వామి, విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కంబాల జోగులు, కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, కలెక్టరు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.







దూరములో నున్న సహోదరుని కంటె
దగ్గరనున్న పొరుగువాడు వాసి.
– క్రైస్తవ ధర్మం

మార్చింగ్ సాంగ్

నూరు గొడ్లను తిన్న ఒకానొక రాబందు ఓ చిరుగాలి వానకు గాయపడిందట! ఈ గాయం ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదమట! కానీ, గాయపడిన పిట్టల కోసం, రాలిపడిన పువ్వుల కోసం పరితపించడం మాత్రం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమట! పిట్టల గాయాలు మాన్పి నింగిలోకి ఎగరేయడం నేరమట! రాలిన పువ్వులను మాల కూర్చి మందిరానికి చేర్చడం పాపమట! తీతువులు నీతులు చెబుతున్నాయ్. గ్రద్దలు క్రుద్ధమవుతున్నాయ్. తోడేళ్ల తొడలు చరుస్తున్నాయ్!

ఆంధ్రప్రదేశ్ పెత్తందారీ వ్యవస్థ నేడు ప్రజాస్వామ్య పాఠాలను బోధిస్తున్నది. దాని తాబేదార్లు తందానా అంటున్నారు. పెత్తందారీ ప్రజాస్వామ్యం కోసం వందిమాగధులు, భజంత్రీలు సహస్ర గళార్చన చేస్తున్నారు. రాబందుల స్వేచ్ఛపై ఆంక్షలేమిటి? రామోజీల 'చీట్'లకు ఆటంకాలేమిటని ప్రశ్నిస్తున్నారు. తోడేళ్ల మందలు స్వైర విహారం చేసినంత మాత్రాన బంధిస్తారా? ప్రభుత్వ పెద్దలు ఖజానాకు కన్నం వేస్తే అరెస్టు చేస్తారా? అని కూడా ప్రశ్నిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి గ్రహణం పట్టిందని గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఊరేగుతున్నారు.

ఇప్పుడక్కడ ఒక ప్రజాస్వామ్య యుద్ధం జరుగుతున్నది. కులం, మతం, ప్రాంతం, జాతి, స్త్రీ-పురుష వివక్ష లేకుండా భారత రాజ్యాంగం ప్రజలందరికీ ప్రసాదించిన హక్కులను వారికి దఖలు పరచడానికి, ఆదేశిక సూత్రాలను శిరసావహించడానికి అక్కడి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ప్రతిపక్షం, దాని తైనాతీల రూపంలో ఘనీభవించిన పెత్తందారీ వ్యవస్థ ఈ ప్రయత్నాలను అడ్డుకుంటున్నది. దాని దశకంఠాలు రణరంకెలు వేస్తున్నయ్. దాని వేయి చేతులు కత్తులు దూస్తున్నయ్. పేద ధనిక తేడా లేకుండా పుట్టిన ప్రతిబిడ్డ ఆనందంగా ఆరోగ్యంగా పెరగడం కోసం, ఉన్నత లక్ష్యాల వైపు స్వేచ్ఛగా పరుగెత్తగలగడం కోసం, అందలాలు అందుకోవడం కోసం సమానావకాశాలుండాలని రాజ్యాంగం వాంఛించింది. ఆ వాంఛితానికి వాస్తవ రూపు కట్టడం కోసం వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. పెత్తందారీ వ్యవస్థ ప్రయోజనాలకు ఈ ప్రయత్నాలు వ్యతిరేకం. కనుకనే తెలుగుదేశం – యెల్లో మీడియాల సేనాధిపత్యంలో మోహరించిన పెత్తందారీ వ్యవస్థ యుద్ధం ప్రకటించింది. అందుకే రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పోరాటాన్ని 'క్లాస్ వార్'గా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు.

'వర్గ పోరాటానికి' తన సేనావాహినిని సమాయత్తం చేస్తూ ఈ వారం విజయవాడలో వైఎస్ జగన్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలం, ఆ పైస్థాయి పార్టీ నేతలందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు. 'మీరే నా సేనాపతులు. మీరే నా దళపతులు'... అంటూ ఈ సమావేశంలో ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. నిజానికది ప్రసంగం కాదు. ఒక మార్చింగ్ సాంగ్. కవాతు గీతం. 'పదండి ముందుకు, పదండి తోసుకు... పోదాం పోదాం పైపైకి! కదం తొక్కుతూ పదం పాడుతూ హృదంతరాళం గర్జిస్తూ' అని శ్రీశ్రీ చెప్పినట్టుగా సాగిందా ప్రసంగ పాఠం. ప్రజలందరికీ సమాన హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం తన ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 'మాగ్నా కార్టా'పై ఆయన తన దళపతులకు సంపూర్ణ అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

నా... నా... నా... నా... నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు, నా అగ్రకులాల పేదలు అని పదేపదే సంబోధిస్తూ ఆయన తన పొలిటికల్ ఫిలాసఫీని ఘంటాపథంగా ప్రకటించారు. ఆ ఫిలాసఫీని పార్టీ నాయకశ్రేణుల మెదళ్లలోకి బలంగా జొప్పించే ప్రయత్నం చేశారు. గడిచిన ఎన్నికల్లో మేనిఫెస్టో రూపంలో ప్రకటించిన 'మాగ్నాకార్టా'ను 99 శాతం అమలు చేశామని ఆయన ఈ సభలో ప్రకటించారు. ''ఈ 52 మాసాల్లో మనం చేసిన మంచే మన బలం... మన ధైర్యమని చెబుతూ ఎన్ని కష్టాలు, నష్టాలు ఎదురైనా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్న నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాం. దేవుడి దయ మనకు తోడుగా ఉన్నది. చేసిన అభివృద్ధి కళ్లెదుట కనిపిస్తున్నది. కనుక 'వై నాట్ 175' అనేది మన లక్ష్యం కావాల''ని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచే ప్రయత్నం చేశారు.

ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలుచేస్తూ సాగిన ఐదేళ్ల పదవీ కాలానికి ఒక వినూత్నమైన క్లైమాక్స్ సన్నివేశాన్ని ప్రజా ఉద్యమ రూపంగా మలిచి ఆయన పార్టీ శ్రేణుల ముందుంచారు. ఈ ఉద్యమం నాలుగు రూపాల్లో సంక్రాంతి పండుగ దాకా కొనసాగుతుంది. ఆ తర్వాత పెన్షన్ల పెంపుతో సహా మరో మూడు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖాన్ని పూరించబోతున్నది. ఈ నాలుగంచెల ఉద్యమంలో భాగంగా పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికీ, ప్రతి ఓటరుకూ చేరువవుతాయి. 'మా పరిపాలనలో మీ ఇంట్లో మంచి జరిగితేనే మాకు ఓటేయండ'ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇదివరకే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఒక్క మాటతోనే ఆయన పార్టీ సగం యుద్ధాన్ని గెలిచింది. అదే సందేశాన్ని పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటి గడప ముందు వినిపిస్తారు.

క్లైమాక్స్‌లోని మొదటి ఉద్యమ రూపం – 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం'. ఇది ప్రారంభమై పదిహేను రోజులు విజయవంతంగా నడిచింది. ఇంకో ఇరవై ఐదు రోజులు కొనసాగుతుంది. ఇందులో భాగంగా పదిహేను వేల ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామాన్నీ, ఇంటినీ జల్లెడపడుతున్నారు. ఈ శిబిరాలు అందరికీ పరీక్షలు చేసి, సమస్యలున్నవారికి మందులు ఇవ్వడానికి మాత్రమే పరిమితం కావడం లేదు – జబ్బులున్న వారినీ, దీర్ఘకాలిక రోగాలున్నవారినీ కూడా గుర్తించి వారికి చేయూతనిచ్చి రోగం నయమయ్యే దాకా నిలబెట్టే కార్యక్రమాన్ని కూడా డిజైన్ చేశారు.

ఈ శిబిరాలు జరిగినన్ని రోజులు ఊరూవాడా అంతటా ఆరోగ్య రంగంపై చర్చ జరుగుతుంది. ప్రభుత్వ వైద్య సేవలు నాడు ఎలా ఉన్నాయి, నేడు ఎలా ఉన్నాయనే చర్చ జరుగుతుంది. యాభై వేలకు పైగా వైద్య సిబ్బందిని కొత్తగా నియమించడం, ఊరూరా వెలసిన ఆరోగ్య కేంద్రాలు, పటిష్ఠమైన పీహెచ్‌సీలు, అందుబాటులోకి ఫ్యామిలీ డాక్టర్ పథకం, అంబులెన్స్ సర్వీసులు, కొత్తగా వచ్చిన మెడికల్ కాలేజీలు వగైరా విషయాలన్నింటిపై జనంలో చర్చ జరుగుతుంది. వారికి అవగాహన పెరిగి, వైద్య సేవలను గరిష్ఠంగా వినియోగించుకోగలుగుతారు.



'వై ఏపీ నీడ్స్ జగన్' అనేది రెండో దశ కార్యక్రమం. ఇది కూడా నలభై రోజుల దీక్ష. ఇందులో కూడా పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటి తలుపునూ తడతారు. ఐదేళ్లలో వచ్చిన మార్పులను గుర్తు చేస్తారు. పరిపాలనా వికేంద్రీకరణనూ, కొత్త జిల్లాలను, గ్రామ సచివాలయాలను, వలంటీర్ వ్యవస్థను, వాటి ప్రయోజనాలనూ గుర్తు చేస్తారు. చేరువైన ఆరోగ్య రంగాన్నీ, మెరుగైన విద్యా వ్యవస్థనూ పరిశీలించాలని చెబుతారు. ఆ ఊరికి కొత్తగా వచ్చిన ఆర్‌బీకే సెంటర్లనూ, వాటి ప్రయోజనాలనూ వివరిస్తారు. మొత్తంగా ఆ ఇంటికీ, ఊరికీ, ఆ ప్రాంతానికీ జరిగిన మేలును విడమర్చి చెబుతారు. గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వాల పనితీరును తులనాత్మక పరిశీలనకు పెడతారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులంతా పాల్గొనే సామాజిక బస్సు యాత్రలు రెండు మాసాలపాటు సాగుతాయి. సామాజిక న్యాయానికి జగన్ ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యత, వేసిన పెద్దపీట ఈ యాత్రలలో హైలైట్ అవుతుంది. రాజకీయ ఆర్థిక ఆధ్యాత్మిక విద్యా రంగాల్లో ఈ ప్రభుత్వ హయాంలో జరిగిన సామాజిక న్యాయం, బాబు హయాంలో జరిగిన దురన్యాయాలు చర్చకు వస్తాయి. 'ఎస్సీల్లో పుట్టాలని ఎవరు కోరుకుంటారు? బీసీలు జడ్జీలుగా పనికిరారు, బీసీల తోకలు కత్తిరిస్తా..' అనే భావజాలానికీ, 'నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ' అనే భావజాలానికీ మధ్య ఉన్న తేడాను జనం గుర్తిస్తారు. 'కోడలు మగపిల్లాడిని కంటానంటే అత్త వద్దంటుందా' అనే పురుషాహంకారానికీ, మహిళా సాధికారత స్వరానికీ మధ్య గల తేడాను ప్రజలు అర్థం చేసుకుంటారు. ఆఖరి దశలో జరిగే 'ఆడుదాం ఆంధ్రా' అనే కార్యక్రమం ఒక యువ చేతనా ఉద్యమం. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా క్రీడా రత్నాలను వెలికితీసే యజ్ఞం. లక్షలాదిమంది యువకులు ప్రత్యక్షంగా ఈ యజ్ఞంలో పాల్గొంటారు. ఎన్నికల ప్రచారానికి ముందు ఐదేళ్ల పాలనా కాలానికి వైసీపీ అధినేత రూపకల్పన చేసిన భారీ క్లైమాక్స్ సన్నివేశం ఇది. ఐదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత ప్రతి గడప తొక్కడానికీ, ప్రతి గుండెను తడమడానికీ ఎంత ధైర్యం కావాలి? 'నేను మంచి చేసి ఉంటేనే నాకు ఓటేయండి' అని చెప్పడానికిఎంత నైతిక స్థైర్యం కావాలి? ఇనుమడించిన ఆత్మవిశ్వాసంతో ముందుకెళుతున్న వైసీపీ ప్రభుత్వంతో తలపడేందుకు ప్రతిపక్ష శిబిరం దగ్గర ఉన్నదేమిటి?



జనతంత్రం

వర్ధెల్లి మురళి

అధికారంలో ఉన్నప్పుడు అడ్డగోలుగా అవినీతికి పాల్పడి చట్టానికి దొరికిపోయి సెంట్రల్ జైల్లో సేద తీరుతున్న అధినాయకుడు. తండ్రి అరెస్టు తర్వాత పార్టీ శ్రేణులకు ధైర్యం ఇచ్చి నిలబడకుండా ఢిల్లీకి పారిపోయిన వారసుడు. నాయకుడు చేసిన అవినీతి గురించి వాదనలొద్దు, గవర్నర్ అనుమతి తీసుకోలేదు కనుక కేసు కొట్టేయాలని వాదిస్తున్న ఖరీదైన లాయర్లు. ఒక సిద్ధాంతం, నిబద్ధత, మాట నిలకడ, విలువల కట్టుబాటు వంటివేమీ లేని ఒక నట భాగస్వామి. ప్రతిపక్ష నేత సొంత పార్టీ కోమాలోకి జారుకోగా ఆయన సొంత కులం వారిని రెచ్చగొట్టి ఏవో కొన్ని కార్యక్రమాలను మమ అనిపిస్తున్న కోటరీ... ఇదీ ప్రస్తుత టీడీపీ, దాని మిత్ర పక్షాల పరిస్థితి. పెత్తందారీ శిబిరానికి అర్థబలం, అంగబలం దండిగానే ఉండ వచ్చు గాక. కానీ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో దానికి నైతిక బలం హీనదశలో ఉన్నది. సానుభూతి కోసం నాటకాలాడే దుఃస్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. పేదవర్గాలు చైతన్యంతో మెలిగితే మరో ఐదేళ్లలో ఆ వర్గాల సాధికారత ఇంకో వంద రెట్లు పెరుగుతుంది. ✧

'వర్గ పోరాటానికి' తన సేనావాహినిని సమాయత్తం చేస్తూ ఈ వారం విజయవాడలో వైఎస్ జగన్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలం, ఆ పైస్థాయి పార్టీ నేతలందరూ ఈ సమావేశానికి హాజరయ్యారు. 'మీరే నా సేనాపతులు. మీరే నా దళపతులు'... అంటూ ఈ సమావేశంలో ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. నిజానికది ప్రసంగం కాదు. ఒక మార్చింగ్ సాంగ్. కవాతు గీతం. 'పదండి ముందుకు, పదండి తోసుకు... పోదాం పైపైకి! కదం తొక్కుతూ పదం పాడుతూ హృదంతరాళం గర్జిస్తూ' అని శ్రీశ్రీ చెప్పినట్టుగా సాగిందా ప్రసంగ పాఠం. ప్రజలందరికీ సమాన హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం తన ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 'మాగ్నా కార్టా'పై ఆయన తన దళపతులకు సంపూర్ణ అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.
నా... నా... నా... నా... నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు, నా అగ్రకులాల పేదలు అని పదేపదే సంబోధిస్తూ ఆయన తన పొలిటికల్ ఫిలాసఫీని ఘంటాపథంగా ప్రకటించారు.

బీసీ 'కమలం'!

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే నాటికి తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ మూడో స్థానంలో ఉన్నది. కర్ణాటక ఎన్నికలకు ముందు కొంతకాలంపాటు అది రెండో స్థానంలో ఉన్న భావన కనిపించింది. రాష్ట్రంలో ఉన్న బలమైన పునాది కారణంగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఉత్తేజంతో వేగంగా కోలుకొని, బీజేపీని వెనక్కు నెట్టి, రెండో స్థానాన్ని ఆక్రమించింది. ఇంకొన్ని ఇతర కారణాలు కూడా ఈ పరిణామానికి దోహదపడి ఉండవచ్చు.

ఇప్పుడున్న వరసక్రమం – బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ. ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఇదే క్రమం కొనసాగుతుందా? కచ్చితంగా చెప్పడం కష్టం. వరస మారడానికి అవకాశాలు పుష్కలం. గడచిన కొన్నేళ్లుగా బీజేపీ సృష్టిస్తున్న రాజకీయ సంచలనాలను గమనంలోకి తీసుకుంటే ఆ పార్టీ మన అంచనాలను తలకిందులు చేయగల అవకాశాలను పూర్తిగా కొట్టిపారేయలేము. ఇంతకుముందు రెండుసార్లు (1998, 2019) జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఇరవై శాతం ఓట్లను తెలంగాణలో సాధించింది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లోనే ఆ పార్టీ పూర్తిగా చతికిలబడుతూ వస్తున్నది.

ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచీ కూడా మన దగ్గర ముఖాముఖి పోటీలకే ప్రాధాన్యత లభించడం చూస్తున్నాం. 1978లో రెడ్డి కాంగ్రెస్, 2009లో ప్రజారాజ్యం బలంగా ముందుకొచ్చినా ఇరవై శాతం ఓట్లను దక్కించుకోలేదు. ఒక్క టీఆర్‌ఎస్ ఆవిర్భావం తర్వాత మాత్రమే ఈ ప్రాంతంలో మూడో పక్షానికి ఆదరణ లభించడం మొదలైంది. గత రాజకీయ చరిత్రను క్షుణ్ణంగా పరిశీలించిన బీజేపీ నాయకత్వం, ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్నప్పటికీ పోలింగ్ నాటికి బలంగా ముందుకు రాగల అవకాశాలున్నాయని గుర్తించింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రెండుమార్లు ఇరవై శాతానికి పైగా ఓట్లు సాధించిన అనుభవాన్ని బట్టి, రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలక భూమిక పోషించే ఛాన్స్ ఉన్నట్టయితే అంతకంటే ఎక్కువ ఓట్లు రాబట్టడం కష్టం కాదని ఆ పార్టీ అంచనా వేస్తున్నది.

ప్రస్తుతం నెలకొన్న ముక్కోణ పోటీ పరిస్థితుల్లో తమ మూడో కోణాన్ని బీసీ కోణంగా మలచడం ద్వారా సంచలనం సృష్టించాలనే నిర్ణయానికి బీజేపీ వచ్చినట్టు సమాచారం. అధికార బీఆర్‌ఎస్‌కు వందమందికి పైగా సిటింగ్ ఎమ్మెల్యేలున్న కారణంగా టిక్కెట్ల పంపిణీలో ప్రయోగాలు చేసే అవకాశం దానికి లేకుండా పోయింది. కాంగ్రెస్‌కు ప్రయోగాలు చేసే అవకాశం ఉన్నది. 34 మంది బీసీలకు టిక్కెట్లు ఇవ్వబోతున్నట్టు కూడా ఆ పార్టీ నేతలు ప్రకటించారు. కానీ ఇప్పుడు వెలువడుతున్న సూచనలను బట్టి ఆ పార్టీ మాట నిలబెట్టుకునే అవకాశాలు దాదాపుగా లేవని తెలుస్తున్నది. టిక్కెట్లు ఇవ్వక పోగా బీసీ నాయకుల పట్ల కాంగ్రెస్ నాయకత్వం ఈసడింపు ధోరణితో వ్యవహరిస్తున్నదనే వార్తలు గుప్పుమంటున్నాయి.

కొద్దిరోజుల క్రితం రేణుకా చౌదరి నేతృత్వంలో కమ్మవారి ప్రతినిధుల బృందం కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలవడానికి వెళ్లింది. ఆగమేఘాల మీద వారికి పార్టీ అగ్రనేతల అపాయింట్‌మెంట్లు లభించాయి. సుమారు 40 నియోజకవర్గాల్లో ఫలితాలను తారుమారు చేసే శక్తి తమ వర్గానికి ఉన్నదనీ, కనీసం పది సీట్లయినా తమకు కేటాయించాలని కోరారట! ఆరు స్థానాల వరకు కేటాయించడానికి అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేసినట్టు వార్తలొచ్చాయి. రెండు శాతం జనాభా గల బృందాన్ని సాదరంగా ఆహ్వానించి ఆరు సీట్లు ఆఫర్ చేసిన అధిష్ఠానం 54 శాతం జనాభా గల తమకెంత రాచమర్యాదలు చేస్తుందోనని ఊహించుకుని బీసీ నేతలు కొందరు ఢిల్లీ బాట పట్టారు.

వారం రోజులపాటు ఢిల్లీ ఫుట్‌పాత్‌ల మీద కాలక్షేపం చేయడం తప్ప వీరికి అగ్రనేతల దర్శనభాగ్యం మాత్రం లభించలేదు. నానా తంటాలు పడి కాళ్లావేళ్లా పడ్డ మీదట కేసీ వేణుగోపాల్ అనే ప్రధాన కార్యదర్శి ఓ పది నిమిషాలు టైమిచ్చాడట! ఇద్దరు మాజీ ఎంపీలు, ఇతర కీలక బాధ్యతలు వెలగబెట్టిన ప్రముఖ బీసీ నేతలు ఈ బృందంలో ఉన్నారు. ఈ ప్రతినిధులకు మాట్లాడే అవకాశం ఏమాత్రం ఇవ్వకుండానే వేణుగోపాల్ విరుచుకు పడ్డాడని సమాచారం. 'మీకు టిక్కెట్లిస్తే గెలవరు. మీలో పెద్దపెద్ద నాయకులకు సైతం డిపాజిట్లు రావు. పార్టీ గెలవాలని ఉందా? లేదా? గెలవాలనుకుంటే సర్దుకుపొండి' అంటూ విసుక్కున్నాడట! పొన్నాల లక్ష్మయ్యను సస్పెండ్ చేసి పారేస్తానని కూడా వేణుగోపాల్ హెచ్చరించాడట! అదృష్టవశాత్తు ఈ బృందంలో పొన్నాల లేడు. బృంద సభ్యులు అవమాన భారంతో తలలు వంచుకొని వెనుదిరగడం తప్ప మాట్లాడే అవకాశం మాత్రం లభించలేదు.

45 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అనుబంధాన్ని నిన్న పొన్నాల తెంచేసుకున్నారు. అవమాన భారంతో గుండె మండిపోయిన తర్వాతనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. పీసీసీ అధ్యక్షుని అపాయింట్‌మెంట్ కోసం ఏడాది పాటు ప్రయత్నించినా పొన్నాలకు చేదు అనుభవమే మిగిలిందని ఆయన అనుచరులు వాపోయారు. ఢిల్లీలో పది రోజుల పాటు కాళ్లరిగేలా తిరిగినా పొన్నాలకు ఏ నాయకుడి అపాయింట్‌మెంటూ దొరకలేదు. అమెరికాలో ఉన్నతోద్యోగం చేస్తూ 1980లోనే ఇండియా వచ్చి కాంగ్రెస్‌లో చేరిన వ్యక్తి పొన్నాల. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, పన్నెండేళ్లు మంత్రిగా పనిచేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కు మొట్ట మొదటి అధ్యక్షుడు. అటువంటి వ్యక్తికి జరిగిన సత్కారాన్ని చూసి పార్టీలోని బీసీ నేతలు ఖిన్నులవుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోని యువ నాయకులకు ఫోన్లు చేసి మరీ 'ఈ పార్టీలో బీసీలకు భవిష్యత్తు లేదు. బీజేపీలోకో, బీఆర్‌ఎస్‌లోకో వెళ్లండ'ని సీనియర్ బీసీ నేతలు సలహా ఇస్తున్నారు.

ఈ రాజకీయ వాతావరణాన్ని తనకు అనుకూలంగా మలుచుకోవాలని బీజేపీ ఒక నిర్ణయానికి వచ్చింది. 54 శాతం జనాభా ఉన్న బీసీ బాణాన్ని తన ప్రధానాస్త్రంగా ప్రయోగించేందుకు ఆ పార్టీ సమాయత్తమవుతున్నది. దేశానికి మొట్టమొదటి బీసీ ప్రధానమంత్రిని అందించిన పార్టీ తమదేనని ఇప్పటికే ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ సంస్థాగత పదవుల్లో బీసీలకు ప్రాధాన్యతను ఇవ్వడం ప్రారంభించింది. బీసీ వర్గానికి చెందిన డాక్టర్ కె. లక్ష్మణ్ గతంలో పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా పనిచేయడమే గాక ప్రస్తుతం జాతీయ స్థాయిలో ఓబీసీ మోర్చాకు అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక చేయించి పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యునిగా నియమించారు. దేశవ్యాప్తంగా పదమూడు మంది మాత్రమే ఉండే ఈ బోర్డులో స్థానం దక్కడం ఒక అరుదైన గౌరవం. మొన్నటివరకూ రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన బండి సంజయ్‌ను పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈటల రాజేందర్‌కు ప్రధానమైన ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ పదవి లభించింది. ఈటల ఆధ్వర్యంలో జరిగిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభ విజయం సాధించడంతో బీజేపీలో ఆత్మవిశ్వాసం పెరిగింది. ఈ ఎన్నికల్లో బీసీ అస్త్రాన్ని ప్రయోగించడానికి సిద్ధమైంది.



పార్టీ అంతర్గత లెక్కల ప్రకారం ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా ఆరేడు స్థానాల్లో బీజేపీ సులభంగా గెలవగలుగుతుంది. అంటే అక్కడ పార్టీ మొదటి స్థానంలో ఉన్నట్టు లెక్క. మరో పదిహేను నుంచి ఇరవై స్థానాల్లో రెండో స్థానంలో ఉన్నట్టు ఆ పార్టీ భావిస్తున్నది. నాలుగు నుంచి ఎనిమిది శాతం వరకు అదనపు ఓట్లను పొందగలిగితే ఈ రెండో స్థానం సీట్లను గెలవగలుగుతుంది. ఎకాయెకిన అన్ని ఓట్లను అదనంగా సంపాదించే మార్గం బీసీ మంత్రమేనన్న అభిప్రాయంతో బీజేపీ వ్యూహం రూపొందిస్తున్నట్టు తెలుస్తున్నది. వ్యూహం ఫలిస్తే బీజేపీ ఖాతాలో పాతిక సీట్లు పడతాయి. పాతిక సీట్లు గెలిస్తే ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన గేమ్ తన చేతిలోనే ఉంటుందని దాని అంచనా. మెజారిటీ స్థానాల్లో పార్టీ మూడో స్థానంలోనే ఉన్నందువల్ల ప్రయోగాలు చేయడానికి ఎటువంటి ఇబ్బందీ లేదు. బలంగా ఉన్న 25 సీట్లతోపాటు మిగిలిన అన్‌రిజర్వ్‌డు సీట్లతో కలిపి నలభై స్థానాలకు పైగా బీసీలకు కేటాయించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్టు భోగట్టా.

మొట్టమొదటిసారిగా ఒక బీసీ ప్రధానమంత్రి, కేంద్ర మంత్రిమండలిలో ఎన్నడూ లేనివిధంగా 27 మంత్రి పదవులూ, పార్టీ పరంగా సంస్థాగత పదవులతోపాటు ఎక్కువ ఎమ్మెల్యే టిక్కెట్లు కేటాయించిన పార్టీగా ప్రచారం చేసుకుని బీసీ ఓటర్లలో పాగా వేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది. తెలంగాణలో జనసంఖ్య పరంగా వరసగా ముదిరాజ్ – గంగపుత్ర, యాదవ – కురుమ, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, రజక, వడ్డెర బలమైన కులాలు. ముదిరాజ్, మున్నూరు కాపు వర్గాల్లో బీజేపీకి ఇప్పటికే బలమైన నాయకత్వం, పలుకుబడి ఉన్నాయి. ఎమ్మెల్యే టిక్కెట్లను అధికంగా కేటాయించడం ద్వారా మిగిలిన కులాల్లో ప్రాబల్యం సంపాదించడానికి ఆ పార్టీ ప్రయత్నించవచ్చు. యాదవ కులానికి చెందిన డాక్టర్ కాసం వెంకటేశ్వర్లును అత్యంత ప్రాధాన్యత కలిగిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

సాధారణంగా సామాజిక వర్గాలను ఆకర్షించడానికి రెండు మూడు నెలల ముందు చేసే ప్రయత్నాలు ఫలించవు. కానీ కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలిని అనుకూలంగా మలచుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. పొన్నాల రాజీనామాపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పందించిన తీరు బీసీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండు శాతం జనాభా గల అగ్రవర్ణానికి అడిగిందే తడవుగా అగ్రనేతల అపాయింట్‌మెంట్ లభించడం, బీసీ వర్గాల్లో దశాబ్దాల అనుభవం గల నాయకులకు కూడా దర్శనం దొరక్కపోవడంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. ఈ చర్చ ఎటు దారితీస్తుందో వేచి చూడాలి.

vardhelli1959@gmail.com

ప్రస్తుతం నెలకొన్న ముక్కోణ పోటీ పరిస్థితుల్లో తమ మూడో కోణాన్ని బీసీ కోణంగా మలచడం ద్వారా సంచలనం సృష్టించాలనే నిర్ణయానికి బీజేపీ వచ్చినట్టు సమాచారం. అధికార బీఆర్‌ఎస్‌కు వందమందికి పైగా సిటింగ్ ఎమ్మెల్యేలున్న కారణంగా టిక్కెట్ల పంపిణీలో ప్రయోగాలు చేసే అవకాశం దానికి లేకుండా పోయింది. కాంగ్రెస్‌కు ప్రయోగాలు చేసే అవకాశం ఉన్నది. 34 మంది బీసీలకు టిక్కెట్లు ఇవ్వబోతున్నట్టు కూడా ఆ పార్టీ నేతలు ప్రకటించారు. కానీ ఇప్పుడు వెలువడుతున్న సూచనలను బట్టి ఆ పార్టీ మాట నిలబెట్టుకునే అవకాశాలు దాదాపుగా లేవని తెలుస్తున్నది. టిక్కెట్లు ఇవ్వక పోగా బీసీ నాయకుల పట్ల కాంగ్రెస్ నాయకత్వం ఈసడింపు ధోరణితో వ్యవహరిస్తున్నదనే వార్తలు గుప్పుమంటున్నాయి.
... సాధారణంగా సామాజిక వర్గాలను ఆకర్షించడానికి 2, 3 నెలల ముందు చేసే ప్రయత్నాలు ఫలించవు. కానీ కాంగ్రెస్ వ్యవహార శైలిని అనుకూలంగా మలచుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నది. పొన్నాల రాజీనామాపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి స్పందించిన తీరు బీసీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ-మెయిల్: editpage@sakshi.com

రేవంత్‌రెడ్డి (పీసీసీ ప్రెసిడెంట్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

గాంధీ భవన్‌లో మా మీటింగ్ ఎంతకూ మొదలు కావడం లేదు! నా పక్కన భట్టి విక్రమార్క ఉన్నారు. మాకు ఎదురుగా మాణిక్‌రావ్ ఠాక్రే, దీపాదాస్ మున్షీ, మీనాక్షీ నటరాజన్, పెద్దలు కె. జానారెడ్డి గారు కూర్చొని ఉన్నారు. ఆ నలుగురూ ఏఐసీసీ పంపిన 'టికెట్ కమిటీ' సభ్యులు.

టికెట్ ఎవరికివ్వాలి, ఎవరికి ఇవ్వకూడదు, టికెట్ ఇవ్వనివారికి వేరే ఏం ఇవ్వాలి.. ఇవన్నీ ఫైనల్ చేయడానికి వాళ్లు గాంధీ భవన్‌కి చేరుకుని చాలాసేపే అయింది. వారి నిర్ణయాలకు మర్యాద ఇచ్చి, తద్వారా ఏఐసీసీ ప్రెసిడెంట్ ఖర్గేజీ మర్యాద కాపాడటం పీసీసీ అధ్యక్షుడిగా నా ధర్మం. సీఎల్పీ లీడర్‌గా భట్టి విక్రమార్క ధర్మం కూడా! అందుకే ముందుగా మాట్లాడే చొరవను మేమిద్దరం కూడా ప్రదర్శించలేకపోతున్నాం.

మాణిక్‌రావు మహారాష్ట్ర నుంచి, దీపాదాస్ పశ్చిమ బెంగాల్ నుంచి, మీనాక్షి మధ్యప్రదేశ్ నుంచి వచ్చారు. పెద్దలు జానారెడ్డి గారు ఇక్కడి వారే కనుక, అంతంత దూరాల్నుంచి ప్రయాణం చేసి అలసిపోయి ఆయనేమీ రాలేదు కనుక.. ఈ మీటింగ్‌ని ఆయన ప్రారంభించవచ్చు కానీ, ఎంచేతనో ప్రారంభించడం లేదు! పైగా... "ఊ.. మొదలు పెట్టండి.." అన్నట్లుగా నా వైపు, భట్టి వైపు చూస్తూ కూర్చున్నారు. అది ఆయన మా పట్ల ప్రదర్శిస్తున్న మర్యాద కావచ్చు.

సమయం గడుస్తోంది. గడవడమే కాదు.. "సమయం లేదు మిత్రమా..." అని బాలయ్య బాబో, బాబు గారో ఏ వైపు నుంచో అంటున్నట్లుగా కూడా అనిపించింది. వెంటనే మైక్ చేతిలోకి తీసుకున్నాను.


"ప్రత్యర్థి వీక్ పాయింట్‌లపై దెబ్బ కొడితే అది గెలుపు. ప్రత్యర్థి స్ట్రాంగ్ పాయింట్‌లపై దెబ్బ కొడితే అది విజయం... " అన్నాను.

ఆ మాటకు.. ఎవరూ కూడా కొంచెం కూడా స్పందించలేదు! జానారెడ్డి గారు మాత్రం... "గెలుపుకీ విజయానికీ పెద్ద తేడా ఏముందిలేబ్బా రేవంత్‌రెడ్డీ. పాయింట్‌లోకి రా..." అని అన్నారు.

"అక్కడికే వస్తున్నా జానారెడ్డి గారూ..." అన్నాను.

"ఎక్కడికి!" అన్నారాయన.

"పాయింట్‌లోకి జానారెడ్డి గారు! మన ప్రత్యర్థి విడిగా బీఆర్‌ఎస్ గానీ, విడిగా బీజేపీ గానీ కాదు. విడిగా ఎంఐఎం



కూడా కాదు. ఆ మూడు పార్టీల బలాలు, బలహీనతలన్నీ కలిస్తేనే మన ప్రత్యర్థి. బలహీనతల మీద దెబ్బ కొట్టామా గెలుస్తాం. బలాల మీద దెబ్బ కొట్టామా విజయం సాధిస్తాం..." అన్నాను.

"చెప్పిన మాట ఎంతసేపు చెబుతావులే రేవంత్‌రెడ్డీ! ఏం చేద్దామో చెప్పు..." అన్నారాయన!

"జానారెడ్డిగారూ! బీఆర్‌ఎస్‌కి కేసీఆర్ స్ట్రాంగ్ పాయింట్ అయితే, కేసీఆర్‌కి కేటీఆర్, కవిత వీక్ పాయింట్స్. బీజేపీకి మోదీ స్ట్రాంగ్ పాయింట్ అయితే, మోదీకి లిక్కర్ స్కామ్ నుంచి కేసీఆర్ బిడ్డను తప్పించడం వీక్ పాయింట్. ఎం.ఐ.ఎం.కి ఒవైసీ స్ట్రాంగ్ పాయింట్ అయితే, ఒవైసీకి 'బీజేపీ బీ-టీమ్ ఎం.ఐ.ఎం.' అనే పేరు వీక్ పాయింట్. వీక్ పాయింట్‌లపై దెబ్బ కొట్టి గెలవడమా, స్ట్రాంగ్ పాయింట్‌లపై దెబ్బ కొట్టి విజయం సాధించడమా అన్నది... మనం ఎవరెవరికి టికెట్ ఇస్తున్నాం అనేదానిపైన గానీ, ఎవరెవరికి టికెట్ ఇవ్వడంలేదు అనే దానిపైన గానీ ఉంటుంది..." అన్నాను. ఆ మాటకు పెద్దగా నవ్వారు పెద్దలు జానారెడ్డిగారు.

"భలేవాడివయ్యా రేవంత్! ఎవరైనా 'విజయమో వీరస్వర్గమో' అంటారు. నువ్వు విజయమో, మహా విజయమో అంటున్నావ్... రెండో చాయిస్ లేకుండా!" అన్నారు.

టికెట్ కమిటీ మీటింగ్ మొదలైంది.

"పార్టీ పవర్‌లోకి రావడం తేలికే కానీ, పార్టీని పవర్‌లోకి తేలేని వారికి టికెట్‌లు ఇవ్వకుండా ఉండటమే కష్టం అని రేవంత్ రెడ్డి ఇన్‌డైరెక్టుగా మనకు చెబుతున్నాడు..." అనే పికప్ పాయింట్‌తో టికెట్ కమిటీ మీటింగ్‌ని ప్రారంభించారు పెద్దలు జానారెడ్డి గారు.

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, ఆశ్వయుజమాసం, **తిథి:** శు.పాడ్యమి, రా.11.28 వరకు, తదుపరి విదియ, **నక్షత్రం:** చిత్త సా.6.21 వరకు, తదుపరి స్వాతి, **వర్జ్యం:** రా.12.13 నుండి 1.53 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.04 నుండి 4.50 వరకు, **అమృతఘడియలు:** ఉ.11.27 నుండి 12.34 వరకు, శరన్నవరాత్రులు ప్రారంభం ; **రాహుకాలం:** సా.4.30 నుంచి 6.00 వరకు, **యమగండం:** ప.12.00 నుంచి 1.30 వరకు, **సూర్యోదయం:** 5.55, **సూర్యాస్తమయం:** 5.37.


బజాజ్ ఎలక్ట్రానిక్స్
భారత దేశపు అతి పెద్ద పండుగ ఆఫర్
1 కోటి
నగదు బహుమతి
₹ 50 లక్షలు
డ్రా తేదీ: 3 జనవరి, 2024
₹ 30 లక్షలు
డ్రా తేదీ: 22 నవంబర్, 2023
గెలుచుకోండి 30 ఆల్టో K10 కార్లు
డ్రా తేదీ: 3 జనవరి, 2024
₹ 20 లక్షలు
డ్రా తేదీ: 2 నవంబర్, 2023
15% వరకు క్యాష్ బ్యాక్*
NO CIBIL WORRIES!!
CASHBACK UPTO ₹12,500/-* BAJAJ FINSERV
10% CASHBACK upto ₹15,000/-* ON SELECTED PRODUCTS
CASHBACK UPTO HDFC BANK ₹6,000/-* On Paper Finance ₹2,500/-* Instant Discount on CC / DC EMI
CASHBACK UPTO ₹5,000/-* ICICI Bank Consumer EMI
CASHBACK UPTO 10% HDB FINANCIAL SERVICES
SAMSUNG BIG TV FESTIVAL
1st Oct - 20th Nov
Big offers. Big savings. Big celebrations.
LG
The best time to own an LG OLED is NOW!
HAPPINESS OFFERS
3 YEAR WARRANTY
20% CASHBACK
FIXED EMI ₹2999*
LG OLED evo
Life's Good.
SONY
BE AT THE CENTRE OF ACTION
BRAVIA XR
Google TV
BRAVIA CORE
Dolby VISION·ATMOS
Perfect for PlayStation®5
WASHING MACHINES
REFRIGERATORS
AIR CONDITIONERS
MOBILE PHONES
RANGE STARTS FROM ₹6,990/-*
LG | SAMSUNG | Panasonic | IFB | Haier Whirlpool | BOSCH
LG | SAMSUNG | Panasonic | Haier Whirlpool | BOSCH
LG | SAMSUNG | DAIKIN | Haier | BLUE STAR VOLTAS | Panasonic | GENERAL
SAMSUNG | iPhone | OPPO vivo | ONEPLUS | Xiaomi
విజయవాడ: వినాయక థియేటర్ దగ్గర, బందరు రోడ్, గుణదల | మీనాక్షి టవర్స్, ఏలూరు రోడ్, సూర్యారావు పేట
| 71-2-9, మోహన్ దాస్ థియేటర్ ప్రక్కన, వెంకటేశ్వరపురం, పటమట | మచిలీపట్నం: ఓల్డ్ D. No. 11/313, సిరి ఎస్టేట్, చెమ్మన్నగిరి పేట
గిఫ్ట్ కార్డ్స్, కార్పొరేట్ బుకింగ్‌లు లేదా బల్క్ ఆర్డర్ల కోసం, దయచేసి మాకు ఈమెయిల్ చేయండి corporatesales@bajajelectronics.in

క్లుప్తంగా...



గర్బా పాటను రాశా

- నవరాత్రి ఉత్సవాలప్పుడు షేర్ చేస్తా
- 'ఎక్స్'లో ప్రధాని మోదీ వెల్లడి

న్యూఢిల్లీ: సొంతంగా గర్బా పాటను రాసినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ పాటను 15వ తేదీ నుంచి మొదలయ్యే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలతో షేర్ చేసుకుంటానని చెప్పారు. కొన్నేళ్ల క్రితం తను రాసిన గర్బా పాటను ఆలపించి, సంగీతం సమకూర్చిన ధ్వని భానుశాలి, తనిష్క్ బాగ్చిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆ పాట ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేసిందని శనివారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'చాలా ఏళ్లుగా నేను ఏమీ రాయలేకపోయాను. అయితే, గత కొన్ని రోజుల్లో ఒక గర్బా పాటను పూర్తి చేయగలిగాను. నవరాత్రప్పుడు దానిని షేర్ చేస్తాను' అని ఆయన వెల్లడించారు. గుజరాతీ నృత్య రూపమే గర్బా. ఈ నృత్యాన్ని సాధారణంగా తొమ్మిది రోజుల ఉత్సవాల్లో ప్రదర్శిస్తారు. ప్రధాని మోదీ కొన్నేళ్ల క్రితం స్వయంగా రాసిన గర్బా పాటను తనిష్క్ బాగ్చి స్వరాలు సమకూర్చగా జెజస్ట్ మ్యూజిక్ ద్వారా విడుదల చేసినట్లు ధ్వని భానుశాలి 'ఎక్స్'లో పెట్టిన పోస్టుకు ప్రధాని మోదీ పైవిధంగా స్పందించారు.

ఆస్ట్రేలియాలో ఆదివాసీలకు ఎదురుదెబ్బ

కాన్‌బెర్రా: ఆస్ట్రేలియా రాజ్యాంగంలో ఆదివాసీ ప్రజలకు గుర్తింపు కల్పించేందుకు ఉద్దేశించిన రెఫరెండం వీగిపోయింది. ఆదివాసీ తెగల ప్రజలపై ప్రభావం చూపే నిర్ణయాల్లో ప్రభుత్వానికి సలహాల ందించేందుకు కమిటీని ఏర్పాటు చేయడం కూడా ఈ రెఫరెండం లక్ష్యాల్లో ఒకటి. రెఫరెండం అనుకూ ల వాదులు దీనిని ఒక చారిత్రక అవకాశంగా పేర్కొ నగా వ్యతిరేక వాదులు దీనిని విభజన సృష్టిస్తుంద ని ప్రచారం చేశారు. ఆస్ట్రేలియాలో 1.80 కోట్ల మంది ఆదివాసీలున్నారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ అత్యధికంగా ఆదివాసీలు రెఫరెండంకు నో అంటూ ఓటేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తానని ఆస్ట్రేలి యా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ పేర్కొన్నారు. ప్ర జాస్వామ్య ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ఆదివాసీలకు గుర్తింపు అంశంపై 1999లో చేపట్టిన రెఫరెండం లోనూ ఇదే రకమైన ఫలితం వచ్చింది.

నకిలీ పాస్‌పోర్టుల రాకెట్.. సీబీఐ దాడులు

న్యూఢిల్లీ: నకిలీ పాస్‌పోర్టుల రాకెట్ గుట్టును సీబీఐ శనివారం రట్టు చేసింది. పశ్చిమ బెంగాల్, సిక్కింలలో 50 ప్రాంతాలపై దాడులు చేసింది. సిక్కింలోని ఒక పాస్‌పోర్టు అధికారిని, మరో వ్యక్తిని అరెస్టు చేసింది. మొత్తం 24 మంది అధికారులు, దళారులు, ఏజెంట్ల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. వీరిలో పలువురు డిప్యూటీ పాస్‌పోర్టు ఆఫీసర్లు కూడా ఉన్నారు. వీరంతా కుమ్మక్కై విదేశీయుల నుంచి లంచాలు తీసుకుని తప్పుడు ఆధారాలు, డాక్యుమెంట్లపై వారికి పాస్‌పోర్టులు జారీ చేసినట్టు సీబీఐ ఆరోపించింది.


న్యూజిలాండ్ ప్రధానిగా క్రిస్టఫర్ లుక్సన్



ఆక్లాండ్: న్యూజిలాండ్ ప్రధానిగా క్రిస్టఫర్ లుక్సన్ (53) పగ్గాలు చేపట్టనున్నారు. నేషనల్ పార్టీ అభ్యర్థి అయిన లుక్సన్ శనివారం జరిగిన ఎన్నికల్లో దామాషా ఓటింగ్ విధానంలో 40 శాతం ఓట్లు సాధించారు. ప్రధాన ప్రత్యర్థి, లిబరల్ పార్టీకి చెందిన ప్రధాని క్రిస్ హిప్కిన్స్‌కు25 శాతం ఓట్లే పడ్డాయి. ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. లిబర్టేరియన్ ఏసీటీ పార్టీతో కలిసి లుక్సన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. లుక్సన్ గతంలో యూనిలీవర్ కెనడా, ఎయిర్ న్యూజిలాండ్ సంస్థలకు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. జనవరిలో ప్రధానిగా పగ్గాలు చేపట్టనున్నారు. న్యూజిలాండ్ లేబర్ పార్టీ నేత జెసిండా ఆర్డెర్న్ 2107 ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఆరేళ్లపాటు కొనసాగాల్సి ఉండగా 2023 జనవరిలో రాజీనామా చేశారు. దీంతో ప్రధాని పీఠమెక్కిన హిప్కిన్స్ 9 నెలలే అధికారంలో ఉన్నారు.

కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉంది

కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ డీఎన్ఏలోనే అవినీతి ఉందని బీజేపీ ఆరోపించింది. శనివారం బీజేపీ ప్రధాన కార్యాలయంలో కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మీడియాతో మాట్లాడారు. 'కర్ణాటకలోని గత బీజేపీ ప్రభుత్వం 40 శాతం కమీషన్లు వసూలు చేస్తోందంటూ కాంగ్రెస్ తరఫున అంబికాపతి ప్రధాని మోదీకి లేఖ రాసిన విషయం మనం గుర్తుంచుకోవాలి. ఈయన ఇంట్లోనే రూ.42 కోట్లు తాజాగా ఐటీ సోదాల్లో బయటపడ్డాయి. అంబికాపతి, అతడి మిత్ర కాంట్రాక్టర్లు కాంగ్రెస్ తరఫున వకాల్తా పుచ్చుకుని బీజేపీపై తప్పుడు ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించారు' అని పేర్కొన్నారు.



గాజా సిటీ నుంచి మూటాముల్లె సర్దుకుని వెళ్తున్న పాలస్తీనియన్లు

ఉత్తరం నుంచి దక్షిణానికి... వలస వ్యథ!

ఉత్తర గాజా నుంచి లక్షల మంది వలసలు

- ఇజ్రాయెల్ హెచ్చరికల ఫలితం
- ఇప్పటికే వలస వెళ్లిన 4 లక్షల మంది
- అదేబాటన మరో 7 లక్షల మంది
- పొంచివున్న భూతల దాడులు

జెరుసలేం: ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్ సంస్థ చేసిన మతిలేని దాడి సొంత ప్రజలైన పాలస్తీనియన్ల పాలిట భస్మాసుర హస్తంగా మారుతోంది. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇజ్రాయెల్ హెచ్చరిలతో ఉత్తర గాజావాసులంతా ఇల్లూ వాకిలీ వీడి పొట్ట చేతపట్టుకుని వలసబాట పడుతున్నారు. వందలో, వేలో కాదు! అక్కడి 11 లక్షల మందిలో ఇప్పటికే 4 లక్షల మందికి పైగా వలస వెళ్లగా, ఇజ్రాయెల్ అతి త్వరలో పూర్తిస్థాయి భూతల దాడికి దిగనున్న నేపథ్యంలో మిగతావారూ అదే బాట పట్టారు. బెదిరింపులకు జడవద్దన్న హమాస్ పిలుపులను పట్టించుకుంటున్న దిక్కే లేదు. ఇన్ని లక్షల మందీ మరో దారిలేక దక్షిణ గాజా వైపు సాగుతున్నారు. ఇప్పటికే మౌలిక సదుపాయాలతో పాటు దేనికీ దిక్కు లేక కటకటలాడుతున్న దక్షిణ గాజా, అక్కడి జనాభాకు సమాన సంఖ్యలో వచ్చి పడుతున్న తోటి పాలస్తీనియన్లకు ఏ మేరకు ఆశ్రయం కల్పిస్తుందో, ఎలా ఆదుకోగలదో... అంతా అగమ్యగోచరం! ఈ మనకాలపు మహా విషాదానికి ఐక్యరాజ్యసమితితో పాటు అంతర్జాతీయ సమాజం కూడా మౌన ప్రేక్షకురాలిగా మారుతోంది...! పెను ఉత్పాతానికి, మానవ సంక్షోభానికి దారితీయగల ఈ భారీ వలసలు వద్దంటున్న ఐరాస, అందుకు మరో ప్రత్యామ్నాయమేమీ చూపలేని పరిస్థితుల్లో చేష్టలుడిగింది.

సామూహిక వలసలు...

కార్లు, ట్రక్కులు, గాడిదలు, కాలినడకన... ఎలా వీలైతే అలా ఉత్తర గాజావాసులు వలస బాట పట్టారు. భారమైన మనసులతో ఇల్లూ వాకిలీ ఖాళీ చేసి కుటుంబాలతో సహా తరలి వెళ్తున్నారు. చుట్టూ వచ్చి పడుతున్న బాంబులు, రాకెట్లు, క్షిపణుల మధ్యే బిక్కుబిక్కుమంటూ సాగుతున్నారు. ఎట్టకేలకు దక్షిణ గాజా చేరినా సురక్షితంగా ఉంటామో లేదో తెలియని అయోమయం! తాగడానికి, తినడానికి కూడా దిక్కుండదేమోనన్న భయం!! వెరసి అంతులేని దైన్యమే వారిని వెంటాడుతోంది. మరోవైపు ఎటూ కదల్లేక ఆస్పత్రుల్లో దీనావస్థలో ఉన్న వేలాది మంది క్షతగాత్రులు, రోగులు నిస్సహాయంగా కాలం గడుపుతున్నారు.

ఇజ్రాయెలీల ప్రతీకారేచ్ఛ

హమాస్ పాశవిక దాడిపై ఇజ్రాయెలీలు మండిపడుతున్నారు. చీకటిమాటున తీసిన దొంగ దెబ్బపై కనీవినీ ఎరగని రీతిలో ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని నినదిస్తున్నారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా శుక్రవారం రాత్రి ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగం వారి భావోద్వేగాలను ప్రతిఫలించింది. హమాస్‌ను సర్వనాశనం చేసి గానీ విశ్రమించేది లేదని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ఉత్తర గాజా ఖాళీ అయ్యాక ఇజ్రాయెల్ ఏ స్థాయి దాడులకు దిగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అక్కి భవనాలు, నిర్మాణాలు ఇప్పటికే చాలావరకు ఇజ్రాయెల్ రాకెట్ దాడుల్లో నేలమట్టమయ్యాయి. అయితే, అమాయక పాలస్తీనియన్లకు హాని కలగకుండా వీలైనన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి జొనాథన్ కొన్రికస్ ప్రకటించారు. తక్షణం దక్షిణాదికి వెళ్లిపోవాలంటూ ఉత్తర గాజా అంతటా సైన్యం కరపత్రాలు జారవిడిచింది. సోషల్ మీడియాలోనూ విజ్ఞప్తి చేసింది. రెండు ప్రధాన రహదారులపై ఉదయం 10 నుంచి సాయంత్రం నాలుగింటి వరకూ ఎలాంటి హానీ తలపెట్టకుండా వలసలను అనుమతిస్తామని ప్రకటించింది. అయితే, యుద్ధం ముగిశాక వారు ఉత్తర గాజాకు తిరిగొచ్చేందుకు అనుమతిస్తామన్న హామీని ఇజ్రాయెల్ నిలుపుకోవడంపై ఈజిప్టు తదితర దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

అనుమతిస్తాం: ఈజిప్టు

దక్షిణ రఫా సరిహద్దు క్రాసింగ్‌ను తెరిచి ఉత్తర గాజా వాసులను దక్షిణాదికి అనుమతిస్తామని ఈజిప్టు ప్రకటించింది. గత వారం రోజుల్లో అక్కడ నిర్మించిన తాత్కాలిక గోడలను కూల్చేస్తామని పేర్కొంది. తమవైపు ఇప్పటిదాకా 2,200 మందికి పైగా మరణించినట్టు గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది. అలాగే హమాస్ దాడుల్లో మరణించిన ఇజ్రాయెలీల సంఖ్య 1,500 దాటినట్టు ఆ దేశ ప్రభుత్వం పేర్కొంది. వలస వెళ్తున్నవారి కార్లపై ఇజ్రాయెల్ వైమానిక దాడులకు దిగిందని హమాస్ ఆరోపించింది. ఈ దాడులు ఏకంగా 70 మంది అమాయకులను బలిగొన్నాయని పేర్కొంది. మరోవైపు ఏ క్షణంలోనైనా హమాస్‌కు దన్నుగా బరిలో దిగేందుకు సిద్ధమని హెజ్బొల్లా తీవ్రవాద సంస్థ పునరుద్ఘాటించింది. గాజావాసుల కోసం ఐరాస పంపిన ఔషధాలు తదితరాలతో కూడిన విమానాలు ఈజిప్టులోనే నిలిచిపోయాయి. పాలస్తీనియన్ల పట్ల ఇజ్రాయెల్ దారుణంగా ప్రవర్తిస్తోందంటూ 57 ఇస్లామిక్ దేశాల కూటమి మండిపడింది. వలసలు పూర్తయ్యేందుకు ఇజ్రాయెల్ మరింత సమయమివ్వాలని యూరోపియన్ యూనియన్ సూచించింది.

కళ్లముందు 1948 వలసలు

ప్రస్తుత సంక్షోభం 1948 నాటి పాలస్తీనా వలసలను గుర్తు తెస్తోంది. ఇజ్రాయెల్ ఆవిర్భావం సందర్భంగా అరబ్ దేశాలతో జరిగిన యుద్ధం సందర్భంగా ఏకంగా 7 లక్షల మంది పాలస్తీనియన్లు ప్రస్తుత ఇజ్రాయెలీ భూభాగాల నుంచి ఇలాగే వలస బాట పట్టారు. దీనినే వారు నక్బా (భారీ ఉత్పాతం)గా పిలుస్తారు. నాటినుంచి వారు ఇప్పటిదాకా తమ స్వస్థలాల ముఖం చూసేందుకు నోచుకోలేదు! వారు, వారి వారసులు కలిపి 60 లక్షల మంది దాకా వెస్ట్‌బ్యాంక్‌తో పాటు లెబనాన్, సిరియా, జోర్డాన్లలో తలదాచుకుంటున్నారు. గాజాలోనూ ఎక్కువ మంది వీరే. నాటి బాధాకరమైన ఉదంతం ఇప్పుడు పునరావృతమవుతోందని వారు ఆక్రోశిస్తున్నారు.

దాడుల్లో హమాస్ కమాండర్ హతం: ఐడీఎఫ్

ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి సారథ్యం వహించిన హమాస్ మిలిటెంట్ సంస్థకు చెందిన కమాండర్ అలీ ఖాదీ హతమయ్యాడు. నక్బా యూనిట్ కంపెనీ కమాండర్‌గా ఉన్న అతన్ని కచ్చితమైన సమాచారం మేరకు డ్రోన్ దాడిలో మట్టుపెట్టినట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) శనివారం ప్రకటించింది. 2005లో పలువురు ఇజ్రాయెల్ పౌరుల కిడ్నాపింగ్, హత్య కేసుల్లో అలీని అదుపులోకి తీసుకున్నారు. కానీ గిలాత్ శాలిద్ ఖైదీల మార్పిడి ఒప్పందంలో భాగంగా విడుదల చేయాల్సి వచ్చింది' అంటూ ఆ దేశ వైమానిక దళం ట్వీట్ చేసింది. హమాస్ ఉగ్రవాదులందరికీ అలీకి పట్టిన గతే పడుతుందని హెచ్చరించింది.



గాజాస్ట్రిప్‌లో ఐరాస నడుపుతున్న స్కూల్‌లో ఆశ్రయం పొందుతున్న పాలస్తీనియన్లు

ఇజ్రాయెల్ 'హెచ్చరిక' మరీ డేంజరస్

ఐరాస ఆందోళన

ఐక్యరాజ్య సమితి: పాలస్తీనాలోని ఉత్తర గాజాపై దాడుల నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని 24 గంటల్లోగా వీడాలని అక్కడి పౌరులను ఇజ్రాయెల్ హెచ్చరించడాన్ని ఐక్యరాజ్యసమితి తీవ్రంగా తప్పుబట్టింది. న్యూయార్క్‌లో మీడియా సమావేశంలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ శనివారం మాట్లాడారు. ' పది లక్షల జనాభా ఉన్న ప్రాంతాన్ని కేవలం 24 గంటల వ్యవధిలో ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ ఆదేశించడం అత్యంత ప్రమాదకరం. అసలు ఇది అసంభవం. ఇలాంటి హెచ్చరికలు దారుణం. యుద్ధానికి కూడా కొన్ని కట్టుబాట్లు ఉంటాయని గుర్తుంచుకోవాలి' అని గుటెరస్ వ్యాఖ్యానించారు. దాదాపు 11 లక్షల జనాభా ఉన్న ఉత్తర గాజాపై దాడులు చేస్తామని, ఆలోపు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని ఖాళీచేసి దక్షిణ గాజా వైపుగా స్థానికులు తరలిపోవాలని ఇజ్రాయెల్ వైమానిక దళం హెచ్చరించడం తెల్సిందే. జనావాసాలు మాత్రమేకాదు ఉత్తర గాజాలోని పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, చికిత్స కేంద్రాలు, ఐరాస శిబిరాలకూ ఇదే అల్టిమేటమ్ వర్తిస్తుంది. అందరూ ఉత్తర గాజా వైపు వస్తే ఆరోగ్య సంక్షోభం తలెత్తడం ఖాయం. యుద్ధవాతావరణంలో ఇంతటి భారీ వలసలు క్షేమం కాదు. ఆరోగ్య కేంద్రాలపై జరిగిన 34 దాడి ఘటనల్లో 11 మంది ఆరోగ్య సిబ్బంది సైతం ప్రాణాలు కోల్పోయారు. గాజాలో ఇంధనం, ఆహారం, తాగునీరు అవసరాలు తీర్చాల్సి ఉంది' అని ఆందోళన వ్యక్తంచేశారు.


ఇప్పటికే నాలుగు లక్షలకుపైగా వలసలు

ఇజ్రాయెల్ దాడులతో 7వ తేదీ నుంచి ఇప్పటిదాకా 4,23,000కుపైగా స్వస్థలాలను వదిలిపోయారని ఐరాస రిలీఫ్, రెఫ్యూజీ విభాగం తెలిపింది. వీరిలో 2,70,000కుపైగా ఐరాస శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. గాజాలో ప్రస్తుతం 50,000 మంది గర్భిణులు ఉన్నారు. యుద్ధం నేపథ్యంలో వీరికి అత్యవసర ఆరోగ్య సేవలు కరువయ్యాయి. ఆస్పత్రులపైనా రాకెట్ దాడులు జరుగుతుండటంతో రాబోయే రోజుల్లో ఆరోగ్య పరిస్థితి మరింత అధ్వానంగా ఉండనుందని తెలుస్తోంది.

అల్‌ఖైదా కంటే ప్రమాదకరం

'హమాస్'నుద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ వ్యాఖ్యలు

వాషింగ్టన్: పాత మసీదులు, యూదుల పురాతన ఆలయాల ఆనవాళ్లు ఉన్న పవిత్ర ప్రాంతాలపై పట్టు కోసం మొదలైన పాలస్తీనా–ఇజ్రాయెల్ యుద్ధం పలు మలుపులు తీసుకుంటున్న వేళ హమాస్ సాయుధసంస్థపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్రమైన ఆరోపణలు గుప్పించారు. అమెరికాలోని ఫిలడెల్ఫియాలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా బైడెన్ మాట్లాడారు. 2001 సంవత్సరంలో 9/11 సెప్టెంబర్ దాడులకు తెగబడిన అల్‌ఖైదా ఉగ్రసంస్థ కంటే హమాస్ ప్రమాదకరమైనదని అభివర్ణించారు. హమాస్ దాడులకు గురైన ఇజ్రాయెల్‌కు అమెరికా ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పునరుద్ఘాటించారు.



' ఇజ్రాయెల్‌పై దాడి చేసి హమాస్ ఏకంగా వేయి మందికిపైగా అమాయకులను పొట్టనబెట్టుకుంది. అల్‌ఖైదా సృష్టించిన 9/11 దాడులకంటే ఈ దాడి అత్యంత దారుణం. అల్‌ఖైదా కంటే హమాస్ ప్రమాదకరం. అల్‌ఖైదాను మించిన దుష్టులు వీరు. మొదట్నుంచీ చెబుతున్నట్లే మేం ఇజ్రాయెల్‌కు బాసటగా నిలబడతాం. ఆత్మరక్షణ కోసం, ప్రతిదాడుల కోసం ఇజ్రాయెల్ తీసుకునే ప్రతి నిర్ణయానికి, ప్రతీ చర్యకూ అమెరికా అండగా ఉంటుంది. గాజాలో నెలకొన్న మానవీయ సంక్షోభానికి తక్షణం ముగింపు పలకాల్సిన అవసరం ఉంది. ఇందుకోసమే అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్, రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఇప్పటికే ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు' అని బైడెన్ చెప్పారు.

ఐరాసతోనూ చర్చిస్తున్నాం

'ఇజ్రాయెల్ ప్రభుత్వంతోనేకాదు దాని పొరుగున ఉన్న జోర్డాన్, ఈజిప్ట్ ఇతర అరబ్ దేశాలతో మంతనాలు జరుపుతున్నాం. ఇరువైపులా దాడులు, ప్రతిదాడులతో పాలస్తీనా, ఇజ్రాయెల్‌లలో నెలకొన్న మానవీయ సంక్షోభం పోగొట్టేందుకు ఐక్యరాజ్యసమితితోనూ సమష్టిగా కృషిచేస్తున్నాం. చర్చిస్తున్నాం' అని అన్నారు.

ఆర్థిక, దౌత్యంలో నూతనాధ్యాయం

- నాలుగు దశాబ్దాల తర్వాత మొదలైన భారత్, శ్రీలంక పడవ ప్రయాణ సేవలు
- ద్వైపాక్షిక బంధానికి కీలకమని అభివర్ణించిన ప్రధాని మోదీ

నాగపట్నం/న్యూఢిల్లీ: దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత భారత్, శ్రీలంక మధ్య మొదలైన పడవ ప్రయాణ సేవలు ఇరుదేశాల ద్వైపాక్షిక బంధాన్ని సుదృఢం చేస్తాయని ప్రధాని మోదీ అభిలషించారు. శనివారం తమిళనాడులోని నాగపట్నం, జాఫ్నాలోని కంకెసంథురై మధ్య ఫెర్రీ సేవలు మొదలవడం అనేది ఇరుదేశాల మైత్రీ బంధంలో కీలకమైన మైలురాయి అని మోదీ శ్లాఘించారు. షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ హైస్పీడ్ ఫెర్రీ సేవలు మొదలయ్యాయి. సముద్రమార్గంలో 110 కిలోమీటర్ల దూరాన్ని 3.5 గంటల వ్యవధిలో చేరుకోవచ్చు. ఫెర్రీ సేవలను లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా చెరియాపని అనే పడవ 50 మంది ప్రయాణికులతో శ్రీలంకకు బయల్దేరింది. సాయంత్రం కల్లా భారత్‌కు తిరిగొచ్చింది. 'ఇరుదేశాల మధ్య కనెక్టివిటీతో పాటు వాణిజ్యం, బంధాల బలోపేతానికి ఫెర్రీ సేవలు ఎంతో కీలకం' అని ప్రధాని మోదీ తన వీడియో సందేశంలో వ్యాఖ్యానించారు. ' ఈ బంధం ఈనాటిదికాదు. ప్రాచీన తమిళ సాహిత్యంలోనూ దీని ప్రస్తావన ఉంది. సంగం కాలం నాటి పట్టినాప్పలై, మణిమేఖలై సాహిత్యంలోనూ భారత్, శ్రీలంక నౌకల రాకపోకల వివరణ ఉంది. ప్రఖ్యాత కవి సుబ్రమణ్యభారతి రాసిన పాట 'సింధు నదియన్ మిసై'లోనూ రెండుదేశాల బంధాన్ని వివరించారు. చారిత్రక, సాంస్కృతిక బంధాల్లో ఈ పడవ ప్రయాణాల మధుర జ్ఞాపకాలు సజీవంగా ఉన్నాయి. ఇటీవల భారత్‌లో పర్యటించిన సందర్భంగా విక్రమసింఘే అనుసంధాన సంబంధిత విజన్ డాక్యుమెంట్‌ను భారత్‌తో పంచుకున్నారు. 2015లో శ్రీలంకలో నేను పర్యటించాకే ఢిల్లీ, కొలంబో మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి ' అని మోదీ గుర్తుచేసుకున్నారు.

మనసులనూ దగ్గర చేస్తోంది

'ఈ అనుసంధానం రెండు పట్టణాలను మాత్రమే కాదు. రెండు దేశాలను, దేశాల ప్రజలను, వారి మనసులనూ దగ్గర చేస్తోంది. 'పొరుగుదేశాలకు ప్రాధాన్యం' అనే మోదీ సర్కార్ విధానాన్ని మరింత తీసుకెళ్తున్నాం' అని ఈ సేవలను లాంఛనంగా పచ్చజెండా ఊపి ప్రారంభించిన భారత విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నౌకలు, షిప్పింగ్, జలరవాణా మంత్రి సర్బానంద సోనోవాల్ పాల్గొన్నారు. రెండు దేశాల మధ్య అనుసంధానం, వాణిజ్యం, పర్యాటకం, సాంస్కృతిక అనుబంధాలను మరింత మెరుగుపరిచేందుకు ఈ సేవలు దోహదపడతాయని శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే వ్యాఖ్యానించారు. గతంలో చెన్నై, కొలంబోల మధ్య తూత్తుకుడి మీదుగా ఇండో–సియోల్ ఎక్స్‌ప్రెస్ ఆధ్వర్యంలో పడవ ప్రయాణలు కొనసాగేవి. అయితేశ్రీలంకలో పౌర సంక్షోభం తలెత్తాక 1982లో ఆ సేవలు నిలిచిపోయాయి. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా పడవ సేవలు పునఃప్రారంభమయ్యాయి.

ఇండియా కూటమి రాకతో 33 శాతం అమలు తథ్యం

మహిళా రిజర్వేషన్ బిల్లుపై సోనియా గాంధీ వ్యాఖ్య



కార్యక్రమ వేదికపై సీఎం స్టాలిన్, కనిమొళి, సోనియా గాంధీ, సుప్రియా సూలే

సాక్షి, చెన్నై: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి అధికారం చేపట్టి పార్లమెంట్ ఆమోదం పొందిన 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును అమల్లోకి తీసుకు రావడం తథ్యం అని ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆ పార్టీ మహిళా విభాగం నేతృత్వంలో చెన్నై వైఎంసీఏ మైదానంలో మహిళా హక్కు మహానాడు శనివారం రాత్రి జరిగింది. డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ అధ్యక్షతన, డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలో జరిగిన ఈ మహానాడుకు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ హాజరయ్యారు. ఆమె ప్రసంగిస్తూ, దేశంలో మహిళలు వివిధ రంగాలలో పురోగమిస్తున్నారని అన్నారు. మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం కావాలనే కాంక్షతో ఆది నుంచి కాంగ్రెస్ పోరాడుతున్నట్లు పేర్కొన్నారు. ఒక మహిళ చదువుకుంటే, ఆ కుటుంబమే చదువుకున్నట్లని వ్యాఖ్యానించారు. మహిళా నాయకత్వం విస్తృతం, మహిళ చేతికి అధికారంలోకి వస్తే దేశం బలోపేతం అవుతుందన్న కాంక్షతో గతంలోనే 33 శాతం రిజర్వేషన్ బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టామన్నారు. యూపీఏ హయాంలోనే ఈ బిల్లు రాజ్యసభ ఆమోదం పొందినా, ఏకాభిప్రాయం కుదరక పార్లమెంట్‌లో చట్టం ఆమోదం పొందలేక పోయినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు ఆ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందిందని గుర్తు చేస్తూ, దీనిని ఎప్పుడు అమలు చేస్తారో అన్నది స్పష్టం చేయడం లేదన్నారు. రేపు చేస్తారా..? ఎల్లుండి చేస్తారా..? ఏడాది తర్వాత చేస్తారా..? రెండేళ్ల తర్వాత చేస్తారా...? అని ప్రశ్నిస్తూ, ఈ బిల్లు అమలు అన్నది రానున్న ఇండియా కూటమి ద్వారానే సాధ్యమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ఈ చట్టం కోసం కాంగ్రెస్ తీవ్ర ప్రయత్నాలు చేసిందని గుర్తుచేస్తూ, ఇండియా కూటమి రాకతో ఈ చట్టం అమల్లోకి రావడం తథ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ, జమ్మూకశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే, బిహార్ ఆహార శాఖ మంత్రి లేషి సింగ్, సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణి అలీ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ప్రధాన కార్యదర్శి అన్నీ రాజా, తృణమూల్ కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సుష్మితా దేవ్, ఢిల్లీ డిప్యూటీ స్పీకర్ రాఖీ తదితరులు పాల్గొన్నారు.

235 మందితో రెండో విమానం రాక

కొనసాగుతున్న 'ఆపరేషన్ అజయ్'

న్యూఢిల్లీ: సంక్షుభిత ఇజ్రాయెల్ నుంచి భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చే ప్రక్రియ సజావుగా కొనసాగుతోంది. 'ఆపరేషన్ అజయ్' పేరిట భారత సర్కార్ మొదలుపెట్టిన పౌరుల తరలింపు కార్యక్రమంలో భాగంగా శనివారం 235 మందితో ఇజ్రాయెల్ నుంచి బయల్దేరిన విమానం భారత్‌కు చేరుకుంది. ఢిల్లీకి ఈ విమానం చేరుకుందని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీందమ్ బాగ్చీ శనివారం వెల్లడించారు. ఢిల్లీ విమానాశ్రయంలో పౌరులు చేరుకున్న ఫొటోలను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. టెల్ అవీవ్ నగరం నుంచి తొలి విమానం వచ్చిన సంగతి తెల్సిందే. ఎయిర్‌ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఆ ఆపరేషన్ కింద తొలి విమానంలో 200కుపైగా భారతీయులు స్వదేశానికి రాగలిగారు. వీరికి విదేశాంగ శాఖ సహాయ మంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ స్వాగతం పలికారు. ' మోదీ సర్కార్ తక్షణం స్పందించి తమ పౌరులను స్వదేశానికి తీసుకురావడం పట్ల వీరంతా సంతోషంగా ఉన్నారు' అని మంత్రి ట్వీట్‌చేశారు. దీంతో శనివారంనాటికి మొత్తంగా 400కుపైగా భారత్‌కు చేరుకున్నారు.

మరో రెండు విమానాలూ వస్తున్నాయ్

టెల్ అవీవ్ స్థానిక కాలమానం ప్రకారం శనివారం సాయంత్రం ఐదింటికి, రాత్రి 11 గంటలకు మరో రెండు ప్రత్యేక విమానాలు భారత్‌కు బయల్దేరతాయని టెల్ అవీవ్‌లోని ఇండియన్ ఎంబసీ తెలిపింది. సాయంత్రం విమానంలో 230కిపైగా, రాత్రి విమానంలో 330కిపైగా ప్రయాణికులు స్వదేశానికి రానున్నారు. బెన్ గురియన్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఇవి బయల్దేరతాయి. సంబంధిత వివరాలను ఎంబసీ ట్వీట్‌చేసింది. విద్యార్థులు, ఐటీ వృత్తినిపుణులు, వజ్రాల వ్యాపారులు సహా పలు రంగాలకు చెందిన దాదాపు 18,000 మంది భారతీయపౌరులు ఇజ్రాయెల్‌లో ఉంటున్న విషయం తెల్సిందే.

తీసుకొచ్చేందుకు వెళ్తున్నాయ్

భారత్ నుంచి చెరో విమానాన్ని ఇజ్రాయెల్‌కు నడపనున్నట్లు ఎయిర్‌ఇండియా, స్పైస్‌జెట్ విమానయాన సంస్థలు శనివారం ప్రకటించాయి. టెల్‌అవీవ్‌కు వెళ్లి అక్కడి భారతీయులను తీసుకొస్తామని సంస్థలు పేర్కొన్నాయి. ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఈ రెండు సర్వీసులు నడవనున్నాయి. ఢిల్లీ నుంచి ఎయిర్‌ఇండియా విమానం, అమృత్‌సర్ నుంచి స్పైస్‌జెట్ విమానం బయల్దేరతాయి. ఆదివారంకల్లా రెండూ ఢిల్లీకి వస్తాయి.



ఇజ్రాయెల్ నుంచి శనివారం ఢిల్లీకి చేరుకున్న భారతీయులతో మాట్లాడుతున్న మంత్రి రంజన్ సింగ్

క్లుప్తంగా...

శ్రీవారి సేవలో జస్టిస్ మన్మథరావు



తిరుమల: తిరుమల శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. కాగా, తిరుమల శ్రీవారిని దర్శించుకున్నవారిలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారి పోలా భాస్కర్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి శ్రీశైలంలో దసరా మహోత్సవాలు

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో దసరా మహోత్సవాలు ఆదివారం ఉదయం యాగశాల ప్రవేశంతో ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో అమ్మవారికి నవదుర్గ అలంకారాలు, ప్రత్యేక నవావరణ పూజలు, స్వామి అమ్మవార్లకు వాహన సేవలు, చండీయాగం, రుద్రయాగం నిర్వహించనున్నారు. దసరా మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీశైల భ్రమరాంబదేవి శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారు. అలాగే స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భృంగివాహనంలో అధిష్ఠించి ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తారు.

జాతీయ స్థాయిలో ఏయూకు 9వ స్థానం

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): ఉన్నత విద్య కోసం ప్రతి ఏడాది విదేశాలకు వెళ్లే విద్యార్థుల విభాగంలో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో 9వ స్థానం లభించింది. ఇటీవల ఓ స్వతంత్ర సంస్థ నిర్వహించిన సర్వేలో అమెరికాకు ఉన్నత విద్యకోసం వెళుతున్న విద్యార్థుల విభాగంలో ఏయూ ఈ ర్యాంకు వరించింది. రాష్ట్రంలోని వర్సిటీలను పరిశీలిస్తే ఏయూ ప్రథమ స్థానంలో నిలిచింది. ఏయూలో యూజీ విద్యను పూర్తి చేసి పీజీ విద్యను అభ్యసించడానికి అమెరికాకు 583 మంది విద్యార్థులు వెళ్లినట్లు పేర్కొంది. ఏఎన్‌యూ 13వ స్థానాన్ని, ఎస్వీ వర్సిటీ 18వ స్థానంలో నిలిచాయి.

వచ్చే ఐదేళ్లలో పది లక్షల ఉద్యోగాలు


- పల్సస్ సంస్థ సీఈవో గేదెల శ్రీనుబాబు



సీఈవోల సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో పది లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పల్సస్ ప్రణాళికలు రూపొందించిందని ఆ సంస్థ సీఈవో గేదెల శ్రీనుబాబు అన్నారు. శనివారం విశాఖలో 'అనుసంధాన యువ' కార్యక్రమం శిక్షణను ప్రారంభించారు. అనుసంధాన యువ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని కాలేజీలు, విద్యాసంస్థల్లో సరికొత్త స్కిల్స్‌ను విద్యార్థులకు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అనుసంధాన యువ వెబ్‌సైట్ ద్వారా యువతను నేటి పోటీ ప్రపంచానికి తగ్గట్లు తీర్చిదిద్దడమే లక్ష్యంగా డిజైన్ చేశామని తెలిపారు. విశాఖలో ఈ నెల 16న ఇన్ఫోసిస్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ నెల 28వ తేదీన పలు సంస్థల సీఈవోలతో విశాఖలో సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సీఈవోల సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనుసంధాన యువ సీఈవో సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రామకృష్ణచౌదరి మృతి



రామకృష్ణచౌదరి (ఫైల్)

మండపేట: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మాజీ ఎమ్మెల్యే వల్లూరి రామకృష్ణ చౌదరి (87) శనివారం మండపేటలోని స్వగృహంలో కన్నుమూశారు. రాయవరం మునసబు శిష్యుడైన రామకృష్ణ 1967 ఎన్నికల్లో అనపర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది 1972 వరకు సేవలందించారు. తర్వాత 1972లో ఎమ్మెల్యేగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో మండపేట అనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉండడంతో రెండు పర్యాయాలు ఆయన ఎమ్మెల్యేగా పని చేశారు. నియోజకవర్గ పునర్విభజన తర్వాత ఆయన క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. 1975 నుంచి 78 వరకు డీసీఎంఎస్ చైర్మన్‌గా పనిచేశారు.1993లో ఆయన సతీమణి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రామకృష్ణ చౌదరి మృతికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, డీసీసీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి తదితరులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

అందం.. ఆహ్లాదం.. ఆరోగ్యం



అక్వేరియం ఉంటే డాక్టర్ ఉన్నట్టే.. తాజా అధ్యయనాల్లో వెల్లడి



- నీటిలో కదిలే చేపలను చూస్తూ కాసేపు గడిపితే ఒత్తిడి, బీపీ మాయం
- ఆటిజం ఉన్న పిల్లలకూ ఉపశమనం
- అల్జీమర్స్, డిమెన్షియాలు దరిచేరవు..
- పిల్లలకు మంచి హాబీ.. నేర్చుకునే అలవాటుకు దోహదం..



అక్వేరియం వద్ద కాసేపు గడిపితే హార్ట్ రేట్, బ్లడ్ ప్రెషర్ గణనీయంగా తగ్గుతాయని ఎన్విరాన్‌మెంట్ అండ్ బిహేవియర్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం పేర్కొంది. ప్లిమౌత్ యూనివర్సిటీ, నేషనల్ మెరైన్ అక్వేరియం ఆధ్వర్యంలో పరిశోధకుల బృందం జరిపిన అధ్యయనాన్ని ఈ జర్నల్ ప్రచురించింది. తీవ్ర ఒత్తిడిలో జీవనం సాగించే పట్టణ జనాభాలో ఒత్తిడిని తగ్గించే కారకాలపై ఈ బృందం పరిశోధనలు జరిపింది. రోజులో 10 నిమిషాల సేపు ఒక అక్వేరియం ముందు కూర్చుని అందులో కదిలే చేపలను గమనిస్తే హార్ట్ రేట్, బ్లడ్ ప్రెషర్ బాగా నియంత్రణలోకి వస్తాయని ఆ బృందం గుర్తించింది.



– తమనంపల్లి రాజేశ్వరరావు, ఏపీ సెంట్రల్ డెస్క్

ఓ గాజు పెట్టె.. దాని నిండా నీళ్లు.. అడుగున రంగు రాళ్లు.. రెండు మూడు లైవ్ ప్లాంట్స్.. దానిలో నాలుగైదు చేపలు.. ఇదే కదా అక్వేరియం అంటే. చెప్పడానికైతే అంతే. కానీ తరచి చూస్తే దానిలో ఓ సైన్స్ ఉంది. ఆ పెట్టె లోపల ఓ పర్యావరణం ఉంది. ఆ నీళ్లలో ఒక జీవన చక్రం ఉంది. అందులోని చేపలకు తమదైన ఓ ప్రపంచమూ ఉంది. అంతేకాదు.. అది ఓ ప్రశాంత నిలయం. దాంతో మన ఇంటిలోనూ ఒక ప్రశాంతత. అక్వేరియంలోకి అలా చూస్తూ కాసేపు గడిపితే... ఎంత ఉత్సాహంగా ఉంటుందో అనుభవించి చూడాల్సిందే. ఒంటికి రంగులద్దుకున్న ఆ చేపలు.. వయ్యారంగా అలా కదులుతూ ఉంటే.. ఆ నీటిని సుతారంగా అలా చిలుకుతూ ఉంటే.. చూడముచ్చటగా ఉంటుంది.

ఇంటికి అందం.. మనసుకు ఆహ్లాదం

అక్వేరియం అనేది మన ఇంటికి అదనపు అందాన్నిస్తుంది. ఇంట్లో ఓ సరికొత్త శోభను తీసుకొస్తుంది.రంగు రంగుల చేపలతో అక్వేరియం ఉన్న ఇల్లు కళకళలాడుతూ కాంతివంతంగా ఉంటుంది. చాలా మంది అక్వేరియంను అందం కోసం ఇంట్లో పెట్టుకుంటారు. కానీ అక్వేరియంతో ఆరోగ్యం కూడా సమకూరుతుందంటే ఆశ్చర్యమే మరి. నీటిలో ఈదుతున్న చేపలను చూస్తూ రోజూ కొంత సమయం గడపడం అన్నది ఆరోగ్యంపై అమితమైన ప్రభావం చూపుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మనసు, శరీరం రిలాక్స్ అవుతాయని, బీపీ, హార్ట్‌రేట్‌లు నియంత్రణలో ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అల్జీమర్స్ దరిచేరదని, ఆ వ్యాధి ఉన్నవారికి సైతం ఉపశమనం లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. అక్వేరియం వద్ద గడిపే పిల్లలు ఎంతో నేర్చుకుంటారు.. చేపలకు ఫుడ్ వేయడం, నీళ్లు మార్చడం వంటి వాటితో క్రమశిక్షణ అలవడుతుంది. మానసికంగా పరిణతి సాధిస్తారు.

అందరికీ అందుబాటు ధరల్లో..



అక్వేరియాలు అందరికీ అందుబాటు ధరల్లోనే లభిస్తున్నాయి. వాటిలో వేసే చేపలు, వాటి రకాలను బట్టి వాటి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది. గతంలో ఈ అక్వేరియాల కోసం హైదరాబాద్, విశాఖ, విజయవాడ వంటి పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇటీవల కాలంలో వాటి వినియోగం పెరగడంతో రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలోనూ, ముఖ్య పట్టణాల్లోనూ అందుబాటులోకొచ్చాయి.

అనేక రకాలు..: అక్వేరియంలో పెంచే చేపల్లో రెగ్యులర్ గోల్డ్‌తో పాటు ఒరాండా, షుబుకిన్ గోల్డ్, బెట్టాస్, ఏంజిల్ ఫిష్, గౌరామీ, కోయీ కార్ప్స్, టైగర్ షార్క్, మోలీస్, గప్పీస్, ప్లాటీస్, ప్యారట్, టైగర్ ఆస్కార్స్ ఇలా పలు రకాలున్నాయి. రెగ్యులర్‌గా నిర్దేశిత పరిమాణంలో మాత్రమే వాటికి ఆహారాన్నివ్వాలి. ఆహారం తక్కువైనా, ఎక్కువైనా చేపలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. బెట్టా వంటి ఫైటర్ ఫిష్‌లు ఒంటరిగా ఉండేందుకే ఇష్టపడతాయి. అలాంటి చేపల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. ఫ్లవర్ హార్న్, అరవానా వంటివి కాస్త ధర ఎక్కువ. ఇవి కూడా ఒంటరిగానే ఉంటాయి. వాస్తుపరంగానూ ఇంటికి అక్వేరియం చాలా మేలు చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈశాన్యంలో ఉంటే ఆ ఇంటికి అన్ని రకాలుగా కలిసొస్తుందని విశ్వసిస్తారు. మనపై ఏదైనా నెగెటివ్ ప్రభావం పడినప్పుడు.. దానిని అక్వేరియంలోని చేపలు గ్రహించి మనల్ని రక్షిస్తాయని కూడా చాలామంది నమ్ముతారు.

అక్వేరియం ఆరోగ్యదాయిని..



అక్వేరియంలోని చేపలను కొద్దిసేపు నిశితంగా పరిశీలించడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, రక్తపోటు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. ఎలక్ట్రో కన్వెన్షనల్ థెరపీ అవసరమైన వారు నీటి ట్యాంక్‌లోని చేపలను రోజూ చూడటం వల్ల వారిలో ఆందోళన 12 శాతం తగ్గిందని ఓ అధ్యయనంలో తేలింది. ఇంట్లో అక్వేరియం ఉంటే డిమెన్షియా ఉన్న వారిపై సానుకూల ప్రభావం చూపుతుందని తాజాగా చేసిన పరిశోధన తేల్చి చెప్పింది. అక్వేరియంలో ఉండే రంగు, రంగుల చేపలు, అవి ఈదటం, నీటి బుడగల శబ్దాలు ఆటిజం ఉన్న పిల్లల్లో అటెన్షన్‌ను పెంచడమేగాక వారికి రిలాక్స్‌నిస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి.

– సీతామహాలక్ష్మి జెట్టి, సైకాలజిస్ట్, గుంటూరు

ఒత్తిడిని అధిగమించాను..



బాధ్యతలతో పని ఒత్తిడి ఉండేది. పిల్లల కోసంఇంట్లో ఈ మధ్యే ఓ అక్వేరియం ఏర్పాటు చేసుకున్నాం. స్కూల్ నుంచి ఇంటికి రాగానే రోజూ కాసేపు చేపలతో ఆడుకోవడం, వాటికి ఆహారం వేయడం, వారానికోసారి అక్వేరియంలో నీరు మార్చడం వంటివి చేస్తున్నాం. చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటోంది. ఒత్తిడి చాలా వరకు తగ్గింది.

– సీహెచ్‌వీవీ హరిణి, టీచర్, కొల్లూరు, బాపట్ల జిల్లా

మెయింటెనెన్స్ సులభమే..

అక్వేరియం అనగానే మెయింటెనెన్స్ చాలా కష్టం కదా అని అనుకుంటుంటారు. ఇపుడు అనేక పరికరాలు అందుబాటులోకి వచ్చేశాయి. క్లీనింగ్ సులభంగా చేసుకోవచ్చు. సులభమైన టిప్స్ కూడా ఉన్నాయి. బ్రీడర్ ఫిష్‌ఫామ్‌లలో చేపలు చాలా తక్కువ ధరలలో దొరుకుతున్నాయి. అక్వేరియం, యాక్సెస్సరీస్ ధరలు కూడా ఇపుడు అందుబాటులోనే ఉన్నాయి. ఆన్‌లైన్‌లో ఆర్డర్ ఇచ్చినా వినియోగదారులకు చేరుస్తున్నారు.



– పి.సాయి ఈశ్వర్, ఫార్చ్యూన్ ఆక్వాహబ్ (బ్రీడర్ ఫిష్ ఫామ్) నిర్వాహకుడు, వణుకూరు, కృష్ణా జిల్లా

బహుజనుల ఉసురు తగిలే.. బాబు జైలు జీవితం

1,112వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: బహుజనుల హక్కులను కాలరాచి.. వారికి తీవ్రమైన అన్యాయం చేసినందుకే చంద్రబాబు అండ్‌కో జైలు జీవితం గడపాల్సి వస్తుందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు అన్నారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 1,112వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. రాష్ట్రంలో పేదలకో న్యాయం, పెద్దలకో న్యాయం అన్న చందంగా పాలన కొనసాగించి తమకు అన్యాయం చేసినందుకే చంద్రబాబుకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. కేవలం తన స్వప్రయోజనాల కోసమే అమరావతిని ఎంచుకున్న చంద్రబాబు ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా నిలువు దోపిడీ చేశాడని ధ్వజమెత్తారు. బాబు చేసిన అవినీతిపై కేసులు నమోదు చేస్తే రాష్ట్రంలో ఓ సామాజిక వర్గం రోడ్లపైకి వచ్చి గగ్గోలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బహుజనులకు పెద్దపీట వేస్తూ రాష్ట్రంలో సామాజిక న్యాయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి 85 శాతం ఓటు బ్యాంకు ఉన్న తామంతా రుణపడి ఉంటామని స్పష్టం చేశారు. వికేంద్రీకరణలో భాగంగా విశాఖ వేదికగా పాలన కొనసాగిస్తున్న జగనన్న త్వరలోనే అమరావతిలో పేదలకు శాటిలైట్ సిటీ నిర్మించి.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్య అందించి తగిన న్యాయం చేస్తాడనే నమ్మకం ఉందన్నారు. నాయకులు ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్, బేతపూడి సాంబయ్య, పెరికే వరప్రసాద్, పులి దాసు, మాదిగాని గురునాథం, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రులు

- ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు సర్వం సిద్ధం
- తొలి రోజు శ్రీబాలా త్రిపురసుందరీదేవిగా దుర్గమ్మ దర్శనం
- భక్తులు భారీగా తరలివస్తారని అంచనా
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కొట్టు సత్యనారాయణ



ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): దసరా ఉత్సవాలకు విజయవాడ ఇంద్రకీలాద్రి ముస్తాబైంది. శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం నందు ఆదివారం నుంచి దేవీ శరన్నవరాత్రులు శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు అమ్మవారు శ్రీబాలా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, ప్రత్యేక అలంకరణ చేయనున్నారు. అనంతరం ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. తొలి రోజు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశాలున్నాయని ఆలయ అధికారులు భావిస్తున్నారు. భక్తుల రద్దీని అంచనా వేసేందుకు పోలీస్, రెవెన్యూ, దేవదాయ శాఖ అధికారులు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తుల కోసం దేవస్థానం నిరంతరం ప్రసాదాలు, అన్న ప్రసాద వితరణకు ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం శనివారం నాటికి మూడు లక్షలకు పైగా లడ్డూలను సిద్ధం చేసింది. దసరా ఉత్సవాల ఏర్పాట్లను దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం సాయంత్రం పరిశీలించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అమ్మవారి దర్శనం త్వరితగతిన అయ్యేలా చూడాలని ఆలయ ఈవో కెఎస్ రామారావు, ఫెస్టివల్ ఆఫీసర్ ఆజాద్‌కు పలు సూచనలు చేశారు.

నేడు శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అలంకారం



దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను తొలిరోజు ఆదివారం శ్రీబాలాత్రిపుర సుందరీదేవిగా అలంకరిస్తారు. బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. శ్రీ బాలామంత్రం సమస్త దేవీమంత్రాల్లోకి గొప్పది, ముఖ్యమైనది. శ్రీవిద్యోపాసకులకు మొట్టమొదట బాలామంత్రాన్ని ఉపదేశిస్తారు. మహాత్రిపుర సుందరీదేవి నిత్యం కొలువైన పవిత్రమైన శ్రీచక్రంలో మొదటి ఆమ్నాయంలో ఉండే మొదటి దేవత శ్రీబాలా త్రిపుర సుందరీదేవి. అందుకే ముందుగా బాలాదేవి అనుగ్రహం పొందితేనే మహాత్రిపుర సుందరీదేవి అనుగ్రహాన్ని పొందగలం. దసరా ఉత్సవాలలో భక్తులకు పూర్ణ ఫలం అందించే అలంకారం శ్రీబాలా త్రిపురసుందరీదేవి.

శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

- ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ
- హాజరైన టీటీడీ చైర్మన్ భూమన

తిరుమల: శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం శాస్త్రోక్తంగా శనివారం నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణ సందర్భంగా సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారు ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు. వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్యముంది. విత్తనాలు మొలకెత్తడాన్ని అంకురార్పణ అంటారు. ఉత్సవాలు విజయవంతం కావాలని సంకల్పించడంతో పాటు స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ ఘట్టం ఉద్దేశం. సూర్యుడు అస్తమించిన తర్వాతే మంచి ముహూర్తంలో అంకురార్పణ నిర్వహిస్తారు. అంకురార్పణంలో నాటే విత్తనాలు బాగా మొలకెత్తుతాయి. విత్తనాలు బాగా మొలకెత్తడం వల్ల ఉత్సవాలు కూడా గొప్పగా నిర్వహించగలుగుతారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఏవీ ధర్మారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.



విష్వక్సేనుల వారి ఊరేగింపులో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ధర్మారెడ్డి

ఎమ్మెల్యే కారుపై డిటోనేటర్ విసిరిన వ్యక్తి అరెస్ట్

- యజమానిని ఇరికించేందుకు తాగిన మైకంలో దుశ్చర్య
- కుట్రకోణం ఏమీ లేదని తేల్చిన పోలీసులు

పెనుకొండ: శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గడ్డం తండాలో ఈ నెల 8న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ప్రయాణించిన కారుపై డిటోనేటర్ విసిరిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పెనుకొండ డీఎస్పీ హుస్సేన్‌పీరా శనివారం రాత్రి మీడియాకు వివరాలు వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం.. సోమందేపల్లి మండలం గుడిపల్లికి చెందిన హరిజన గణేష్ క్వారీల్లో జిలెటిన్ స్టిక్స్ పెట్టి రాళ్లు పేల్చే కాంట్రాక్ట్ చేసే రమణ అనే వ్యక్తి వద్ద కూలీగా పనిచేస్తున్నాడు. గణేష్‌కు డిటోనేటర్లు పేల్చడంలోనూ అనుభవం ఉంది. మద్యానికి బానిసైన గణేష్ తరచూ తన యజమాని రమణ వద్ద ఉండే డిటోనేటర్లు, జిలెటిన్ స్టిక్స్ దొంగలించి ఇతరులకు విక్రయించి మద్యం తాగేవాడు. దీన్ని గుర్తించిన యజమాని రమణతోపాటు అతని సన్నిహితులు ఇలాంటి పనులు మంచివి కాదని గణేష్‌ను మందలించారు. దీంతో యజమానిపై గణేష్ కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే ఈ నెల 7న ఐదు డిటోనేటర్లు దొంగిలించాడు. 8వ తేదీ ఉదయం పాలసముద్రం క్రాస్‌కు వెళ్లి మద్యం సేవించాడు. ఇదే సందర్భంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గోరంట్ల వైపు ద్విచక్ర వాహనాలు, కార్లలో వెళ్లడం చూసి తానూ వారితో వెళ్లాలని భావించాడు. పలువురిని ఆపాలని ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ఓ ద్విచక్ర వాహనంపై గోరంట్లకు వెళ్లి.. ఫూటుగా మద్యం సేవించి గడ్డం తండాకు చేరుకున్నాడు. ఆ సమయంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ కారు దిగి నడిచి వెళ్తుండగా.. గణేష్ తాను పనిచేస్తున్న యజమాని రమణకు పోలీసుల నుంచి ఎలాగైనా ఇబ్బంది కలిగించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే కారుపై డిటోనేటర్ విసిరాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని కారుపై వేసిన డిటోనేటర్‌తో పాటు మరో రెండు డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం నిందితుడ్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేశామని, దీని వెనుక ఎలాంటి కుట్రకోణం లేదని డీఎస్పీ హుస్సేన్‌పీరా తెలిపారు.

'రాచపాళెం' ఎందరికో స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు



రాచపాళెం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న రామకృష్ణారెడ్డి

అనంతపురం కల్చరల్: ప్రముఖ రచయిత రాచపాళెం చంద్రశేఖరరెడ్డి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ అన్నారు. అభ్యుదయ ప్రగతిశీల సాహిత్య మార్గంలో ఐదు దశాబ్దాలుగా కృషి చేస్తోన్న ఆచార్య రాచపాళెం పుస్తకాలు 'మన నవలలు', 'మన కథానికలు', ఆయన సాహిత్యంపై పలువురు రచయితలు వెలువరించిన అభిప్రాయాలతో వచ్చిన 'విమర్శ పునర్నవం' గ్రంథాల ఆవిష్కరణ శనివారం అనంతపురంలో జరిగింది. ఆర్ట్స్‌కాలేజీలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరీశంకర్ మాట్లాడుతూ..రాచపాళెం వద్ద తాను శిష్యరికం చేయడం గర్వకారణంగా ఉందన్నారు. అస్థిత్వ ఉద్యమాలకు రాచపాళెం ఊతంగా నిలుస్తున్నారని కొనియాడారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, ఎస్కే వర్సిటీ వీసీ మాచిరెడ్డి రామకృష్ణా రెడ్డి పుస్తకాలను ఆవిష్కరించి రాచపాళెం సాహిత్యం గురించి మాట్లాడారు. ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత బండి నారాయణస్వామి, రాజకీయ విశ్లేషకులు తెలకపల్లి రవి, డాక్టర్ శాంతినారాయణ, గోపీరెడ్డి తదితరులు ప్రసంగించారు. వర్తమాన తెలుగు సాహిత్య విమర్శ–వివిధ ధోరణులు అనే అంశంపై చర్చాగోష్ఠి ఆలోచనాత్మకంగా సాగింది.

చేనేతలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' పరిశీలకులు ఆరాధన



కాటన్ చీరలను పరిశీలిస్తున్న ఆరాధన

పొందూరు: చేనేత రంగంలో నూతన ఆవిష్కరణలను కేంద్రం ప్రోత్సహిస్తోందని చేనేత, జౌళి శాఖ 'వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రొడక్ట్' పరిశీలకులు, ఇన్వెస్ట్ ఇండియా సెంట్రల్ టీమ్ కమిటీ సభ్యురాలు ఆరాధన తెలిపారు. శ్రీకాకుళం జిల్లా, పొందూరులోని ఏఎఫ్‌కేకే సంఘం, సాయిబాబా చేనేత సొసైటీని ఆమె శనివారం సందర్శించారు. ఆయా సంఘాల్లో చీరల తయారీని పరిశీలించారు. పొందూరు కాటన్ చీరల విశిష్టతను తెలుసుకుని, అక్కడ ఉపాధి పొందుతున్న కార్మికులతో మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన 'ఒక జిల్లా – ఒక ఉత్పత్తి'కి దేశవ్యాప్త బ్రాండ్ ఇమేజ్‌కు కృషి చేస్తున్నామని తెలిపారు. దీన్లో భాగంగా 505 ఉత్పత్తులను పరిశీలించగా, ప్రాథమికంగా 60 ఉత్పత్తులు ఎంపిక అయ్యాయని, పొందూరు చీరలు ప్రాథమిక ఎంపిక దశలో ఉన్నాయని చెప్పారు. మన రాష్ట్రంలో ప్రాథమికంగా ఎంపికైన ఉత్పత్తుల్లో పొందూరు కాటన్ చీర ఒకటి కావడం విశేషం. 'ఒక జిల్లా–ఒక ఉత్పత్తి'కి పొందూరు కాటన్ చీరలు ఎంపికైతే చేనేత కార్మికుల స్థితిగతులు మారతాయని జాయింట్ కలెక్టర్ నవీన్ తెలిపారు. తమను ప్రోత్సహిస్తే చేనేత రంగాన్ని మరింత ముందుకు తీసుకువెళతామని పలువురు కార్మికులు తెలిపారు. ప్రధాని ఆహ్వానం మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక అతిథిగా వెళ్లిన జల్లేపల్లి సూర్యకాంతంను కమిటీ సభ్యులు వేదికపైకి పిలిచి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. అనంతరం కాంతమ్మ చేతులమీదుగా కేంద్ర బృందాన్ని సన్మానించారు. ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర, చేనేత, జౌళి శాఖ జేడీ కన్నబాబు, జోనల్ అధికారి ధనుంజయరావు, ఏడీ ధర్మారావు, ఏఎఫ్‌కేకే సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, ప్రసాద్, తహశీల్దార్ వైవీ ప్రసాద్ పాల్గొన్నారు.

యువత వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



ఉంగుటూరు: చదువుకున్న యువత వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యతనిస్తే ప్రపంచానికే ఆహార ధాన్యాలు అందించే స్థాయికి భారతదేశం చేరుకుంటుందని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో రైతు నేస్తం వ్యవసాయ మాసపత్రిక 19వ వార్షికోత్సవాలను శనివారం నిర్వహించారు. ముప్పవరపు ఫౌండేషన్, రైతు నేస్తం సంయుక్త ఆధ్వర్యంలో పలువురికి రైతు నేస్తం పురస్కారాలను అందజేశారు. రైతులకు గిట్టుబాటుధరను అందించే దిశగా ప్రభుత్వాలు పనిచేయాలని సూచించారు. రాజకీయ నాయకులు, పత్రికలు వ్యవసాయ రంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పంటతో పాటు పాడికూడా ఉన్నపుడే రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా మెరుగైన ఫలితాలొస్తాయన్నారు. తెలంగాణకు చెందిన డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీకి జీవన సాఫల్య పురస్కారాన్ని, మధ్యప్రదేశ్‌కి చెందిన ఆకాష్ చౌరాసియాకు కృషిరత్న బిరుదును ప్రదానం చేశారు. ఇటీవల పరమపదించిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్‌కు నివాళులర్పించారు. అనంతరం రైతు నేస్తం రూపొందించిన పుస్తకాలను ఆవిష్కరించారు. రైతు నేస్తం వ్యవస్థాపకులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, ట్రస్ట్ చైర్మన్, మాజీ మంత్రి కామినేని శ్రీనివాసరావు, ముప్పవరపు ఫౌండేషన్ ట్రస్టీ ఎం.రాధా పాల్గొన్నారు.

క్లుప్తంగా...

చంద్రబాబును కఠినంగా శిక్షించండి

హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగుల ఆందోళన



కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ వద్ద చంద్రబాబుకు వ్యతిరేకంగా ఐటీ ఉద్యోగుల నిరసన

సాక్షి, అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణానికి పాల్పడి యువత భవిష్యత్‌ను నాశనం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబును కఠినంగా శిక్షించాలంటూ వందలాది మంది ఐటీ ఉద్యోగులు, యువత శనివారం హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ మెట్రోస్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ అవినీతికి పాల్పడటం వల్లే టీడీపీ నేత చంద్రబాబును సీఐడీ అరెస్ట్ చేసిందని.. కోర్టు కూడా రిమాండ్ విధించిందని చెప్పారు. చట్టం తన పని తాను చేసుకుపోతున్న సమయంలో కొందరు దీనిని కక్ష సాధింపు చర్యగా దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు కథనాలు, ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి చూపించాల్సిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను చంద్రబాబు దోచేసిన విషయం ఏపీ ప్రజలందరికీ అర్థమయ్యిందన్నారు.

చట్టం ఎవరికీ చుట్టం కాదు

రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



గార: తప్పు చేసిన వారెవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ప్రజాస్వామ్యంలో అందరూ సమానమేనని, కొవ్వొత్తుల ర్యాలీలు చేస్తే చంద్రబాబు బయటకు రాలేరని, కోర్టుల ముందు నిర్దోషినని నిరూపించుకోవాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లా గార మండలంలోని కొత్తూరు–సైరిగాంలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజాధనం పక్కదారి పట్టిందని కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఇన్‌కమ్ టాక్స్, ఈడీ వంటివి రాష్ట్రానికి తెలియజేశాయన్నారు. అప్పటికే కేసు నమోదు కావడంతో మరింత లోతుగా పరిశోధన చేసి.. సీమెన్స్ కంపెనీని సంప్రదిస్తే తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, డబ్బులు తమకు అందలేదని తెలిపాయని చెప్పారు. షెల్ కంపెనీల ద్వారా చంద్రబాబు పీఏ, లోకేశ్ పీఏలకు డబ్బులు వెళ్లాయని గుర్తించినట్లు వివరించారు. నోటీసులు ఇచ్చిన వెంటనే వారిద్దరూ వేర్వేరు దేశాలకు పారిపోయారని గుర్తుచేశారు.

కుటుంబ సభ్యులనుంచే బాబుకు ప్రాణహాని ఉండొచ్చు

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



పెంటపాడు: స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కుంభకోణం కేసులో అరెస్టయి జైలులో ఉన్న టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబుకు ఆయన కుటుంబ సభ్యుల నుంచే ప్రాణహాని ఉండవచ్చని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అనుమానం వ్యక్తంచేశారు. చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ముప్పు లేదని ఆయన స్పష్టంచేశారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే దానికి ఆయన కుమారుడు లోకేశ్, భార్య భువనేశ్వరి బాధ్యత వహించాలన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడులో కొట్టు సత్యనారాయణ శనివారం మీడియాతో మాట్లాడుతూ లోకేశ్‌ను సీఎం చేయాలంటే వందేళ్లు దాటినా సాధ్యం కాదని, అందుకే అధికారదాహంతో కుటుంబ సభ్యులే కుట్ర చేసి చంద్రబాబును అంతం చేస్తారేమోనని భయంగా ఉందని చెప్పారు. టీడీపీ, జనసేన నాయకులు కుమ్మక్కై తప్పుడు రాజకీయాలు చేస్తున్నారని, ఈ విషయాలను ప్రజలు గమనించాలని కోరారు.

కోర్టు కోర్టుకో న్యాయం..

టీడీపీ నేత అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు

సాక్షి, విశాఖపట్నం: టీడీపీ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు న్యాయ వ్యవస్థపై సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబుకు మద్దతు తెలుపుతూ విశాఖ టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీకి చెందిన లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. దీనికి మద్దతు తెలిపిన అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ కోర్టు కోర్టుకో న్యాయం.. కోర్టు కోర్టుకో చట్టం మారుతోందని వ్యాఖ్యానించారు. సామాన్యులకు సైతం న్యాయం జరగాలని అంతా భావిస్తున్నా.. ఇప్పుడు అదెక్కడా కనిపించడం లేదన్నారు. కింది స్థాయి నుంచి సుప్రీంకోర్టు వరకు న్యాయం ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించారు. చంద్రబాబు కోసం 98 దేశాల్లో ధర్నాలు చేశారని అయ్యన్నపాత్రుడు చెప్పారు.

'ఆంగళ్లు' కేసులో మరో ఇద్దరి అరెస్ట్

పుంగనూరు(చిత్తూరు జిల్లా): ఆగస్టు 4న చంద్రబాబు పర్యటనలో ఆంగళ్లు సమీపంలో టీడీపీ నేతలు పోలీసులపై దాడులు చేసిన కేసులో మరో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు సీఐ రాఘవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నడిగండదేశికి చెందిన న్యాయవాది ఎల్.నవీన్‌కుమార్‌ను, కంగానెల్లూరుకు చెందిన చెన్నకేశవులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. మిగిలిన వారు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామన్నారు.

పురందేశ్వరి 'సిండికేట్' రాజకీయం

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం షాపులు.. షాపులు భారీగా తగ్గింపు.. ఆదాయం కోల్పోయిన మద్యం సిండికేట్లు

సిండికేట్ కోసం రంగంలోకి ప్రతిపక్షాలు, కొన్ని పత్రికలు.. చంద్రబాబు అరెస్టు తర్వాత ఈ బాధ్యతలు నెత్తికెత్తుకున్న పురందేశ్వరి

- మద్య నిషేధం అమలు చేస్తున్న ఎన్టీఆర్ ప్రభుత్వానికి 1995లో చంద్రబాబు అండ్ కో వెన్నుపోటు
- సీఎం అయ్యాక సంపూర్ణ మద్య నిషేధానికి బాబు తూట్లు
- ఆ వెన్నుపోటు రాజకీయాల్లో పురందేశ్వరికీ భాగస్వామ్యం
- సంపూర్ణ మద్య నిషేధానికి తూట్లు పొడిచిన పత్రికలు, నాయకులే మళ్లీ రంగంలోకి
- మద్యపాన నియంత్రణ చేస్తున్న జగన్ సర్కార్‌కు వ్యతిరేకంగా ప్రచారం
- వంతపాడుతున్న పురందేశ్వరి
- బీజేపీ బలోపేతాన్ని పక్కనపెట్టి కుటుంబ ప్రయోజనాలకు ప్రాధాన్యత



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మద్యం సిండి'కేట్ల'ను తరిమికొట్టారు. మద్యపాన నియంత్రణకు గట్టి చర్యలు చేపట్టారు. చంద్రబాబు హయాంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను, అడుగడుగునా వెలసిన బెల్టు షాపులను తుడముట్టించి సిండికేట్ల నడుం విరగ్గొట్టారు. ఇప్పుడు మద్యం దుకాణాలను ప్రభుత్వమే నిర్వహిస్తోంది. వాటి సంఖ్యను కూడా భారీగా తగ్గించింది. దీంతో రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్య పరంగా పీల్చి పిప్పిచేస్తున్న మద్యం సిండికేట్లు కుదేలయ్యాయి. ప్రజల ఆరోగ్యాన్ని విస్మరించి, మద్యం సిండికేట్ల ప్రయోజనాలే పరమార్థంగా పనిచేసే ఈ విపక్షాలు, పత్రికలకు ఈ పరిణామం కంటగింపుగా మారింది. తమకు ఆదాయాన్ని పంచే మద్యం సిండికేట్ల కోసం అవి రంగంలోకి దిగాయి. కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పైన దుష్ప్రచారాన్ని ప్రారంభించాయి. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో దుష్ప్రచారాన్ని తీవ్రతరం చేశాయి. మద్యం సిండికేట్లకు కొమ్ముకాసిన మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయి అరెస్టయ్యారు. దీంతో మద్యం సిండికేట్ల బాధ్యతను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నెత్తిన ఎత్తుకున్నారన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఇందుకు అనుగుణంగా ఆమె మాటలు, చర్యలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇటీవలే బీజేపీలో చేరిన పురందేశ్వరి ఆ పార్టీ ప్రయోజనాలను ఫణంగా పెడుతూ.. కుటుంబం, మద్యం సిండికేట్‌ల కోసం పనిచేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇందులో భాగంగానే ఇటీవలి కాలంలో రాష్ట్రంలో మద్యం దుకాణాలు, డిస్టిలరీల విషయంలో ప్రభుత్వానికి, సీఎం వైఎస్ జగన్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని రాజకీయ నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలో డిస్టిలరీలన్నీ చంద్రబాబు ప్రభుత్వంలో, అంతకుముందు ప్రభుత్వాల్లో ఏర్పాటయినవే. 20 డిస్టిలరీల్లో 12 చంద్రబాబు సీఎంగా ఉండగా అనుమతిచ్చినవే. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ప్రజారోగ్యం దృష్ట్యా ఒక్క డిస్టిలరీకి కూడా అనుమతి ఇవ్వలేదు. ఈ వాస్తవాలను విస్మరించి, పురందేశ్వరి అసత్య ప్రచారానికి దిగారు. ఇది కేవలం చంద్రబాబు ప్రయోజనాల కోసమేనన్నది సుస్పష్టం.

బీజేపీ సిద్ధాంతానికి తిలోదకాలు

నేషన్ ఫస్ట్–పార్టీ నెక్స్ట్–సెల్ఫ్ లాస్ట్ (దేశం తొలి ప్రాధాన్యత–పార్టీ మలి ప్రాధాన్యత–వ్యక్తిగత ప్రయోజనాలు ఆఖరు) అనేది బీజేపీ సిద్ధాంతం. కానీ, ఆ పార్టీ ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి బీజేపీ సిద్ధాంతానికి తిలోదకాలిచ్చారు. పార్టీ కంటే సొంత కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చేలా ఆమె చర్యలు ఉన్నాయని బీజేపీ నేతల్లోనే చర్చ సాగుతోంది. ఆమె రాష్ట్ర పార్టీ బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ ప్రయోజనాలకంటే కుటుంబ ప్రయోజనాల కోసమే కార్యక్రమాలు చేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన కుటుంబ సభ్యులపై తీవ్ర విమర్శలు చేసిన చంద్రబాబు.. ఇప్పుడు మళ్లీ మోదీకి, బీజేపీకి దగ్గరయ్యేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే పురందేశ్వరి ఎన్టీఆర్ నాణెం ముద్రణ పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి, ఆ కార్యక్రమంలో చంద్రాబును, బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఆహ్వానించి, వారి మధ్య సయోధ్యకు ప్రయత్నించారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

ఎన్టీఆర్‌పైనా ఇదే తీరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సంపూర్ణ మద్య నిషేధం విధించడంతో మద్యం సిండికేట్లకు అడ్డుకట్ట పడింది. ఈ సిండికేట్లకు మద్దతుగా అప్పట్లో చంద్రబాబు తదితరులు ఎన్టీ రామారావుకు వెన్నుపోటు పొడిచి, ఆయన ప్రభుత్వాన్ని కూలదోశారు. ఆ వెంటనే చంద్రబాబు సీఎం పీఠమెక్కారు. సంపూర్ణ మద్య నిషేధానికి తూట్లు పొడిచారు. మళ్లీ సిండికేట్ల రాజ్యం వచ్చింది. ఇబ్బడిముబ్బడిగా మద్యం దుకాణాలు వెలిశాయి. వీధికో బెల్టు షాపు వచ్చింది. వేయి తలల మద్య రక్కసి రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని చిదిమేసింది. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడవడంలో, ఆ తర్వాత చంద్రబాబు పీఠాన్ని అధిష్టించడంలో దగ్గుబాటి పురందేశ్వరికి కూడా భాగస్వామ్యం ఉందని అప్పట్లో టీడీపీ వర్గాలే చెప్పాయి. 1995లో ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో ఆమె ఎక్కడా దానిని వ్యతిరేకించలేదని ఆ వర్గాలు తెలిపాయి. ఈ వెన్నుపోటు రాజకీయం, సంపూర్ణ మద్య నిషేధానికి తూట్లు పొడవడంలో చంద్రబాబుకు సహకరించిన కొన్ని పత్రికలే ఇప్పుడు రాష్ట్రంలో మద్యపాన నియంత్రణ చర్యలు చేపట్టిన వైఎస్ జగన్ ప్రభుత్వంపైనా అసత్య ప్రచారం చేస్తున్నాయి. ఆ పత్రికల కథనాలను అనుసరిస్తూ పురందేశ్వరి ఇప్పుడు ఏకంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేసే స్థాయికి వచ్చారని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

చంద్రబాబు అవినీతిపై ప్రధాని మోదీ ఆరోపణలు చేసినా..

రాష్ట్రానికి 2014–19 మధ్య సీఎంగా పనిచేసిన చంద్రబాబు అవినీతిపై స్వయంగా ప్రధాని మోదీనే అనేక ఆరోపణలు చేశారు. పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు ఏటీఎంలా మార్చుకున్నారని ప్రధాని అప్పట్లో తీవ్ర ఆరోపణలు చేశారు. అప్పట్లో వచ్చిన అనేక ఆరోపణల్లో ఒకటైన స్కిల్ స్కామ్‌లో సీఐడీ అధికారులు చంద్రబాబును అరెస్టు చేయగానే, ఆ అరెస్టును తప్పు పడుతూ టీడీపీ నాయకులకంటే ముందే పురందేశ్వరి సామాజిక మాధ్యమాల్లో ఖండించారు. రెండు రోజుల క్రితం లోకేశ్ ఢిల్లీలో అమిత్ షాను కలిస్తే.. ఆ భేటీ వివరాలు, ఫొటోలను కూడా లోకేశ్‌కంటే అరగంట ముందే పురందేశ్వరి ట్వీట్ చేశారు. ఇరువురి భేటీ వివరాలను పురందేశ్వరి సూచన మేరకు బీజేపీ రాష్ట్ర మీడియా విభాగం మీడియా ప్రతినిధులకూ వెంటనే తెలియజేసింది. అవినీతిపరుడని స్వయంగా ప్రధానే ఆరోపించిన చంద్రబాబు విషయంలో పురందేశ్వరి ఇలా వ్యవహరిస్తే బీజేపీ దెబ్బతినడం ఖాయమని ఆ పార్టీ సీనియర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా బీజేపీని బలోపేతం చేయడానికి చర్యలు చేపట్టాల్సిన పురందేశ్వరి కీలక ఎన్నికల సమయంలో టీడీపీ ఆడే డ్రామాలో పావుగా మారారని, వచ్చిన అవకాశాలను కూడా చేజేతులా నిర్వీర్యం చేస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నేతలు ధ్వజమెత్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ నేతలందరూ పూర్తి నైరాశ్యంలో ఉన్నారని, వారిలో కొందరు బీజేపీలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని పురందేశ్వరి వినియోగించుకోకపోగా, టీడీపీకి మద్దతుగా నిలుస్తున్నారా.. అనే అనుమానం కలిగేలా వ్యవహరిస్తున్నారని అంటున్నారు.

క్రిసిల్ సంస్థ పేరుతోనూ పురందేశ్వరి తప్పుడు ప్రచారం

- విలేకరులకు పురందేశ్వరి చూపిన పేపర్లు అసలు క్రిసిల్ నివేదికే కాదు
- ఓ వ్యక్తి రిసెర్చ్ పేరుతో ఓ వెబ్‌సైట్‌లో ఉంచిన వివరాలు
- వాటినీ ఎన్‌సీఏఈఆర్ తిరస్కరించింది



క్రిసిల్ రిపోర్ట్ పేరుతో ఓ వ్యక్తి పరిశీలన పత్రాలు చూపుతున్న పురందేశ్వరి



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో మద్యం అమ్మకాలపై క్రిసిల్ సర్వే నివేదిక అంటూ శనివారం విజయవాడలో విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చూపిన కాగితాలు అసలు ఆ సంస్థకు సంబంధించిన నివేదికే కాదని తేలింది. వాటిని చూపిస్తూ (ప్రతులు మీడియా ప్రతినిధులకు ఇవ్వలేదు) ఆమె రాష్ట్ర ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తీరా చూస్తే.. ఆ కాగితాలు ఓ వ్యక్తి తన పరిశోధన కోసం క్షేత్రస్థాయి పరిశీలన (గ్రౌండ్ రిపోర్ట్)గా వెబ్‌సైట్‌లో రాసుకున్న అంశాలని సాక్ష్యాధారాలతో స్పష్టమైంది. ఆ కాగితాలను పురందేశ్వరి మీడియాకు చూపిస్తున్నప్పుడు తీసిన ఫొటోలోనూ అదొక ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఉంచిన గ్రౌండ్ రిపోర్టు అని స్పష్టంగా కనిపిస్తోంది. ఆ వ్యక్తి తన గ్రౌండ్ రిపోర్టును 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లైడ్ ఎకనామిక్ రీసెర్చ్(ఎన్‌సీఏఈఆర్)' సంస్థకు పరిశీలనకు సమర్పించారు. ఎన్‌సీఏఈఆర్ ఆ రిపోర్టును తిరస్కరించింది. అంటే.. అందులో వివరాలు అవాస్తవాలు, విలువ లేనివి. ఆ వ్యక్తి గ్రౌండ్ రిపోర్టులో పేర్కొన్న అంశాలు కూడా 2020 మే నెల 7వ తేదీ నాటిది. అంటే వైఎస్ జగన్ ప్రభుత్వం ఏర్పాటయి అప్పటికి ఏడాది కూడా పూర్తవదు. దీనినే క్రిసిల్ నివేదిక అంటూ పురందేశ్వరి రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు.

అజ్ఞాత వ్యక్తి ఫిర్యాదు మేరకే స్కిల్ స్కాంపై సీఐడీ కేసు: పురందేశ్వరి

ఎవరో విజిల్ బ్లోయర్ (అవినీతికి సంబంధించి కచ్చితమైన సమాచారం తెలిసిన అజ్ఞాత వ్యక్తి) ఫిర్యాదు మేరకే స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంపై సీఐడీ కేసు నమోదు చేసి, విచారణ జరిపి చంద్రబాబు అరెస్టు దాకా వెళ్లిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ఆమె శనివారం విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేసుపై విలేకరుల ప్రశ్నలకు స్పందిస్తూ.. 'చంద్రబాబు అరెస్టు వెనుక బీజేపీ హస్తం లేదు. అరెస్టు చేసిన విధానంలో లోపాలు ఉన్నాయని బీజేపీ ఆనాడే చెప్పింది. అవినీతి జరిగిందా లేదా అన్నది కోర్టే తేల్చాలి' అని అన్నారు. చంద్రబాబు ఆయన భద్రత, చికిత్స బాధ్యత ఎవరిదో వారినే అడగాలని అన్నారు. తనను అమిత్ షా పిలిచారని లోకేశ్ చెబుతున్న విషయాన్ని ప్రస్తావించగా.. 'ఎవరు పిలిచారన్నది అప్రస్తుతం. లోకేశ్‌కి అమిత్ షా అపాయింట్‌మెంట్ ఇచ్చారు. చంద్రబాబు ఆరోగ్య స్థితి, కేసు, సెక్షన్లు, జడ్జిలు ఎవరో ఆరా తీశారు. బాబు అరెస్టులో బీజేపీ హస్తం ఉంటే వారు ఎలా కలుస్తారు?' అంటూ బదులిచ్చారు. ఎన్డీఏ, ఇండియా కూటములకు సమదూరమన్న లోకేశ్ వ్యాఖ్యలపై స్పందించనని చెప్పారు.

ఆరోపణలపై జగన్ సీబీఐ విచారణ కోరాలి

రాష్ట్రంలో మద్యం తయారీ, నాణ్యత, అమ్మకాలు, ఇసుక, మైనింగ్‌లో అక్రమాలు జరిగాయని, సీఎంజగన్ నిజాయితీని నిరూపించుకునేందుకు సీబీఐతో విచారణ చేయించుకోవాలని పురందేశ్వరి సవాల్ చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 20 మద్యం తయారీ సంస్థలలో 12 చంద్రబాబు కాలంలోనే అనుమతులు పొందాయని, అయితే 2019 తర్వాత మద్యం తయారీదారుల్ని బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతలు వాటిని లాక్కున్నారని ఆరోపించారు.

తగ్గింది పరువా.. బరువా!

- భువనేశ్వరి, లోకేశ్ చేసిన పనికి బాబు పరువుపోయింది
- బరువు తగ్గినా పెరగొచ్చు.. పోయిన పరువు రావటం కష్టం
- ఎమ్మెల్యే కైలే అనిల్, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్




సాక్షి, అమరావతి: రాజమండ్రి జైలులో చంద్రబాబు బరువు తగ్గారన్న నారా భువనేశ్వరి, కుమారుడు లోకేశ్ మాటలతో ఆయన పరువు మంటగలిసిందని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు తగ్గింది పరువా.. బరువా అనే విషయమై టీడీపీ శ్రేణుల్లో చర్చ మొదలైందన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం వద్ద వారు శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బరువు పెరిగితే తగ్గించుకోవచ్చని.. పరువుపోతే మాత్రం తిరిగి రాదన్న విషయం ఆయన కుటుంబ సభ్యులు తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. 75 ఏళ్ల వయసొచ్చినా చంద్రబాబు ఇంకా యువకుడిలా ఉన్నారని.. ఆయనకన్నా శక్తివంతుడు లేరని టీడీపీ చెప్పుకొచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడేమో చంద్రబాబు బరువు తగ్గారంటూ.. 75 ఏళ్ల వయసు పెద్దవాడు జైల్లో ఉండలేరని.. ఆస్పత్రికి తరలించాలనే అర్థం వచ్చేలా భువనేశ్వరి, లోకేశ్ బరువు తక్కువ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు తనకంటే మహానటుడని ఎన్టీఆర్ ఏనాడో చెప్పారని గుర్తు చేశారు. తల్లీకొడుకుల డ్రామాలు, మాటలు చూసి ప్రజలు చంద్రబాబుతోపాటు ఆయన కుటుంబం మొత్తం డ్రామా ఫ్యామిలీ అంటున్నారని విమర్శించారు.

ఎన్టీఆర్‌పై చెప్పులేసిన పాపం వెంటాడుతోంది

ఎన్టీఆర్‌పై చెప్పులు వేయించిన పాపం.. పదవి, డబ్బు లాక్కుని వెన్నుపోటు పొడిచిన పాపాలు శాపాలై నారా కుటుంబాన్ని వెంటాడుతున్నాయన్న వాస్తవాన్ని భువనేశ్వరి, లోకేశ్ ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిదని కైలే అనిల్‌కుమార్, మొండితోక అరుణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు జైలు నుంచి బయటకు రావాలని ఆ కుటుంబ సభ్యులకు లేదని.. ఆయనను బయటకు తెచ్చే ఆలోచన కూడా వారికి లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నెల రోజులకు పైగా జైలులో ఉంటే బెయిల్ ప్రయత్నాలు చేయకుండా.. ఆయన అరెస్ట్‌లో సాంకేతిక లోపాలున్నాయని చెబుతూ కేసు కొట్టేయాలని కోరుతున్నారన్నారు. స్కిల్‌స్కామ్‌తో పాటు, ఫైబర్ నెట్, అమరావతిలో అసైన్డ్ భూములు, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్పు కుంభకోణాల్లో చంద్రబాబు పాత్ర ఉందని టీడీపీ నేతలు, ఆయన కుటుంబ సభ్యులే నమ్ముతున్నారన్నారు. అందుకే.. సాంకేతిక కారణాలంటూ ఢిల్లీ నుంచి గల్లీ వరకు న్యాయవాదుల్ని పెట్టుకుని కుస్తీ పడుతున్నారని విమర్శించారు.

టీడీపీని పురందేశ్వరి నడుపుతున్నారు

పురందేశ్వరి ఓ వైపు బీజేపీని, మరోవైపు టీడీపీని నడుపుతున్నారని అనిల్‌కుమార్, అరుణ్‌కుమార్ ధ్వజమెత్తారు. పురందేశ్వరి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్నికల తర్వాత టీడీపీ దుకాణం బంద్ అవుతుందన్నారు. న్యాయానికి సంకెళ్లు అంటూ లోకేశ్ ఆందోళనకు పిలుపునిచ్చి కోర్టు తీర్పునే అవమానిస్తున్నారన్నారు. నారా కుటుంబ సభ్యులకు కోర్టే సంకెళ్లు వేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు.

ఇంత దిగజారుడు రాజకీయమా?

- చంద్రబాబు అరెస్టుపై ఆయన కుటుంబ సభ్యుల్లోనే బాధలేదు
- కేవలం రాజకీయ లబ్ధి కోసమే గిమ్మిక్కులు
- ఫేక్ కాల్ ప్రసారంపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం



సాక్షి ప్రతినిధి, విజయనగరం: స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్టు కావడంపై ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకుల ముఖాల్లో బాధకన్నా ఆనందమే ఎక్కువగా కనిపిస్తోందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చంద్రబాబును బెయిల్‌పై విడుదల చేయించడం కన్నా ఈ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడానికే అర్రులు చాస్తున్నారని ఎద్దేవా చేశారు. తనకు ఫేక్ కాల్ చేయించి, దానిని రికార్డు చేసి టీడీపీ అనుకూల చానెళ్లలో ప్రసారం చేయించడం ఇందుకు పరాకాష్ట అని బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంత దిగజారుడు రాజకీయం ఎప్పుడూ చూడలేదన్నారు. విజయనగరంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్కిల్ స్కామ్‌లో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి కాబట్టే చంద్రబాబుకు జ్యుడీషియల్ రిమాండ్‌ను కోర్టు విధించిందన్నారు. ఆ స్కామ్‌లో చంద్రబాబు పాత్ర ఉందా? లేదా? అనే విషయం చెప్పకుండా టీడీపీ నాయకులు రోజుకో మాట చెబుతున్నారని, పూటకో వేషం వేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ఆరోగ్యం బాగోలేదన్న నాటకాలు ఆపేసి, ఆయనను ఆస్పత్రిలో చేర్పించాలని కోరుతూ పిటిషన్ వేసుకోవాలని హితవుపలికారు. అందులో వాస్తవాలేమిటో విచారించి చంద్రబాబు జైలులోనే ఉండాలా, ఆస్పత్రిలో చేర్పించాలా... అనేది న్యాయస్థానమే చెబుతుందన్నారు. జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్య పరిస్థితిని బట్టి కోర్టు ఆదేశాలను అనుసరించి జైలు అధికారులే శ్రద్ధ తీసుకుంటారని చెప్పారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు, రాజకీయ లబ్ధి కోసం గిమ్మిక్కులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబును మించినవారు ఎవరూ లేరని, ఆ గిమ్మిక్కులతోనే ఇన్నాళ్లూ నెట్టుకొచ్చారని విమర్శించారు. ఇప్పటికే ప్రజామద్దతు కోల్పోయిన టీడీపీ ఇంకా డ్రామాలు, గిమ్మిక్కులు చేస్తే మరింతగా పాతాళంలోకి వెళుతుందని బొత్స అన్నారు.

స్కిల్ స్కామ్‌లో నిజాలు తెలియాలంటే
సీబీఐ విచారణ జరగాలి

అవినీతిలో చంద్రబాబు సీనియర్.. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్



రాజమహేంద్రవరం సిటీ: స్కిల్ స్కామ్‌లో సీబీఐ విచారణ జరిగితే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఆయన శనివారం రాజమహేంద్రవరంలో మీడియాతో మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కుంభకోణానికి సంబంధించిన కేసులో సీబీఐ విచారణ జరపాలంటూ తాను వేసిన కేసులో జడ్జి నోటీసులు జారీ చేశారని తెలిపారు. తాను కేసు వేసినందుకు టీడీపీ మాజీ మంత్రులు దుర్భాషలాడటం తగదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అంతర్జాతీయ కంపెనీ సీమెన్స్ కంపెనీ హస్తం ఉందన్నారు. కానీ.. ఆ కంపెనీ తమకేమీ సంబంధం లేదంటున్నారన్నారు. ప్రపంచంలోనే ఇది ప్రత్యేకమైన స్కామ్ అని పేర్కొన్నారు.

అవినీతి వ్యవహారాల్లో చంద్రబాబు సీనియర్.. చాలా జాగ్రత్తగా ఉంటారు

ఈ వ్యవహారాన్ని చంద్రబాబు అధికారంలో ఉండగానే జీఎస్టీ అధికారులు పట్టుకున్నారని ఉండవల్లి గుర్తు చేశారు. కేసు ఫైల్ అయిన వెంటనే చంద్రబాబు ఒక కమిటీ వేశారని.. అయితే ఏ విషయం బయట పడలేదన్నారు. తీరా ఈ వ్యవహారం వెలుగుచూశాక ఇప్పుడు ఫైల్స్ లేవనడం విడ్డూరంగా ఉందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో వాస్తవాలు బయటకు రావాలంటే సీబీఐకి అవకాశం ఇవ్వాలన్నారు. అవినీతి వ్యవహారాల్లో చంద్రబాబు సీనియర్ అని.. చాలా జాగ్రత్తగా ఉంటారని పేర్కొన్నారు. తన చేతికి మట్టి అంటకుండా చూసుకుంటాడన్నారు. రాజకీయాల్లో అవినీతికి పాల్పడితే దొరికిపోతామనే భయం లేకపోతే విచ్చలవిడి అయిపోతుందన్నారు. రాజకీయ అవినీతిని అడ్డుకోవాలంటే సీబీఐ లాంటి సంస్థల వల్లే సాధ్యమవుతుందన్నారు. ఏ నాయకుడైనా ఎన్నికల్లో సొంత ఆస్తుల్ని పంచరని.. ప్రజలకు ఇచ్చేదంతా అవినీతి సొమ్మే అని స్పష్టం చేశారు. చంద్రబాబు తరఫు న్యాయవాదులు బెయిల్ కోసం కాకుండా కేసు మొత్తం కొట్టేయమనడం విడ్డూరంగా ఉందన్నారు.

బెయిల్ పిటిషన్ వేయకపోవడం వల్లే జైలుకెళ్లారు

చంద్రబాబుకు న్యాయమూర్తి రిమాండ్ ఇవ్వగానే బెయిల్ పిటిషన్ వేయాలని.. అలా చేయక పోవడం వల్లే చంద్రబాబు సెంట్రల్ జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఉండవల్లి పేర్కొన్నారు. తాను వేసిన కేసులో 24 గంటలు గడవకుండానే 254 పేజీల డాక్యుమెంట్ వాట్సాప్‌లో వచ్చేసిందన్నారు. చంద్రబాబును జైలులో పెట్టాలనే కక్ష వైఎస్సార్‌సీపీ నాయకులకు ఉండదన్నారు. ఈ కేసులో సీబీఐ విచారణ జరిగితే చంద్రబాబుకు, జగన్‌కు మంచి జరుగుతుందన్నారు. సీబీఐ విచారణ పూర్తయితే కనీసం ఫైల్స్ ఎవరు మాయం చేశారో తెలుస్తుందన్నారు.

కడప ఎయిర్‌పోర్టు ఆధునీకరణ


రూ.224.05 కోట్లతో నూతన టెర్మినల్

- 16,145 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నూతన భవనం
- మూడు ఏరోబ్రిడ్జిల ఏర్పాటు
- రెండేళ్లలో అందుబాటులోకి!
- ఒకే సమయంలో 700 మంది రాకపోకలు సాగించే సామర్థ్యం
- టెండర్లు పిలిచిన ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ

సాక్షి, అమరావతి: కడప విమానాశ్రయాన్ని ఆధునికంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రయత్నాలు సత్ఫలితాలనిచ్చాయి. ఈ విమానాశ్రయం అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక ఎయిర్‌పోర్టుగా రూపాంతరం చెందనుంది. మూడు ఏరోబ్రిడ్జిలతో ఆధునిక టెర్మినల్ భవనంతోపాటు భారీ విమానాలు కూడా రాకపోకలు సాగించేలా రన్‌వేను విస్తరించనున్నారు. ఇందుకోసం ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఈ విమానాశ్రయం తాత్కాలిక భవనం ద్వారా సేవలందిస్తోంది. ఏరోబ్రిడ్జ్ వంటి సౌకర్యాలు లేవు. దీంతో ఈ విమానాశ్రయాన్ని రూ.224.05 కోట్లతో ఆధునీకరించడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ప్రణాళిక రూపొందించింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అత్యాధునిక హంగులతో 16,145 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇక్కడ నూతన టెర్మినల్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఇది రెండు సంవత్సరాలలో అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక రూపొందించారు. రూ.186.86 కోట్లు భవన నిర్మాణానికి, రూ.37.19 కోట్లు ఎయిర్‌పోర్టు నిర్వహణ కోసం వ్యయం చేయనున్నారు. ప్రస్తుతం ఒకేసారి కేవలం 40 మంది ప్రయాణికులు రావడానికి, 40 మంది వెళ్లడానికి మాత్రమే అవకాశం ఉంది. ఆధునీకరణ తర్వాత ఒకే సమయంలో గరిష్టంగా 350 మంది రావడానికి, 350 మంది వెళ్లడానికి అంటే.. ఒకేసారి 700 మంది ప్రయాణించేలా ఆధునీకరిస్తున్నట్లు కడప విమానాశ్రయ అధికారులు 'సాక్షి'కి వెల్లడించారు. మూడు విమానాలు ఒకేసారి నిలిపేలా అప్రాన్, మూడు ఏరోబ్రిడ్జిలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రన్‌వేను కూడా 2,515 మీటర్ల పొడవు 45 మీటర్ల వెడల్పుతో విస్తరించనున్నామని, దీని వల్ల భారీ విమానాలు కూడా రాకపోకలు సాగించే వెసులుబాటు లభిస్తుందని చెప్పారు. ఆధునీకరణ పనులకు ఏఏఐ ఇప్పటికే టెండర్లు పిలిచింది. బిడ్ల దాఖలుకు నవంబర్ 16 చివరి తేదీ కాగా, డిసెంబర్14న ఫైనాన్షియల్ బిడ్లను తెరిచి టెండర్లను ఖరారు చేస్తారు. బిడ్ దక్కించుకున్న సంస్థ రెండు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసి, నూతన టెర్మినల్ భవనాన్ని అందించాల్సి ఉంటుంది. 2022–23లో కడప విమానాశ్రయం నుంచి 70,126 మంది ప్రయాణించారు. కొత్త టెర్మినల్ వస్తే విమానాలతో పాటు ప్రయాణికుల సంఖ్యా పెరుగుతుందని అధికారులు తెలిపారు.

ఖైదీలకు ఏం ఇవ్వాలో నిర్ణయించేది కోర్టు

మంత్రి అంబటి రాంబాబు




సాక్షి, అమరావతి: ఖైదీలకు ఏం ఇవ్వాలో, ఏం ఇవ్వకూడదో నిర్ణయించేది న్యాయస్థానమని.. అక్కడ పిటిషన్ వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద రాజకీయ విమర్శలు చేయడం టీడీపీ నేతల దిగజారుడుతనమని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. చంద్రబాబుకు ఎటువంటి సదుపాయాలు కావాలన్నా కోర్టును ఆశ్రయించాలని ఆయన హితవుపలికారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'చంద్రబాబు ఆరోగ్యంపై టీడీపీ వాళ్లు నానా యాగీ చేస్తున్నారు. వారంతా ముందుగా జైళ్లకు సంబంధించిన నిబంధనలు తెలుసుకొని మాట్లాడాలి. టీడీపీకి కావాల్సినంత మంది లాయర్లున్నారు. వారికి జైలు మాన్యువల్ తెలుసు. కోర్టు ఏం చెబితే.. రాష్ట్ర ప్రభుత్వం అదే చేస్తుంది. టీడీపీ నేతలు దిగజారి రాజకీయ విమర్శలు చేయడం సరికాదు. స్కిల్ స్కామ్ కేసులో ముందు క్వాష్ పిటిషన్ వేశారు. అది కుదరలేదు. దానిమీద హైకోర్టుకు వెళ్లారు. అక్కడా కుదరలేదు. ఆ తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. చంద్రబాబు తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కత్తులు, కటార్లు పట్టుకోమన్నారు. ఆ తర్వాత విజయవాడ ఏసీబీ కోర్టులో ఏకంగా న్యాయవాదుల మీద దాడులు చేయించారు. ఇప్పుడేమో బాబు ప్రాణానికి ముప్పు ఉందంటూ పచ్చి అబద్ధాలతో డ్రామా మొదలుపెట్టారు' అని మంత్రి అంబటి మండిపడ్డారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం । 15 । అక్టోబర్ । 2023



దుర్గమ్మకు పట్టువస్త్రాలు

ఇంద్రకీలాద్రి: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని పోలీస్ శాఖ తరఫున సీపీ టి.కె.రాణా దంపతులు శనివారం దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 527.00 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 848.80 అడుగుల వద్ద ఉంది.



ప్రకృతి వ్యవసాయం మేలు

ఉంగుటూరు: ప్రకృతి వ్యవసాయం మేలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఆత్కూరు స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శనివారం రైతు నేస్తం పురస్కారాలు ప్రదానం చేశారు.

న్యూస్‌రీల్

నవరాత్రులకు దేవదాయ శాఖ మంత్రికి ఆహ్వానం



గుడ్లవల్లేరు(గుడివాడ): మండలంలోని వేమవరంలో వేంచేసిన శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఆదివారం నుంచి జరిగే దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలకు రాష్ట్ర దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణను ఆహ్వానించామని ఆలయ ఈఓ కానూరి సురేష్ తెలిపారు. మంత్రిని ఆయన కార్యాలయంలో శనివారం కలిసి ఆహ్వాన పత్రిక అందించినట్లు పేర్కొన్నారు. అమ్మవారి సన్నిధిలో ఆదివారం నుంచి 23వ తేదీ వరకూ దసరా నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ శేషం గోపి, ఈఓ సురేష్ తెలిపారు. అమ్మవారి దర్శనానికి విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అమ్మవారు నవ రాత్రులకు విశేష అలంకారాలతో భక్తులకు దర్శనమిస్తారని పేర్కొన్నారు.

దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ఎన్టీఆర్ జిల్లాలో దసరా సెలవుల నేపథ్యంలో ప్రైవేట్ లేదా ప్రభుత్వ విద్యా సంస్థలు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఈఓ సి.వి.రేణుక హెచ్చరించారు. విద్యాశాఖ ఈ నెల 24వ తేదీ వరకూ సెలవులను ప్రకటించిందని పేర్కొన్నారు. 25వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయని తెలిపారు. అప్పటి వరకూ ఏ విద్యాసంస్థా తరగతులు నిర్వహించకూడదని స్పష్టంచేశారు. ఈ ఆదేశాలను ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు ఇతర అధికారులందరూ పర్యవేక్షించాలని ఆదేశించారు.

బెంగాల్ జట్టుపై ఢిల్లీ విజయం



మంగళగిరి: స్థానిక నవులూరు ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన వినూ మన్కడ్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో బెంగాల్ జట్టుపై ఢిల్లీ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బెంగాల్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 244 పరుగులు సాధించింది. జట్టు బ్యాట్స్‌మెన్ అంకుష్ సర్ 6 సిక్స్‌లు, 6 ఫోర్లతో 29 బంతులలో 73 పరుగులతో నాటౌట్‌గా నిలవగా ఢిల్లీ జట్టు బౌలర్ యువగుప్తా 8 ఓవర్లలో 43 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. అనంతరం 245 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ జట్టు 48 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 246 పరుగులతో విజయం సాధించింది.

నేడు మాధవపెద్ది మూర్తికి పురస్కార ప్రదానం

తెనాలి: 'మాధవపెద్ది' అనగానే సంగీతం, గానం, నాటకం గుర్తుకొస్తాయి. సినీ నేపథ్య గాయకుడిగా ఒకతరం ప్రేక్షకులకు సుపరిచితుడైన మాధవపెద్ది సత్యం, రంగ స్థలంపై అపర దుర్యోధనుడు మాధవపెద్ది వెంకట్రామయ్య, సినీ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్... ఇలా చెప్పుకుంటూపోతే ఎందరో కళాకారులు. సంగీతం, గాత్రం, రంగస్థలం, నృత్యం మాధవపెద్ది వంశీకులకు ఏదొక కళారూప వారసత్వం. ఆ కోవకు చెందినవారే అంతర్జాతీయ నృత్యకళాకారుడు మాధవపెద్ది మూర్తి. ఆయన మాధవపెద్ది సత్యం ఏకైక కుమారుడు. కృష్ణాజిల్లా కూచిపూడిలో ఆదివారం జరగనున్న నాలుగో ప్రపంచ కూచిపూడి నాట్యదినోత్సవం-23 వేడుకల్లో మూర్తి మంత్రులు ఆర్.కె.రోజా, జోగి రమేష్ చేతుల మీదుగా పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చిన సత్యం జీవిత సాఫల్య పురస్కారం- 2022 స్వీకరించనున్నారు.

ఇలపై ఇంద్ర వైభవం

శ్రీ దేవీ శరన్నవరాత్రులకు సర్వం సిద్ధం

- ఇంద్రకీలాద్రిపై పూర్తయిన ఏర్పాట్లు
- తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం
- ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయ శాఖ మంత్రి సత్యనారాయణ
- నేడు బాలాత్రిపురసుందరీదేవిగా కనకదుర్గమ్మ దర్శనం



దేదీప్యమానం: విద్యుత్ దీపాల వెలుగులో కనకదుర్గమ్మ ఆలయ రాజగోపురం



విద్యుత్ దీపాలతో కనకదుర్గమ్మ కటౌట్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో ఇంద్రకీలాద్రి సరికొత్తగా కాంతులీనుతోంది. వివిధ రకాల పుష్ప, పత్రాలతో దుర్గమ్మ కొండ ముస్తాబైంది. ఇంద్ర వైభవం ఇలకు దిగివచ్చిన చందాన కనువిందు చేస్తోంది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల సన్నిధిలో శ్రీ దేవీ శరన్న వరాత్రి (దసరా) ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. అంగరంగ వైభవంగా జరిగే ఈ ఉత్సవాల తొలి రోజు శ్రీ బాలాత్రిపురసుందరీదేవిగా కనకదుర్గమ్మ భక్తులకు దర్శనమివ్వనున్నారు.

ఏర్పాట్ల పర్యవేక్షణ

రాష్ట్రంలోని అతి పెద్ద ఆలయాల్లో రెండో స్థానంలో దుర్గగుడిలో నిర్వహించే ఉత్సవాల్లో దసరా ఉత్సవాలు మొదటి స్థానంలో ఉన్నాయి. ఈ ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. తొలి రోజు ఆదివారం కావడం, అమ్మవారి దర్శనం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు విశేష సంఖ్యలో ఇంద్రకీలాద్రికి తరలివస్తారని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉత్సవ ఏర్పాట్లను దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం పర్యవేక్షించారు.

ఉదయం 9 గంటలకు అమ్మ దర్శనం

ఆదివారం తెల్లవారుజామున అమ్మ వారికి స్నపనాభిషేకం, అలంకరణ, నిత్య పూజలు చేసిన అనంతరం ఉదయం తొమ్మిది గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు అమ్మవారి ప్రధాన ఆలయం నుంచి అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా మహా మండపం ఆరో అంతస్తుకు తోడ్కొని వస్తారు. అక్కడ అమ్మవారిని ప్రతిష్టించిన తర్వాత పూజలు చేస్తారు. అనంతరం ప్రత్యేక కుంకుమార్చన ప్రారంభమవుతుంది. మహా మండపం ఆరో అంతస్తులోనే ఉత్సవమూర్తికి ప్రత్యేక ఆర్జిత సేవలు జరుగుతాయి. ఉత్సవాల్లో నిత్యం సాయంత్రం ఆరు గంటలకు జరిగే మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగే నగరోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

వినాయకుడి గుడి నుంచి క్యూలైన్లు

వినాయకుడి గుడి నుంచి ప్రారంభమయ్యే క్యూలైన్ ద్వారానే అమ్మవారిని భక్తులు దర్శించుకోవాల్సి ఉంటుంది. సర్వ దర్శనానికి రెండు క్యూలైన్లు, రూ.100, రూ.300, రూ.500 టికెటు క్యూలైన్ల అందుబాటులో ఉన్నాయి. దర్శనం టికెట్లను దేవస్థానం ఆన్‌లైన్‌తో పాటు ఆలయ పరిసరాల్లోని ఐదు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు విక్రయించనుంది. అమ్మవారి దర్శనం అనంతరం మల్లేశ్వర స్వామి ఆలయం మెట్ల మార్గం ద్వారా భక్తులు కొండ దిగువకు చేరుకోవాలి. మహా మండపం ఎదుట దేవస్థానం ఏర్పాటు చేసిన ఉచిత అన్న ప్రసాదాన్ని స్వీకరించిన అనంతరం కనకదుర్గ నగర్‌లో దేవస్థానం ఏర్పాటు చేసిన లడ్డూ కౌంటర్లలో ప్రసాదాలను కొనుగోలు చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.

అందుబాటులో 3 లక్షల లడ్డూలు

అమ్మవారి దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం దేవస్థానం 20 లక్షల లడ్డూలను తయారు చేయిస్తోంది. ఆదివారం నాటికి మూడు లక్షల లడ్డూలు సిద్ధమయ్యాయి. భక్తుల రద్దీకి అనుగుణంగా వారికి అవసరమైనన్ని లడ్డూలను అందించేలా దేవస్థానం ఏర్పాట్లు చేసింది. లడ్డూ విక్రయం కోసం కనకదుర్గ నగర్‌లో పది కౌంటర్లను ఏర్పాటు చేశారు.

ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు

పొడి వాతావరణం, పెరుగుతున్న ఎండల నేపథ్యంలో భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా ఆలయ ప్రాంగణంలో కూలర్లు, ఏసీలను ఏర్పాటు చేశారు. అమ్మవారి ఆలయంలోని చిన్న గాలి గోపురం నుంచి నాలుగు క్యూలైన్‌లో కూలర్లతో పాటు ఏసీలను దేవస్థానం ఏర్పాటు చేసింది. క్యూలైన్‌లో అడుగడుగునా మంచినీరు అందించేలా సిబ్బందిని నియమించారు.

ఇంద్రకీలాద్రిపై నేడు

- తెల్లవారుజాము నాలుగు గంటలకు అమ్మవారికి స్నపనాభిషేకం
- అనంతరం అలంకరణ, నిత్య పూజ
- ఉదయం తొమ్మిది గంటలకు అమ్మవారి దర్శనానికి భక్తులకు అనుమతి
- ఉదయం పది గంటలకు ప్రత్యేక కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, చండీహోమం
- సాయంత్రం ఆరు గంటలకు మహా మండపం నుంచి ఆది దంపతుల నగరోత్సవ సేవ
- సాయంత్రం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకు అమ్మవారికి మహానివేదన పంచహారతుల సేవ, చతుర్వేద స్వస్తి
- రాత్రి 11 గంటల వరకు అమ్మవారి దర్శనం

విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక వాహనాలు

శ్రీ దేవీ శరన్నవరాత్రుల సమయంలో దుర్గమ్మ దర్శనానికి విచ్చేసే విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులకు వీఎంసీ కార్యాలయం, భవానీఘాట్ నుంచి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసినట్లు విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్ తెలిపారు. ఆదివారం నుంచి ఈ నెల 23వ తేదీ వరకు జరిగే దసరా ఉత్సవాల్లో అమ్మవారి దర్శనానికి విచ్చేసే వారి కోసం ఈ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల నుంచి వాహనాల్లో కొండపైకి తీసుకెళ్లడంతో పాటు దర్శనం పూర్తయిన తర్వాత తిరిగి కొండ దిగువకు తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. ప్రత్యేక బస్సుల్లో కొండపైకి తీసుకెళ్లిన అనంతరం ట్రై సైకిల్స్, వలంటీర్ల ద్వారా వారికి సేవలు అందిస్తామని తెలిపారు.



సిద్ధమైన క్యూలైన్లు



ఆకట్టుకుంటున్న దసరా ఉత్సవాల స్వాగత ద్వారం

వ్యవసాయానికి ప్రభుత్వ ప్రాధాన్యం

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కాకాణి, పక్కన అవినాష్ తదితరులు

ఆటోనగర్(విజయవాడతూర్పు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో సంస్కరణలు తెచ్చామని, పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడమే ధ్యేయమని వెల్లడించారు. చిన్న, సన్నకారు రైతులు పండించిన కూరగాయలను విక్రయించేందుకు వీలుగా రైతుబజారులను నిర్మిస్తున్నామని తెలిపారు. విజయవాడ 11వ డివిజన్‌లోని ఏపీఐఐసీ కాలనీలో నిర్మించిన రైతు బజారును శని వారం వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌తో కలిసి మంత్రి కాకాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటికే 106 రైతు బజార్లు ఉన్నాయని, ఏపీఐఐసీ కాలనీలో ఏర్పాటు చేసింది 107వది అని చెప్పారు. త్వరలో మరో 45 రైతు బజార్లను ప్రారంభించనున్నామని ప్రకటించారు. కొద్ది నెలల క్రితం టమాటా కిలో ధర రూ.134 వరకు పలికిందని, వినియోగదారులు ఇబ్బంది పడకుండా కిలో రూ.50 చొప్పున రైతు బజారుల్లో పంపిణీ చేశామని గుర్తుచేశారు.

చంద్రబాబు అరెస్టుపై రాద్ధాంతం

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు రాజమండ్రి జైలులో క్షేమంగానే ఉన్నారని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని మంత్రి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుపై కంగారు పడనవసరం లేదని, జైలు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారని స్పష్టం చేశారు. కావాలనే చంద్రబాబు కుటుంబ సభ్యులు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఏపీ మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే, సీఈఓ నందకిషోర్, జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కాలువలో ఇద్దరు చిన్నారుల గల్లంతు

- ఒకరి మృతదేహం లభ్యం
- మరొకరి కోసం గాలింపు
- ప్రాణం తీసిన ఈత సరదా



చిన్నారులు గల్లంతైన కాలువ



సిద్ధార్థ మృతదేహం



భరత్(ఫైల్)

అవనిగడ్డ: పంట కాలువలో సరదాగా ఈతకు దిగిన ఇద్దరు విద్యార్థులు గల్లంతైన ఘటన అవనిగడ్డలో శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని సింహాద్రి కాలనీకి చెందిన ఆవుల సిద్ధార్థ (12), వల్లముల భరత్ (బాలయ్య)(14) మరో ఇద్దరు స్నేహితులతో కలిసి సీతాయిలంక అంబేడ్కర్ విగ్రహం ఎదురుగా పంట కాలువలో సరదాగా ఈతకు దిగారు. కాలువలో నీటి ఉధృతికి సిద్ధార్థ, భరత్ కొట్టుకుపోయారు. వారిని గమనించిన మరో ఇద్దరు విద్యార్థులు కాపాడండి అంటూ కేకలు వేశారు. ఆ కేకలు విని కొంతమంది కాలనీ యువకులు పరుగు పరుగున వచ్చి పంటకాలువలో దిగి గల్లంతైన ఇద్దరి కోసం గాలించారు. ఘటన జరిగిన కొద్దిసేపటి తరువాత సిద్ధార్థ మృతదేహం కనబడింది. భరత్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సిద్ధార్థ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. భరత్ భట్టిప్రోలులో వసతి గృహంలో ఉంటూ ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. సరదాగా ఈతకు వెళ్లిన సిద్ధార్థ మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు వెళ్లి సిద్ధార్థ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

విద్యుత్ షాక్‌తో కార్మికుడు మృతి

పెనమలూరు: విద్యుత్ షాక్‌తో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడు మృతి చెందిన ఘటనపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. కలవపాములకు చెందిన రాజశేఖర్ (38) ప్రైవేటు విద్యుత్ పనులు చేస్తాడు. అతను ఈ నెల 12న పోరంకిలో విద్యుత్ లైన్ల పనులు చేస్తున్నప్పుడు పొరపాటున తలపై ఉన్న 11కేవీ విద్యుత్ తీగ తగిలింది. విద్యుత్ షాక్‌తో కిందపడిన అతన్ని పోరంకిలో ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యానికి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ రాజశేఖర్ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందగా పోలీసులు కేసు నమోదు చేశారు.





దసరాకు పటిష్ట పోలీసు బందోబస్తు

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): దసరా ఉత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ టీకే రాణా చెప్పారు. భక్తుల భద్రతకు ఆరు వేల మందికి పైగా పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. దసరా బందోబస్తుకు వివిధ జిల్లాల నుంచి విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీసు సిబ్బంది, అధికారులకు శనివారం నగరంలోని లయోల ఆడిటోరియం గ్రౌండ్స్‌లో సమావేశం నిర్వహించారు. విధులపై దిశానిర్దేశం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో నగరానికి వస్తారన్నారు. మూడు షిఫ్టుల్లో పోలీసులు బందోబస్తు చేస్తారని తెలిపారు. సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో డీసీపీ విశాల్ గున్ని, ఏఐజీ ఎం. రవీంద్రబాబు, డీసీపీ అజిత వెజెండ్ల, సీఎస్‌డబ్ల్యూ డీసీపీ ఉదయరాణి, డీసీపీ మోకా సత్తిబాబు, క్రైం ఏడీసీపీ పి.వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.


పోలీసు సిబ్బందికి సూచనలు చేస్తున్న సీపీ టీకే రాణా

కారు పల్టీ.. మహిళ మృతి

నందిగామ: అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో మహిళ మృతి చెందగా మరో నలుగురు గాయపడిన ఘటన శనివారం నందిగామ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన ఐదుగురు కుటుంబ సభ్యులు కారులో రాజమండ్రికి వెళుతున్నారు. 65వ నంబర్ జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారు నందిగామ పట్టణ శివారు అనాసాగరం సమీపంలోకి రాగానే రహదారి పక్కనే ఉన్న మైలురాయిను అతివేగంగా ఢీకొని పల్టీ కొట్టింది. ప్రమాదంలో ఆదుర్తి పద్మావతి (45) ఘటనా స్థలంలోనే మరణించారు. మరో నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో 108లో నందిగామ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పండు దొర తెలిపారు.

మెరుగు పెడతామంటూ టోకరా

- ఐదు కాసుల బంగారు గొలుసు అపహరణ
- కురుమద్దాలిలో ఘటన

పామర్రు: బంగారు నగలకు మెరుగు పెడతామంటూ టోకరా వేస్తున్నారు. ఇలాంటి ఘటన పామర్రు మండలం కురుమద్దాలిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కురుమద్దాలిలో ఇద్దరు యువకులు ఇత్తడి, వెండి, బంగారు వస్తువులకు మెరుగు పెడతామంటూ ఇటీవల గ్రామంలో తిరుగుతున్నారు. ఏడు పదుల వయస్సు దాటిన గుళ్లపల్లి సాంబశివరావు ఆయన భార్య ఇద్దరూ గ్రామంలోని ఓ ఇంట్లో నివసిస్తున్నారు. ఆ ఇంట్లో ఇద్దరు వృద్ధులే ఉన్నారని మెరుగు పెట్టే యువకులు గమనించారు. వీరుంటున్న ఇంటికి ఆ యువకులు మెరుగుపెడతామంటూ వచ్చారు. వెండి, రాగి ఆభరణాలకు ఇంటి వద్దే మీ కళ్ల ముందే మెరుగు పెడతామని చార్జీలు కూడా పెద్దగా ఇవ్వనవసరం లేదని నమ్మ బలికారు. దీంతో ఆ వృద్ధులు తమ ఇంట్లో ఉన్న వెండి, రాగి వస్తువులను వారికి ఇచ్చారు. ఇంటి వరండాలో వారిద్దరి ముందు మెరుగులు పెట్టి తిరిగి ఇచ్చేశారు. దీంతో ఆ వృద్ధులకు నమ్మకం కుదిరింది. బంగారు ఆభరణాలను కూడా తీసుకొస్తే వాటికి మెరుగు పెట్టి ఇస్తామన్నారు. తమ ఇంట్లో ఉన్న ఐదు కాసుల బంగారు ఆభరణాన్ని తీసుకొచ్చి ఆ యువకులకు ఇచ్చారు. ఇంతలో వారు కుక్కర్, పొయ్యి తీసుకురావాలని చెప్పారు. ఆ వృద్ధులిద్దరూ వెళ్లి కుక్కర్, పొయ్యిని వరండాలోకి తీసుకొచ్చారు. ఆ యువకులు కుక్కర్‌లో బంగారు ఆభరణం ఉంచి పొయ్యి వెలిగించి దానిలో నీళ్లు పోసి పెట్టారు. ఐదు నిముషాల తర్వాత కొద్దిగా పసుపు తీసుకురావాలని చెప్పడంతో వృద్ధులిద్దరూ ఇంట్లోకి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన యువకులు కుక్కర్‌లోని బంగారు ఆభరణాన్ని తమ బ్యాగ్‌లో వేసుకున్నారు. వృద్ధులు పసుపు తీసుకురాగా ఆ కుక్కర్‌లో కొద్దిగా వేశారు. పది నిముషాల తర్వాత కుక్కర్ తెరిచి బంగారు ఆభరణాన్ని తీసుకోవాలని చెప్పి అక్కడి నుంచి ఉడాయించారు. తర్వాత కుక్కర్ తెరిచి చూడగా అందులో బంగారు ఆభరణం కనిపించలేదు. దీంతో బాధితులు పామర్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

పటమట(విజయవాడతూర్పు): పాఠశాలకు ఆలస్యంగా వస్తోందని ప్రధానోపాధ్యాయుడు తరగతి గది బయట నిలబెట్టడంతో మనస్తాపం చెందిన విద్యార్థిని ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పటమట సెంటర్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో స్థానిక విద్యార్థిని(14) పదో తరగతి చదువుతోంది. రోజూ ఆలస్యంగా వస్తోందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు.. బాలికను శనివారం క్లాస్‌లోకి అనుమతించకుండా ఎండలో బయట నిలబెట్టారు. దీంతో మనస్తాపం చెందిన విద్యార్థిని ఇంటికెళ్లి ఫినాయిల్ తాగింది. దీన్ని గమనించిన తల్లిదండ్రులు వెంటనే బాలికను ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. బాలికపై తీసుకున్న చర్య సరికాదని ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళన చేశారు. స్థానికులు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పటమట పోలీసులు బాలిక ఆరోగ్యంపై ఆరా తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.







రోడ్డు ప్రమాదంలో మాజీ సైనిక ఉద్యోగి మృతి

పాయకాపురం(విజయవాడరూరల్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సైనిక ఉద్యోగి చోడే భాస్కరావు(39) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భాస్కరరావు సైనిక ఉద్యోగిగా 16 సంవత్సరాలు పని చేసి రిటైర్డు అయ్యాడు. ఆయన ప్రస్తుతం ఎన్టీటీపీఎస్‌లో కాంట్రాక్టు పద్ధతిపై డ్రైవరుగా చేస్తున్నాడు. ఈ నెల 13వ తేదీ రాత్రి ద్విచక్ర వాహనంపై నున్న వైపు నుంచి విజయవాడకు ఫ్లై ఓవర్ మీదగా వెళ్తున్నాడు. మంగళాపురం గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న టాటా మేజిక్ వాహనం.. ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో భాస్కరరావు తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న బాధితుడి బావమరిది అమలకంటి రామ్‌లక్ష్మణకుమార్.. భాస్కరావును ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు డాక్టర్ చెప్పారు. రామ్ లక్ష్మణకుమార్ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

సమీకృత రైతు సమాచార కేంద్రం (ICC), గన్నవరం, కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ ... 2021. ... R.B.K. యూ ట్యూబ్ ఛానల్‌కు కావలసిన ఎలక్ట్రానిక్ పరికరాల సరఫరాకు ఆసక్తి గల సరఫరా దారుల నుండి సీల్డ్ కొటేషన్లను ICC నోడల్ ఆఫీసర్ ఆహ్వానిస్తున్నారు. పూర్తి వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబరును సంప్రదించగలరు.
ఫోన్ : 83310 56153





సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

- శ్రీనివాస టీచర్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
- Join M.Com, MA English, MA Social work, PLNM Degree College. Opp: ANU. Ladies with 60% / Above 80% get Free Discount. 9177408565 / 9642656449
- Spot Adm: B.Com, B.A, B.B.A PLNM Degree College. Opp: Acharya Nagarjuna University Ladies with 60%/Above 80% Get Free Discount. 9177408565 / 9642656449

DISTANCE EDUCATION

- Prabhas College (1994) VJA : (Dist/ Online):MBA, MCA, BCA, BBA,BA, B.Com, B.Sc., MA, M.Com, M.Sc., B/M.Lis, B.Ed. (R) ✆ 0866-2532525/1306, 94418 02525

HOME TUITIONS

- ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్: LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావలెన్నా సంప్ర॥ VJA. ✆ 92900 05677, 74165 35749

SPOKEN HINDI & ENGLISH

- Learn Online / Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all ages. Free Demo. Cont : ✆ 98495 42456

REAL ESTATE

- శ్రీ గురుదత్త రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ: ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్స్ అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్ర॥ Opp: నారాయణ కాలేజ్, భవానీపురం, VJA-12. ✆ 99519 75441
- గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో ఆ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388

FLAT FOR SALE

- Kunchanpally, Jayaberi The Capital : Fully furnished 3 BHK (2450 S.ft) Flat. 11th Floor. Ready to Occupy. No Brokers. ✆ 99898 54547, 93929 31977
- VJA మొగల్రాజపురం, మెట్రో ప్రక్కన, మై హోమ్ అపార్ట్‌మెంట్‌లో 2 BHK తూర్పు ఫేసింగ్‌తో (అన్ డివైడెడ్ షేర్ 52 చ॥గ॥) అమ్మకం ✆ 85229 64496, 98856 36666
- అయోధ్యనగర్ మెయిన్‌రోడ్డు, శివ కామేశ్వరి గుడి దగ్గర, సూర్యబాల అపార్ట్‌మెంట్ నందు 2 B/R ఫ్లాట్ గ్రౌండ్‌ఫ్లోర్, కస్టఫేస్ గలది అమ్మకము. Ph: 99591 65549, 85002 78281
- సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ ఏరియా 1431 చ.అ.) 4th ఫ్లోర్, 2 ఫ్లాట్స్ E/F, W/F అమ్మకం. ✆ 98492 42413
- విజయవాడ న్యూ రాజరాజేశ్వరిపేట రైల్వే ఎంప్లాయీస్ కాలనీలోని రమ్య రెసిడెన్సీ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు ✆ 92464 72213, 94404 42526
- కానూరు, మహదేవపురం కాలనీ వద్ద ఫుల్లీ ఫర్నిష్డ్ 2 B/R ఫ్లాట్స్, కార్ పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలవు ✆ 81211 51014
- విజయవాడ సిటీలో 3 BHK ఫ్లాట్ కొత్త కన్‌స్ట్రక్షన్ రేటు తగ్గించి ఇవ్వబడును. కస్టమర్లు మాత్రమే కాల్ చేయండి. ✆ 93470 98897
- Kanuru Varalakshmipuram, Road No-2, E/F, 3 BHK (2070 S.Ft.) Floor/ 1 Flat, 5th Floor, Venkata Sai's Ambient Home, Direct buyers: ✆ 99488 74366
- పోరంకి ప్రభునగర్‌లో 3 BHK తూర్పుఫేస్ (1940 S.Ft) ఫ్లాట్స్ 1st & 2nd ఫ్లోర్స్‌లలో కార్‌పార్కింగ్‌తో అమ్మకంనకు కలవు. రేటు 75 లక్షలు. సంప్ర. ✆ 93915 26540
- యనమలకుదురు, శివాలయం దగ్గర, మండపం సెంటర్ 3 BHK CRDA అప్రూవల్ Total ఏరియా 1560 ఫుల్ ఫర్నిచర్ విత్ కార్ పార్కింగ్ ✆ 96663 81666 లిఫ్ట్ సౌకర్యం కలదు.
- విజయవాడ మహానాడు రోడ్డు G స్క్వేర్ హోటల్ దగ్గర శ్రీకర హోమ్స్ ఫ్లాట్ నెంబర్ S-1, 2 BHK ఫ్లాట్ అమ్మకంనకు కలదు. Price - 45 Lacks only ✆ 94903 79721, 99895 55553
- విజయవాడ, కానూరు బందర్ రోడ్డుకు అతి సమీపంలో, మన కళ్యాణ మండపం దగ్గర, ప్రీమియం 3 BHK (2400 Sft) ఫ్లాట్స్ అమ్మకం. ఫుల్లీ వెంటిలేషన్, 1 ఫ్లాట్ / ఫ్లోర్, కారిడార్ 80 ఫీట్ మహదేవపురం రోడ్డు. ఫోన్: 72072 60856
- VJA సిటీ : రామవరప్పాడు ఫ్లై ఓవర్ అప్రూవ్డ్ లే అవుట్ LP No : 7/2023 గేటెడ్ కమ్యూనిటీలో 60/40 B.T.రోడ్, చిల్డ్రన్స్‌పార్క్, UG డ్రైనేజ్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ : ఫంక్షన్‌హాల్, ID గేట్స్, విల్లాస్ - లిఫ్ట్ సౌకర్యం & ఓపెన్ ప్లాట్స్ కలవు. బ్యాంక్‌లోన్ చ॥గ॥ 20,000/- వద్దును. ఫోన్ : 77993 36777
- 3 BHK Flats at 3 Roads Merging Poing, For Sale at Madhurawada, Visakhapatnam. East & West Facing, Ready to Occupy. Ph : 81213 89579
- మల్లంపేట్ గ్రా॥ దుండిగల్ మం॥ మేడ్చల్ - మల్కాజ్‌గిరి జి॥ 2380 చ.అ. విస్తీర్ణం, 66.62 చ.గ. అవిభాజ్య అనిర్దేశ్య స్థల వాటాతో 3 BHK ఫ్లాట్ - ప్రభుత్వ రంగ బ్యాంక్ ద్వారా వేలం. సం. Ph: 9246273514 & 9440201771
- "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003

HOUSE FOR SALE

- విజయవాడ సిటీ, ముత్యాలంపాడు శ్రీనగర్ కాలనీ ఏరియా టీచర్స్ కాలనీ 3వ లైను G+1+1+ పెంట్‌హౌస్ RCC బిల్డింగ్ 240 చ॥గ॥ తూర్పు 33 అ॥ రోడ్డు. చ॥గ॥ రూ. 80,000/- ✆ 84668 99499, 95576 24726
- నిడమానూరు, బెస్ట్‌ప్రైస్ ఎదురు రోడ్డు, రామానగర్‌లో 100 గజాల్లో నూతనంగా నిర్మించిన 2 BHK ఇండివిడ్యువల్ హౌస్ తూర్పు ఫేస్‌తో అమ్మకము. ✆ 98669 35667, 93929 47777

LAND FOR SALE

- విశాఖలో పరవాడ దీపాంజలి నగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 20 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983
- బాపట్ల జిల్లా, కొరిశపాడు (మం), మైవాలరావూరు గ్రామంలో గల 19 ఎకరాల వ్యవసాయ భూమి (Agri-Land) అమ్మబడును. సం॥ ✆ 99891 57441, 99088 62323

PLOT FOR SALE

- విజయవాడ, గుణదల, బుడమేరు కట్ట, దేవీనగర్ రోడ్, నూజివీడు హైవే రోడ్డులో రామవరప్పాడు రైల్వే స్టేషన్‌కు దగ్గరగా అన్ని వసతులు కలిగిన 316 చ.అ. స్థలం అమ్మకము. రేటు చ.అ. 32,000/- నో బ్రోకర్స్. ✆ 80506 99781, 91644 58824
- గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953
- విజయవాడ రామవరప్పాడు రింగ్ దగ్గరలో, కంకిపాడులో అద్భుతమైన అప్రూవ్ ప్రాజెక్ట్‌లలో విల్లాలు & విల్లా ప్లాట్లు కొరకు సంప్ర : 92939 51718
- పామర్రు, రెసిడెన్షియల్ ఏరియా నందు 4.75 సెంట్లు పడమర ఫేస్ స్థలము మరియు 3.0 సెంట్లు తూర్పు ఫేస్ స్థలము అమ్మబడును. Ph: 9000392882
- ఇంద్రివనం @ అద్దంకి. దసరా Spl ఆఫర్ రిజిస్ట్రేషన్ చార్జెస్ ఫ్రీ. 22 సెంట్స్ ఆవకాడ వ్యవసాయ భూమి 90 మొక్కలతో డ్రిప్ ఇరిగేషన్ సదుపాయంతో ధర కేవలం రూ. 7 లక్షలు మాత్రమే. ఫోన్ : 99512 74266
- హైదరాబాద్ నుండి వరంగల్, విజయవాడ, బెంగళూరు, కరీంనగర్ హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఅవుట్‌లో ఓపెన్ ప్లాట్స్ కలవు @bank లోన్. Ph: 9704449977

WANTED

- భూమి కావలెను. : విజయవాడ సిటీలో & చుట్టు ప్రక్కల ప్రాంతాలలో (పోరంకి, పెనమలూరు, కానూరు, నిడమానూరు, యనమలకుదురు) 20 సెంట్లు నుండి భూమి డెవలప్‌మెంట్‌కు కావలెను ✆ 90302 74488

SHOP FOR SALE

- VJA, గాంధీనగర్ ఐలాపురం హోటల్ దగ్గర మెయిన్‌రోడ్ ఫేస్, 200 sq.ft షాపులు-3, 927 sq.ft షాపు-1 మంచి అద్దె వచ్చు కమర్షియల్ షాపులు అమ్మబడును. ✆ 86606 77987

BUILDING & CONSTRUCTION

- గోశాలలో ప్రముఖ వెంచర్స్ నందు హౌస్‌లు & విల్లాలు నిర్మించి ఇవ్వబడును. కంకిపాడు ప్రాంతంలో, గోశాల, పెనమలూరు వెంచర్స్ నందు ప్లాట్స్ కొన లేదా అమ్మదలచిన ✆ 93962 09989

TO-LET

- అప్లైటిబిలమైన గాలి, వెలుతురు అన్ని సదుపాయాలతో కూడిన ఇండివిద్యువల్ బిల్డింగ్, కార్ పార్కింగ్‌తో పామర్రు, RTC బస్టాండ్ వెనుకవైపు అద్దెకు కలదు ✆ 92488 69510
- ఆటోనగర్ గేటు దగ్గర మెయిన్ రోడ్‌కి అతి దగ్గరలో 2 B/R (2వ ఫ్లోర్) బ్యాచులర్ ఉద్యోగస్తులకు / కార్పొరేట్ గెస్ట్ హౌస్‌లకు అద్దెకు. కార్ పార్కింగ్ లేదు. ✆ 80081 45655
- విజయవాడ, ఇన్నర్ రింగ్‌రోడ్, ఇండియన్ పెట్రోల్ బంక్ ప్రక్కన, కొనకళ్ళ స్టీల్ షాపు దగ్గర CMR వేణుగానం అపార్ట్‌మెంట్‌లో గ్రౌండ్ ఫ్లోర్ నందు 2 BHK ఫ్లాట్ అద్దెకు కలదు. ✆ : 94415 62440
- బందరు రోడ్ , గోపాలరెడ్డి రోడ్డు మధ్యలో VJA మనోరమ హోటల్ ఎదురుగా షుమారు 800 చ॥అ॥ విస్తీర్ణం గల 1st Floor ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9704724264

TO-LET COMMERCIAL

- విజయవాడ, భవానీపురం, ఐరన్ యార్డ్‌లో 280 చ॥గ॥ల తూర్పు ఫేస్ షాపు / షెడ్‌కు అద్దెకు ఇవ్వబడును. ✆ 86600 38025, 94805 58474
- విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, నున్న మెయిన్ రోడ్డు, బ్రహ్మం గారి గుడి దగ్గరలో లింక్‌రోడ్డులో 3rd బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్ 1000 S.ft గోడౌన్స్, ఆఫీసులకు అద్దెకు: 9248472127/ 9705460588
- 15'x22' అడుగుల కొట్టు (షాపు)/ గోడౌన్/ ఆఫీస్ కొరకు మొదటి అంతస్తులో కలదు. S.V.S. Complex, పొట్టి స్వామి వీధి, ఐరన్ సెంటర్, విజయవాడ, సెం. 9959711549

SERVICES

- కుటుంబ, వ్యాపారం, స్థిరాస్తి ఇతర సమస్యలపై సలహాలు, సూచనలకు సంప్రదించండి ✆ +91 98498 16220

BUSINESS OFFER

- My City కంపెనీ ద్వారా వ్యాపార అవకాశం. మోర్, బిగ్ బాస్కెట్‌లలో నిత్యవసర వస్తువులు కొనండి కొనిపించండి. ప్రతిరోజు ఆదాయం పొందండి. మహిళలకు అవకాశం.8688842188
- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. Ph: 9310515624, 8800496710

CONSULTANCY

- రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ సప్లయ్ చేయబడును.✆ 92814 52830, 92814 52840

చేపల చెరువు అమ్మకం

- ప్రస్తుత ఏలూరు జిల్లా, మండవల్లి మండలములో 3 ఎకరాల చేపల చెరువు అమ్మకానికి కలదు. సీరియస్ కొనుగోలుదారు వెంటనే సంప్రదించండి ✆ 98854 52125

WANTED

- VJA రాఘవయ్య పార్క్ దగ్గర హాస్పిటల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (12 గం॥ డ్యూటీ, జీతం : 14K) & మొగల్‌రాజపురంలో ఇంటి, వంటపని చేయుటకు బ్రాహ్మణ స్త్రీలు కావలెను ✆ 97046 12376
- Experienced Civil Engineers / Supervisors Well Established Construction Firm in Vijayawada. Qlf : Diploma / B.Tech - Civil. Min 10 yrs. Experience. Mail your resumes at : slv.vijoffice@gmail.com. Concact : 99481 24222
- విజయవాడలోని ప్రముఖ గార్మెంట్స్ సంస్థకు సేల్స్ పర్సన్స్, Male / Female అభ్యర్థులు, ఆఫీస్ బోయ్స్ మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. మంచి జీతం ✆ 90322 33933
- విజయవాడ, వన్‌టౌన్ వ్యాపార సంస్థ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (Tally) మరియు కారు డ్రైవర్ (Innova Automatic) కావలెను ✆ 93462 22241
- అర్జంటుగా కావలెను. కొండపల్లి అమెజాన్‌లో పని చేయుటకు బాయ్స్ మాత్రమే కావలెను. వయస్సు : 19 నుం॥, జీతం : 12000+1000/-, ఆధార్ & పాన్‌తో సంప్ర : ✆ 93817 94599
- RBK యూ ట్యూబ్ ఛానల్ నందు వీడియో ఎడిటర్‌గా పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి, వీడియో ఎడిటింగ్ నందు 2 సం॥ అనుభవం గలవారు సంప్ర ✆ 83310 56153
- VJA, గాంధీనగర్, చెప్పుల షాపులో అకౌంట్స్ చూసుకొనుటకు ఇంటర్, డిగ్రీ చదివిన లేడీ వర్కర్స్ కావలెను. సంప్ర : ✆ 92464 97212, 88011 44299
- తాడేపల్లిలోగల మా ఆఫీస్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన పర్సనల్ సెక్యూరిటీ గార్డు (Age : 30 to 45, Height : 5.9 to 6 above) & కార్ డ్రైవర్ (Age : 40-50, Exp. 10 years above) కావలెను. ✆ 89854 34888
- Careerwalk వారిచే ఉచిత విద్య ఉపాధి Typing, MS-Office, Tally, Hardware & Networking, CCNA, Timings : 9 am to 12 pm ✆ 93986 19360, 0866-7968578
- A Reputed Construction Company requires Accountants, Electricians, Office Boy / Girl, Cook for House. Contact : ✆ 93900 40925,mail : koneruconstructionspvtltd@gmail.com
- రామకృష్ణ గ్రూపు, (Man Power Supply Company) VJA-HYD. టెలీకాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్, అకౌంటెంట్స్, సూపర్‌వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్‌లీడర్స్, అడ్మిన్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, హౌస్‌కీపింగ్, HR మేనేజర్స్ కావలెను. ✆ 92814 52836, 92814 52837
- రామకృష్ణ హోంకేర్ సర్వీస్: VJA, HYD శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులసేవకు వంట/ఇంటిపని, టేకర్ వర్కర్స్ కావలెను. జీ. 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్ 5 వేలు ✆ 8639756217, 8639756214
- VJA వన్‌టౌన్, ఎలక్ట్రికల్ కంపెనీలో మార్కెటింగ్ executives, MS-Office, Tally తెలిసిన కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. Qlf. any డిగ్రీ, అనుభవాన్ని బట్టి జీతము కలదు ✆ 94903 89090
- Need Accounts Manager Male Candidates only. Cont : P. Subbaraj & Co. Kondapalli. ✆ 73863 98049
- రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఇంటర్ చదివినా చాలు ఆకర్షణీయమైన జీతం. ✆ 93470 98897

WANTED
గన్నవరం దగ్గర ప్రముఖ AERO SPACE కంపెనీలో పనిచేయుటకు Turners-5 Persons / Lathe Operators - 5 Persons / Rubber Lining Technicians - 5 Persons. అనుభవం కలిగిన వారు / కొత్తవారు కావలెను. మీ వివరాలను ఈ క్రింది e-mail కి పంపించగలరు.
email : ...@rameshaerospace.in

- శ్రీ సాయి అంజన డిటెక్టివ్స్ గాంధీనగర్, విజయవాడ బ్రాంచ్ నందు పనిచేయుటకు రికవరీ స్టాఫ్ (Male) & అకౌంట్స్ స్టాఫ్ (Female) కావలెను. సంప్ర. ✆ 76600 08326, 63034 19997
- ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం. 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561
- ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
- భారత్ కంపెనీ విజయవాడ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 24 సం॥లోపు స్త్రీ/పు కావలెను. Q : 10th to డిగ్రీ. ఆకర్షణీయమైన జీతం + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ : ఈరోజు, రేపు ✆ 81870 08973
- ప్రముఖ ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్‌లో లేడీ కంప్యూటర్ ఆపరేటర్ అనుభవం గల వారు కావలెను. Qly: 10th, 1టౌన్ వారికి ప్రాధాన్యత. ✆ 2567066, 98483 42040.
- విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ.18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244
- VJA నక్కల్‌రోడ్డు హాస్పిటల్‌లో మరియు రామవరప్పాడు బల్లెంవారి వీధిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, మంచి జీతం + ఇన్సెంటివ్స్. ✆ 93911 11702
- ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. పని ప్రదేశం : విజయవాడ ఆటోనగర్. ✆ 98669 11658, 92471 13200
- ప్రముఖ లిఫ్ట్ కంపెనీలో పనిచేయుటకు టెక్నీషియన్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Qualification : ITI, Diploma, B.Tech ✆ 86888 81170
- Marketing executives with Dealership exp. Min. Q. Inter, & Operators Freshers / Exp. in Plastic Industry Q. ITI or Diploma. & Office Assistant ✆ 63004 57695
- విజయవాడ పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీ గార్డ్‌లు టెన్త్ చదివిన 45 సం॥లలోపు వారు కావలెను. మంచి జీతము ఫోన్ ✆ 63002 05484, 95052 01569
- అన్‌లోడర్స్ హెల్పర్స్ కావలెను. 8 గం॥ డ్యూటీ, వ: 20-40 yrs మంచి జీతం+బోనస్+ఇన్సెంటివ్స్+ ESI & PF కలవు. ✆ 9100028528, 7396128206
- SL హోం కేర్ వైజాగ్ & Hyd ఇండ్లలో ముసలి వాళ్ళను,మంచాన ఉన్నరోగుల దగ్గర 24 గం. ఉండి పనిచేయుటకు నర్సులు, కేర్‌టేకర్లు (స్త్రీ/పు) కావలెను. ఫ్రీ భోజనం+వసతి+జీతం. 8125817240.
- ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం . 040 - 41892545
- మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 72077 76136
- కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో మా ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకోనుటకు ఏ బాదరబందీ లేని మగవారు మాత్రమే కావలెను. కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: 12000/- + బోనస్ : 4000/- మరియు భోజనం, వసతి కల్పించబడును. వివరములకు 9010299252 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.
- లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, ఆసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో సంప్రదించగలరు. 6303076155
- సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, గాయత్రి నగర్, వయస్సు పరిమితి లేదు. సంప్ర: 08812 - 235528, 9393711998
- Need Sales Executives 3 Nos, Branch Manager 1 for Jawa Showroom, Vijayawada who have experience in 2 wheeler Industry. Concact : 85010 28888
- హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను, పేషెంట్సును చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీ. 16k. Ph: 9640648899/ 9640528899
- ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో 1) అసిస్ట్ సెక్యూరిటీ ఆఫీసర్ (Ex. మ్యాన్ JCO ర్యాంక్) 2) హెడ్ గార్డ్స్ 3) సెక్యూరిటీ గార్డ్స్ సిమెంట్స్ ప్లాంట్‌లో పని చేయడానికి వెంటనే కావలెను. మంచి జీతం+ వసతి ఉచితం, డ్యూటీ 26 రోజులు. ఫోన్ : 9701900786, 9550444833



క్లుప్తంగా

ఘనంగా దసరా వేడుకలు



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): వీర మాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులు అమ్మవారి వేషధారణలో నృత్యాలు చేసి అలరించారు. సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సీతారామయ్య మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించడానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకుంటామన్నారు. దసరా ఉత్సవాల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రోజ్‌మేరి, పాఠశాల ప్రైమరీ విభాగం ప్రిన్సిపాల్ జయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

పండుగల విశిష్టత తెలుసుకోవాలి



గుణదల(విజయవాడతూర్పు): భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో పండుగలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరూ పండుగల విశిష్టతను తెలుసుకోవాలని సిటిజన్స్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.లక్ష్మి తెలిపారు. గురునానక్ నగర్‌లోని సిటిజన్స్ పబ్లిక్ స్కూల్ లో దసరా సంబరాలు శనివారం నిర్వహించారు. జగన్మాతగా కొలువుదీరిన దుర్గాదేవిని తొమ్మిది రోజుల పాటు పలు అవతారాల్లో పూజలు చేస్తారన్నారు. ఈ దసరా పండుగ అందరి జీవితాల్లో భక్తి భావాలతో పాటు సుఖ సంతోషాలను నింపాలని కాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మహిశాసురమర్దని అవతారంలో త్రిశూలధారిణిగా అమ్మవారిని ప్రతిబింబించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య కేసులో భర్త, అత్త అరెస్ట్

పటమట(విజయవాడతూర్పు): అదనపు కట్నం కోసం భర్త, అత్త వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలో అందుకు కారణమైన భర్త, అత్తలను శనివారం పటమట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మెలవరం దగ్గర అనంతవరానికి చెందిన కొండపల్లి రాంబాబు రెండో కుమార్తె జ్యోతి(19)ని, ఏపీఐఐసీ కాలనీకి చెందిన గజ్జలకొండ మణికంఠ(30)కు ఈ ఏడాది మే నెలలో వివాహం చేశారు. పెళ్లి సమయంలో తీసుకున్న కట్నంతో పాటు అదనపు కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేయటంతో మనస్థాపం చెందిన జ్యోతి ఈ నెల 12న ఇంటిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసును విచారించిన పటమట సీఐ కాశీవిశ్వనాథ్ శనివారం జ్యోతి భర్త మణికంఠ, అత్త నాగమంగలను అరెస్ట్ చేశారు.

వర్గీకరణకు వ్యతిరేకంగా న్యాయపోరాటం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పోరాటాల ద్వారానే ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని పీవీ రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. విజయవాడ గవర్నర్‌పేటలోని ఓ హోటల్‌లో శనివారం ఉభయ రాష్ట్రాల మాలమహానాడు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీలను విభజించాలని కుట్ర జరుగుతోందన్నారు. మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు న్యాయ పోరాటం చేసి వర్గీకరణను అడ్డుకున్నారన్నారు. సుప్రీంకోర్టు కొట్టివేసిన వర్గీకరణ అంశాన్ని మరలా తెరపైకి తెస్తున్నారని చెప్పారు. కేంద్రంలోని బీజేపీ మద్దతుతో కొందరు వర్గీకరణ చేయాలని పట్టుబడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో పీవీ రావు స్ఫూర్తితో మరోసారి పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎస్సీలను విభజించవద్దన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తామన్నారు. సమావేశంలో మాల మహానాడు ప్రతినిధులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు

- నేటి నుంచి నవరాత్రుల ప్రారంభం
- ఉత్సవాలతో నగరంలో ఆధ్యాత్మిక శోభ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు నగరంలోని ఆలయాలు ముస్తాబయ్యాయి. ఆదివారం నుంచి ఈ నెల 23వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయాలను, పలు మండపాలను నిర్వాహకులు సిద్ధం చేశారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాల్లో అమ్మ వార్లు దర్శనమివ్వనున్నారు. దీంతో నగరంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. మొగల్రాజపురంలోని దుర్గా భవాని అమ్మవారి ఆలయం(ధనకొండ) ముస్తాబైంది. ధనకొండపై అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులు కొండ ప్రాంతంలో సుమారు 150 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. మొదట విఘ్నేశ్వరుని ఆలయం ఇక్కడ దర్శనమిస్తుంది. అనంతరం ధనకొండపైకి వెళ్లే మార్గం మలుపుల్లో అష్టలక్ష్ముల రూపంలో అమ్మవారి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ధనకొండ అమ్మ వారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులతో పాటు స్థానికంగా ఉండే నివాసితులు సైతం ధనకొండకు వెళ్లే మార్గంలోని మెట్లకు పసుపు కుంకుమతో నిత్యం పూజలు నిర్వహిస్తుంటారు. రాత్రి వేళ అమ్మవారు ఆలయం నుంచి బయటకు వచ్చి ఈ ధనకొండ ప్రాంతంలో తిరుగుతూ భక్తులను కాపాడుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకంగా విశ్వసిస్తారు. ఆదివారం అమ్మ వారిని బాల త్రిపుర సుందరీ దేవిగా అలంకరించనున్నారు.

చలసాని చౌక్‌లో..

స్థానిక విశాలాంధ్ర రోడ్డులోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవీశరన్నవరాత్రుల ప్రభ మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాలాంధ్ర రోడ్డు మొత్తాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. చలసాని చౌక్‌లో పూజలు నిర్వహించడానికి భారీ సెట్టింగ్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం అమ్మ వారిని బాలా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించనున్నారు.

పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో..

పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో విజయవాడ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. మారుతీనగర్‌లోని కొండపై ఉన్న అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలను నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

శ్రీవాగ్దేవీ జ్యోతిర్లింగ క్షేత్రంపై..

శ్రీవాగ్దేవీ జ్యోతిర్లింగ క్షేత్రం(శివగిరి)పై ఉన్న అష్టలక్ష్మి ఆలయంలో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.



విశాలాంధ్ర రోడ్డులో విద్యుత్ వెలుగులు



పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో ఏర్పాటు చేసిన ముఖద్వారం



ధనకొండపై దుర్గమ్మ గుడి

త్రిశక్తి పీఠంలో ఉత్సవాలు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కాళీ మాత ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): బస్టాండ్ సమీపంలోని శ్రీ కాళీమాత అమ్మవారి దేవస్థానం(శ్రీత్రిశక్తి పీఠం)లో ఈ నెల 15 నుంచి 23 వరకు దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం పాలకవర్గ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గొల్లపూడి పుల్లయ్య, కొప్పురావూరి జగదీష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం దేవస్థానం ఆవరణంలో జరిగిన విలేకరుల సమావేశంలో శరన్నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని 9 రోజుల పాటు 10 అలంకారాల్లో అలంకరిస్తామని చెప్పారు. ఆదివారం కాళీమాత అమ్మవారు శ్రీ రజత కవచాలంకృత మహాకాళీమాతగా భక్తులకు దర్శనమిస్తారన్నారు. ప్రతి రోజు మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతీ అమ్మవార్లకు కుంకుమ పూజలతో పాటు సుప్రభాత సేవ, చండీహోమం, అభిషేకాలు, విశేష హారతులు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 18న సాయంత్రం 6 గంటలకు ఆలయ ప్రాంగణంలో పరిక్రమణోత్సవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలయ ఆధ్యాత్మిక సలహాదారుడు బీహెచ్ విజయకిరణ్, సూపరింటెండెంట్ ఎ.మధుసూదనరావు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్ ప్రారంభం



భవానీపురం(విజయవాడ పశ్చిమ): విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించి తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని విజయవాడ నార్త్ రీజియన్ అగ్నిమాపక సేవల అదనపు డైరెక్టర్ జి.శ్రీనివాసులు అన్నారు. పోరంకి భాష్యం బ్లూమ్స్ క్యాంపస్‌లో శనివారం జరిగిన ఇంటర్ హౌస్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్‌సీసీ విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. భాష్యం బ్లూమ్స్ జడ్ఈఓ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ సునీత పాల్, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌దే భవిష్యత్

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)దే భవిష్యత్ అని అరేట్ ఐటీ సర్వీసెస్ సీఈవో ఎస్.వరప్రసాద్ చెప్పారు. పీబీ సిద్ధార్థ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని వెబ్‌నార్ హాల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్–భవిష్యత్ అనే అంశంపై సదస్సు శనివారం జరిగింది. ప్రిన్సిపాల్ ఎం.రమేష్, సిద్ధార్థ కళాశాల ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి కేఎస్‌వీ సాంబశివరావు, కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల, అధ్యాపకులు డి.శ్రీనివాసరెడ్డి, నాగశశాంక, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లోగా బ్యాంక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



చిన్నారులకు అవార్డులు అందజేస్తున్న చంద్రశేఖర్ తదితరులు

ఆటోనగర్(విజయవాడతూర్పు): బ్యాంక్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను ఈ ఏడాది డిసెంబర్‌లోగా పరిష్కరించాలని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎల్.చంద్రశేఖర్ కోరారు. ఆటోనగర్‌లోని ఆటోమొబైల్ అసోసియేషన్ హాల్‌లో సొసైటీ 69వ జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారంలో భాగంగా ఉద్యోగినుల మెటర్నిటీ సెలవుల విషయంలో సవరణలు చేయాలన్నారు. బ్యాంకింగ్ సెక్టారులో జరుగుతున్న మార్పులు, ప్రభుత్వ రంగ బ్యాంకుల పట్ల చూపుతున్న వివక్షత, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించారు. ఇటీవల ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్నీస్‌లో విజయం సాధించిన బ్యాంకు ఉద్యోగుల పిల్లలకు ఆయన అవార్డులను అందజేశారు. ఉద్యోగుల పిల్లలు క్రీడల్లో రాణించడంపై ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ అమరావతి గౌరవ అధ్యక్షుడు ఎస్.కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వీఎస్ఆర్ శేఖర్, డెప్యూటీ జనరల్ కార్యదర్శి వి.భవాని ప్రసాద్, రీజనల్ కార్యదర్శి కట్టా బద్రీ, ఏజీఎస్ శ్రీనివాస్, చక్రవర్తి, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న వాహనాల ప్రదర్శన



మోడల్ బైక్‌ను నడుపుతున్న దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): దసరా పండుగ వేళ కొత్త వాహనాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతుంటారని, అలాంటి వారికి ఆటో ఎక్స్‌పోలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో మాధ్యమం ఆటో మొబైల్ ఈవెంట్స్, ప్రమోషన్స్ వారి ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనను దేవినేని అవినాష్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొత్త వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు షోరూమ్‌ల చుట్టూ తిరగకుండా, అన్ని కంపెనీల వాహనాలు ఒకేచోట ఉండటంతో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో పలు కంపెనీలకు చెందిన ద్విచక్ర వాహనాలు, కార్లు, ఎలక్ట్రిక్ కార్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నిరా మునీర్ అహ్మద్ షేక్, షాజు షేక్, నాయకులు కుక్కల రమేష్, చంటి పాల్గొన్నారు.

భూగర్భ డ్రెయినేజీ పనులకు శ్రీకారం

లబ్బీపేట(విజయవాడతూర్పు): డివిజన్‌లోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు 7వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మెరకనపల్లి మాధురి అన్నారు. శిఖామణిసెంటర్ సమీపంలోని బాబూజగ్జీవన్‌రామ్ కల్యాణ మండపం రోడ్డులో రూ.7 లక్షల అంచనాతో చేపట్టనున్న భూగర్భ డ్రెయినేజీ పనులను శనివారం ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సహకారంతో డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే కొండ ప్రాంతాల్లో మెట్ల మార్గాలు, మంచినీటి పైప్‌లైన్ పనులు, రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టామన్నారు. సీసీ రోడ్డు, బీటీ రోడ్లతో పాటు, భూగర్భ డ్రైనేజీ పనులను సైతం చేపడుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంపత్, మెరకనపల్లి కుటుంబరావు, తుళ్లూరి ఉదయ్, మట్టా ప్రేమలత, పరసా క్లెవ్, సొంగా సుధీర్‌వర్మ, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

సామాన్య పౌరులకు దూరమవుతున్న విద్య



కె.చిన్నయసూరి

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు పెరిగే కొద్దీ సామాన్య పౌరులకు విద్య దూరమవుతుందని, విద్యా సంస్థల్లో ప్రమాణాలు పడిపోతున్నాయని సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కె.చిన్నయసూరి అన్నారు. గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో ప్రజావికాస వేదిక ఆధ్వర్యంలో శనివారం విద్యారంగం ప్రమాణాలపై సెమినార్ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్నయసూరి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగం చాలా విస్తృతమైందని, ఆర్థిక సంస్కరణల తర్వాత విద్యా రంగంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు మాట్లాడుతూ ఉన్నత విద్యలో బోధన, పరిశోధన, విస్తరణ మూడు లక్ష్యాలు కీలకంగా ఉన్నాయన్నారు. డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీల్లో ప్రమాణాలు కాపాడాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేటు విద్య కార్పొరేట్ విద్యగా మారి రెండే రెండు బడా యాజమాన్యాల చేతిలో బందీ అయిందని, క్రమంగా ఈ శక్తులు రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రభుత్వ విధానాల్ని శాసించే స్థాయికి చేరుకున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్, రమేష్ పట్నాయక్, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎం.బి.విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకృష్ణ, విద్య సంస్కరణోద్యమ కార్యకర్త డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ ఎం.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వేగాలో దసరా, దీపావళి ఆఫర్లు



బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వనమా నవీన్, సుధాకర్

లబ్బీపేట(విజయవాడతూర్పు): దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకుని బృందావనకాలనీ నందమూరిరోడ్డులోని వేగ జ్యూయలర్స్‌లో ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నట్లు ఆ షోరూమ్ అధినేతలు వనమా నవీన్, వనమా సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా షోరూమ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆఫర్ల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి నవంబర్ 13వ తేదీ వరకు ఆఫర్లు ప్రవేశపెట్టామన్నారు. వజ్రాభరణాలపై క్యారట్‌కు రూ.55,999లు చార్జి చేస్తున్నామన్నారు. పోల్కీ ఆభరణాలపై ఎలాంటి మేకింగ్ చార్జీలు, తరుగు లేవని తెలిపారు. బంగారు ఆభరణాలపై ఎలాంటి మేకింగ్ చార్జీలను ఈ ఆఫర్ కాలంలో వసూలు చేయమని వారు పేర్కొన్నారు. తమ షోరూమ్‌లో ఆధునిక ఫ్యాషన్ ప్రపంచానికి సరితూగే ఎన్నో రకాల సరికొత్త ఆభరణాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని వనమా నవీన్, వనమా సుధాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లను వినియోగించుకుని దసరా, దీపావళి పండుగలను సంతోషంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): మొగల్రాజపురం సెక్షన్ లబ్బీపేట ఉపకేంద్రం మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ బి.వి.సుధాకర్ తెలిపారు. అందులో భాగంగా ఏ కన్వెన్షన్ రోడ్డు, ఫకీరుగూడెం, బృందావనకాలనీ, నందమూరిరోడ్డు, జార్జిపేట, పిచ్చయ్యవీధి, బందర్ రోడ్డు, కృష్ణనగర్, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

కవులు సమాజాన్ని అధ్యయనం చేయాలి



అవార్డు గ్రహీతలతో నిర్వాహకులు

విజయకల్చరల్: కవులు సమాజాన్ని అధ్యయనం చేయాలని సాహితీవేత్త గంటేడ గౌరీనాయుడు అన్నారు. ఎక్స్‌రే సాహిత్య మాసపత్రిక ఏలూరు రోడ్డు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో శనివారం ఎక్స్‌రే 2020 అవార్డులు బహూకరించారు. కవి తిక్కన సోమయాజి 84 జయంతి వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించింది. న్యాయనిర్ణేతగా వ్యవహరించిన గౌరీనాయుడు మాట్లాడుతూ సమాజంలో అనేక సమస్యలు, మార్పులు కనిపిస్తూ ఉంటాయని వాటిలో కాలానుగుణమైన మార్పులు వస్తూ ఉంటాయని వాటిని గమనించాలని సూచించారు. కవి సోదరులు పువ్వాడ శివరామ విఠల్, వేణుగోపాల్ మాట్లాడుతూ.. ప్రతీ ఏటా కవితల పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకుల కృషిని అభినందించారు. ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కొల్లూరి కవితల పోటీ లక్ష్యాలను వివరించారు. డాక్టర్ పీవీ దుర్గారాణి, ఎక్స్‌రే సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయరాజు, ఉపాధ్యక్షుడు కందికొండ రవికిరణ్, కార్యదర్శి సీహెచ్‌వీ సుబ్బయ్య నిర్వహించారు. 2020 సంవత్సరానికి ఎక్స్‌రే ప్రధాన పురస్కారాన్ని తిరుపతికి చెందిన నల్లు రమేష్, ఉత్తమ కవితా పురస్కారాలను సాంబమూర్తి అండ, పొత్తూరి సీతారామారావు, కొంపెల్ల కామేశ్వరరావు, అవ్వారు శ్రీధర్‌బాబు, తిరువాయపాటి రాజగోపాల్, కత్తుల కిషోర్ కుమార్, బి.కళాగోపాల్, తూపిలి రవీంద్రబాబు, పద్మసుధామణికి ఉత్తమ కవితా పురస్కారాలను అందజేశారు.





దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు ఇంద్రకీలాద్రి ముస్తాబైంది. ఆదివారం నుంచి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయి. ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

రైతులకు అండగా ప్రభుత్వం



రైతుబజార్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేయర్ భాగ్యలక్ష్మి, అవినాష్ తదితరులు

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఆటోనగర్(విజయవాడతూర్పు): రైతులకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రధాన ధ్యేయమన్నారు. 11వ డివిజన్‌లోని ఏపీఐఐసీ కాలనీలో రూ.90 లక్షలతో నిర్మించిన రైతుబజారును శనివారం రాత్రి ఆయన ప్రారంభించారు. అంతకు ముందు వైఎస్సార్ సీపీ విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో యువకులు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడ నిర్మించిన రైతుబజారు రాష్ట్రంలో 107వదని, ఇందులో 73 షాపులు ఉన్నాయని చెప్పారు. 7 మండలాల నుంచి ఇక్కడకు రైతులు నాణ్యమైన కూరగాయలు తీసుకొచ్చి విక్రయిస్తురన్నారు. దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. తూర్పు నియోజకవర్గంలో సుమారు 90 శాతానికి పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రామవరప్పాడు, కరెన్సీనగర్‌తో పాటు పలు కాలనీ ప్రజలకు ఈ రైతుబజారు అందుబాటులో ఉంటుందన్నారు. నగర అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తూర్పులో అభివృద్ధి జరిగిందన్నారు. సకల సౌకర్యాలతో నిర్మించినట్లు చెప్పారు. దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినియోగదారులకు తాగునీటి సౌకర్యం ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఏపీ మార్కెటింగ్ శాఖ కమిషనర్ రాహుల్ పాండే, సీఈఓ నందకిషోర్, జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు దసరా ఉత్సవాలు ప్రారంభం



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): నిత్యం రౌడీలు, నేరాలు, దర్యాప్తు లంటూ బిజీబిజీగా దర్శనమిచ్చే నగర పోలీసులు శనివారం ఒక్కసారిగా భక్తులుగా మారిపోయారు. దుర్గమ్మకు పూజలు చేస్తూ యావత్ పోలీసు కుటుంబాలు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఆధ్యాత్మిక భావనతో గడిపారు. దుర్గమ్మ దసరా ఉత్సవాల ముందు రోజున పోలీసు శాఖ నుంచి అమ్మవారికి పట్టుచీర, పసుపు కుంకుమలను సమర్పించడం గడిచిన దశాబ్ద కాలంగా కొనసాగుతోంది. ఈ ఏడాది ఆ తంతు మరింత వైభవంగా నిర్వహించాలని పోలీసు కమిషనర్ నిర్ణయించి ఆ మేరకు అధికారులను ఆదేశించారు. వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో దుర్గమ్మ కొలువు తీరి ఉండటంతో అమ్మవారి సన్నిధిలో జరిగే దసరా ఉత్సవాల్లో పోలీసులు ప్రధాన పాత్ర పోషించడం తదితర కారణాల రీత్యా స్టేషన్ ప్రాంగణంలోనూ కలశాన్ని ఏర్పాటు చేసి నిత్యం భారీగా పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది పోలీసుబాస్ సీపీ టి.కె.రాణా మరింత చొరవ చూపడంతో ఆ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించాలని నిర్ణయించారు. రాత్రి 7 గంటల సమయంలో సీపీ దంపతులు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు చేరుకుని అక్కడ ప్రతి ఏటా నిర్వహించే విధంగా రావిచెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ కె.హనుమంతరావుతో పాటుగా నగరంలోని సీఐలందరూ, వన్‌టౌన్ పోలీసుస్టేషన్ సిబ్బంది కుటుంబ సమేతంగా కార్యక్రమానికి హాజరయ్యారు. పూజల అనంతరం సీపీ దంపతులు అమ్మవారికి సమర్పించే పట్టుచీర, ఇతర పసుపుకుంకుమలను చేతబూని గుర్రపుబగ్గీ ఎక్కి దుర్గగుడికి పయనమయ్యారు. ఊరేగింపుగా దుర్గమ్మ సన్నిధికి తరలివెళ్లారు. స్థానిక సీఐ రావి సురేష్‌రెడ్డి కార్యక్రమాలను పర్యవేక్షించారు. డీసీపీ విశాల్‌గున్ని, ఏడీసీపీ (ట్రాఫిక్) డి.ప్రసాద్, ఏసీపీ ట్రాఫిక్ రామ

ఆధునీకీకరించిన ప్రాంగణాన్ని ప్రారంభించిన సీపీ, ఎమ్మెల్యే

వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ప్రాంగణంలో పూర్తిగా శిథిలావస్థకు గురైన పాత పోలీసుస్టేషన్‌లోని కొన్ని గదులను ఆధునీకరించారు. ఆ ప్రాంగణాన్ని సీపీ టి.కె.రాణా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు.

క్లుప్తంగా...

మునిసిపల్ ఉద్యోగుల సర్వీస్ సంఘానికి అడ్‌హాక్ కమిటీ

సాక్షి, అమరావతి: ఏపీలోని 17 మునిసిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తోన్న ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఏపీ మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షుడు దొప్పలపూడి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి అక్కరబోయిన అప్పలరాజు తెలిపారు. ఈ మేరకు ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ కోసం అడహాక్ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో గ్రేటర్ విశాఖ మునిసిపల్ ఉద్యోగుల జేఏసీ గౌరవ అధ్యక్షులు వామనరావు, ఏపీ జేఏసీ అమరావతి కోశాధికారి వీవీ మురళీకృష్ణ నాయుడు, లేబర్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

పలాస కిడ్నీ సెంటర్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

సాక్షి, అమరావతి: శ్రీకాకుళం జిల్లా, ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ బాధితులకు మెరుగైన, నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించేందుకు పలాసలో రూ.50 కోట్లతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వీటిలో సేవలు అందించేందుకు వివిధ విభాగాల్లో 15 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన భర్తీకి ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 20వ తేదీన శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)లో పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూ ఉంటుందని మెంబర్ సెక్రటరీ ఎం. శ్రీనివాసరావు తెలిపారు. అభ్యర్థులు 20వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల లోపు ఇంటర్వ్యూకు హాజరవ్వాలని సూచించారు. https://dme.ap.nic.in/ వెబ్‌సైట్‌లో పూర్తి నోటిఫికేషన్‌ను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే ఆస్పత్రి భవన నిర్మాణాలు పూర్తి కాగా, అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ బస్సు యాత్రకు బీసీ కులాల మద్దతు : ఆర్.కృష్ణయ్య



సాక్షి, అమరావతి: సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో 26వ తేదీ నుంచి చేపట్టనున్న వైఎస్సార్‌సీపీ బస్సు యాత్రకు ఆంధ్రప్రదేశ్‌లోని 139 బీసీ కుల సంఘాల మద్దతు ఉంటుందని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో శనివారం ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ కులాల సమావేశం నిర్వహించారు. ఏపీ బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్.మారేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంలో వాటా ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టిన చరిత్ర వైఎస్సార్‌సీపీదేనని కొనియాడారు. బీసీలను వెనకబడిన వర్గాలుగా కాకుండా.. వెన్నెముక వర్గాలుగా తీర్చిదిద్దుతున్న సీఎం జగన్‌కు మనం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

వేగ జ్యుయలర్స్‌లో దసరా, దీపావళి ఆఫర్స్



మాట్లాడుతున్న వనమా నవీన్, వనమా సుధాకర్

విజయవాడ : వేగ జ్యుయలర్స్‌లో కస్టమర్లకు దసరా, దీపావళి ఆఫర్స్ ఇస్తున్నట్లు ఆ సంస్థ అధినేతలు వనమా నవీన్, వనమా సుధాకర్ శనివారం తెలిపారు. ఈ ఆఫర్ ఈ నెల 15వ తేదీ నుంచి నవంబర్ 13వ తేదీ వరకు ఉంటుందన్నారు. వజ్రాభరణాలపైన క్యారెట్ ధర కేవలం రూ.55,999 అని చెప్పారు. పోల్కీ ఆభరణాలపైన ఎలాంటి మేకింగ్ చార్జీలు, తరుగు తీసుకోమని తెలిపారు. అలాగే తమ జ్యుయలర్స్‌లో కొనుగోలు చేసే బంగారు ఆభరణాలపైన ఏ విధమైన మేకింగ్ చార్జీలు ఈ ఆఫర్ కాలంలో ఉండవని స్పష్టం చేశారు.

విందు కోసం హారన్ కొట్టు..




న్యూఢిల్లీ: కొంతమంది క్రియేటివిటీని చూస్తే.. దడపుట్టాల్సిందే. అలాంటిదే ఈ కారు వెనుక ఉన్న అస్థిపంజరం బొమ్మ. కానీ, ముందు భయపడినా ఆ క్రియేటివిటీలోని సరదాను చూస్తే మాత్రం నవ్వకుండా ఉండలేం. ఇన్‌స్టాగామ్‌లో హల్‌చల్ చేస్తున్న ఈకారు వీడియోకు లైక్ కొట్టుకుండా ముందుకు కదలేం. @behindtheshield911 ఇన్‌స్టా అకౌంట్‌లో షేర్ చేసిన ఆ వీడియోలో ఏముందంటే.. ఓ కారు, కారు వెనుక అస్థిపంజరం బొమ్మ. పక్కనే 'విందు కావాలంటే హారన్ కొట్టు' అనే కాప్షన్. దాన్ని చూసి సరదాగా హారన్ కొడితే ఆ అస్థి పంజరం బొమ్మ వెనక ఉన్న కారుపై పడేలా నీళ్లను వెదజల్లుతుంది. అస్థిపంజరాన్ని చూసి భయపడిన మనకు అది నీళ్ల వెదజల్లే విధానం చూస్తే నవ్వురాకుండా ఉండదు.

పేదల ఇళ్లల్లో.. 'ఉచిత' వెలుగులు

జగనన్న కాలనీల్లో ఉచిత విద్యుత్ మెరుపులు

- మూడు డిస్కంల పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 14,49,133 సర్వీసులకు విద్యుత్
- ఫేజ్-1లో 10,741 లేఔట్లకు రూ.5,541.94 కోట్లతో పనులు
- ఇళ్లను బట్టి ఓవర్‌హెడ్, భూగర్భ విద్యుత్
- సొంతింటిలో విద్యుత్ కాంతుల మధ్య వెలిగిపోతున్న పేదల ముఖాలు
- సీఎం వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామంటున్న అక్కచెల్లెమ్మలు



అనకాపల్లి జిల్లా లంకెలపాలెం విద్యుత్ సెక్షన్‌లోని మారేడుపూడి కాలనీ



ఈ చిత్రంలో కనిపిస్తున్న వివాహిత పేరు.. జర్రిపోతుల పార్వతి. పెళ్లయిన పన్నెండేళ్ల నుంచి గున్నవానిపాలెం అగ్రహారంలో చిన్న ఇంటిలో ఉంటూ అవస్థలు పడుతోంది. సొంత ఇంటి కోసం గతంలో ఎంతో మంది నేతలకు, అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం. ఎట్టకేలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో స్థలంతో పాటు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం అందడంతో సొంతింటి కలను నెరవేర్చుకుంది. విద్యుత్ శాఖ.. స్తంభాలు వేసి, వైర్లు లాగి ఆ ఇంటికి కనెక్షన్, మీటర్, బల్బులు ఉచితంగా అందించింది. ఎక్కడా ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వనవసరం లేకుండా పార్వతి సొంతింటిలో విద్యుత్ వెలుగులు ప్రసరించాయి. అమ్మఒడి సాయంతో పాటు తన పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యను ఈ ప్రభుత్వం అందిస్తోందని పార్వతి సంతోషంతో చెబుతోంది.

(బోణం గణేష్, అనకాపల్లి జిల్లా మారేడుపూడి కాలనీ నుంచి సాక్షి ప్రతినిధి)

.. ఇలా ఒక్క పార్వతే కాదు.. ఎంతోమంది మహిళలు తమ కుటుంబంతో కలిసి జగనన్న ఇళ్లల్లో విద్యుత్ వెలుగుల మధ్య సంతోషంగా కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా అనకాపల్లి జిల్లా మారేడుపూడి కాలనీలో పర్యటించిన 'సాక్షి'తో లబ్ధిదారులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీల్లో ఇళ్లకు అత్యుత్తమ ప్రమాణాలతో విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నారని, అందుకు తామే నిదర్శనమని చెబుతున్నారు. పచ్చని ప్రకృతి నడుమ, ఎతైన కొండల మధ్య ఉన్న మారేడుపూడి కాలనీలో 67 విద్యుత్ సర్వీసులను అక్కడ కొత్తగా నిర్మించిన ఇళ్లకు అందించారు. ఇందుకోసం కాలనీ మొత్తం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. స్తంభం నుంచి ఇంటి వరకు సర్వీసు వైరును సమకూర్చారు. మీటర్‌తో సహా అన్ని పరికరాలు, సర్వీసును ఉచితంగా ఇచ్చారు. ఆ విద్యుత్ సదుపాయంతో అక్కడి ప్రజలు తమ కొత్త ఇంటిలో రంగురంగుల ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేసుకుని మురిసిపోతున్నారు. తమకు ఈ భాగ్యం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌కు చెమర్చిన కళ్లతో కృతజ్ఞతలు చెబుతున్నారు.

మారేడుపూడి కాలనీ విద్యుత్ స్వరూపం	
విద్యుత్ స్తంభాలు	184
ట్రాన్స్‌ఫార్మర్లు	06
వీధి దీపాలు	173
మొత్తం ప్లాట్లు	52
పూర్తయిన ఇళ్లు	119
నిర్మాణంలో ఉన్న ఇళ్లు	127
మంజూరైన సర్వీసులు	112

ఖర్చుకు వెనుకాడకుండా..

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద తొలి దశలో పేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న లేఔట్లలో ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కంలు)ల ద్వారా ముందుగా 14,49,133 సర్వీసులకు విద్యుత్ సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తోంది. ముఖ్యంగా లేఔట్లలో విద్యుత్ లైన్లు వేసి, పేదల ఇళ్లకు, బోర్లకు ఉచితంగా విద్యుత్ సర్వీసులను అందిస్తోంది. ఈ పనులకు రూ.7,080 కోట్లు ఖర్చవుతోంది. ఇందులో మొదటి దశలో 10,741 లేఔట్లకు రూ.5,541.94 కోట్లతో విద్యుత్ సంస్థలు పనులు చేపట్టాయి.

కోట్లాది రూపాయల ఖర్చుతో విద్యుత్ సౌకర్యం..

తూర్పు డిస్కంలో వాటర్ వర్క్స్‌కు సంబంధించి ఇప్పటివరకు 2,492 దరఖాస్తులు నమోదు కాగా రూ.50.36 కోట్లతో 2,386 బోర్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందించారు. లైన్ షిఫ్టింగ్ కోసం 76 ప్రాంతాలను గుర్తించారు. ఈ పనులకు రూ.1.85 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసి పని మొదలుపెట్టారు. ఇక దక్షిణ డిస్కంలో రూ.49.17 కోట్లతో 2,555 బోర్లను విద్యుదీకరించారు. 435 ప్రాంతాల్లో లైన్లు మార్చడానికి రూ.9.73 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. జగనన్న కాలనీల్లో రెండు విధాలుగా విద్యుత్ సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. 550 ప్లాట్ల కంటే తక్కువ ఉన్న లేఔట్లకు ఓవర్ హెడ్, 550 ప్లాట్ల కంటే ఎక్కువగా ఉన్న లేఔట్లకు భూగర్భ విద్యుత్‌ను వేస్తున్నారు. ఇలా మొత్తం 389 లేఔట్లకు భూగర్భ, 9,678 లేఔట్లకు ఓవర్ హెడ్ విద్యుత్ అందిస్తున్నారు. ఓవర్ హెడ్ విద్యుదీకరణకు ఒక్కో ఇంటికి సగటున రూ.98,521 ఖర్చవుతుండగా, భూగర్భ విద్యుదీకరణకు ఒక్కో ఇంటికి సగటున రూ.1,32,284 ఖర్చవుతోంది.

అందరం సంతోషంగా ఉన్నాం..



జగనన్న మాకు స్థలం ఇచ్చి.. ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సాయం కూడా చేశారు. ఇంటికి విద్యుత్ సర్వీసును కూడా ఉచితంగా అందించారు. మేం గతంలో పాతూరులో ఉమ్మడి కుటుంబంలో చాలా ఇబ్బందులు పడుతుండేవాళ్లం. ఇక్కడికి వచ్చాక నా భర్త, ఇద్దరు పిల్లలతో అందరం సంతోషంగా ఉన్నాం.

–మౌనిక, మారేడుపూడి కాలనీ

మా దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు..



పదేళ్లుగా సాలోపల్లిపాలెంలో అద్దెకు ఉన్నాం. నా భర్త, ఇద్దరు పిల్లలతో అద్దె ఇంటిలో అవస్థలు పడ్డాం. సీఎం జగనన్న చలువ వల్ల మాకు సొంతిల్లు వచ్చింది. వీధి లైట్లు వేశారు. మా ఇంటికి ఉచితంగా కరెంటు మీటర్, బల్బు ఇచ్చారు. మా దగ్గర నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు.

–కనుమూరి దేవి, మారేడుపూడి కాలనీ

ఉచితంగానే విద్యుత్ సర్వీసులు..



పేదలందరికీ ఉచితంగా విద్యుత్ సర్వీసులు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. దానికి తగ్గట్టుగానే జగనన్న కాలనీల్లో ఉచితంగా మీటర్లు అమర్చుతున్నాం. ఇందుకు అవసరమైన సబ్‌స్టేషన్లు నిర్మించి విద్యుత్ స్తంభాలు, లైన్లు వేస్తున్నాం.

–ఎల్.మహేంద్రనాథ్, ఎస్ఈ విశాఖ సర్కిల్, ఏపీఈపీడీసీఎల్

తాగునీటి అవసరాలకూ త్వరితగతిన విద్యుత్..



జగనన్న కాలనీల్లో నిరంతరం విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచుకుంటున్నాం. అలాగే తాగునీటి అవసరాలకు బోర్లకు కూడా త్వరితగతిన విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నాం.

కె.విజయానంద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ

జగనన్న కాలనీల్లో విద్యుత్ సర్వీసులు, ఖర్చుల వివరాలు..



మారేడుపూడి కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు

సర్కిల్ పరిధి	లేఔట్లు	సర్వీసులు	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
శ్రీకాకుళం	710	28,195	76.07
విజయనగరం	877	32,014	229.67
విశాఖపట్నం	475	37,438	63.14
రాజమహేంద్రవరం	810	1,60,301	682.08
ఏలూరు	1,079	70,435	166.21
విజయవాడ	1,411	2,51,367	767.9
గుంటూరు	1,123	1,69,967	492.87
సీఆర్‌డీఏ	172	45,691	215.76
ఒంగోలు	1271	1,37,537	328.51
నెల్లూరు	365	82,555	521.68
చిత్తూరు	1039	1,25,223	492.07
కడప	338	1,01,148	515.42
అనంతపురం	429	1,02,116	575.67
కర్నూలు	642	1,05,146	414.89
మొత్తం	10,741	14,49,133	5,541.94

డిస్కంలవారీగా లేఔట్లు, విద్యుత్ సర్వీసులు, వ్యయం

డిస్కం	లేఔట్లు	విద్యుత్ సర్వీసులు	అందిస్తున్న ఇళ్లవ్యయం (రూ.కోట్లలో)
ఏపీఈపీడీసీఎల్	3,951	3,28,383	రూ.1,217.17
ఏపీఎస్పీడీసీఎల్	2,813	5,16,188	రూ.2,519.73
ఏపీసీపీడీసీఎల్	3,977	6,04,562	రూ.1,805.04



నారాయణ గుట్టుమట్లు నాకు తెలుసు..

- మాజీ మంత్రి నారాయణ మరదలు పొంగూరి ప్రియ
- మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఆసక్తికర వ్యాఖ్యలు



సాక్షి, అమరావతి: ఏపీ సీఐడీకి విజ్ఞప్తులు చేస్తూ మాజీ మంత్రి పొంగూరు నారాయణ మరదలు పొంగూరు ప్రియ శనివారం మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సోమవారం జరిగే విచారణలో నారాయణ ఏమీ తెలియదని, గుర్తులేదని చెప్పే అవకాశం ఉందని.. కానీ నారాయణకు అన్నీ తెలుసని ఆమె ఆ వీడియోలో పేర్కొన్నారు. ఎక్కడెక్కడ బినామీల పేరిట ఆయనకు స్థలాలు ఉన్నాయో తనకు తెలుసునన్నారు. ఈ కేసులో భాగంగా తనను కూడా విచారించాలని.. అలా చేస్తే దర్యాప్తునకు సహాయం చేసినట్టవుతుందన్నారు. ఈ మేరకు సీఐడీకి విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. నారాయణ కేసు విచారణలో ఇన్నర్ రింగ్ రోడ్డు దగ్గర తన స్థలం ఆయనకు గుర్తు ఉందన్నారు. 'మీ విచారణలో మాత్రం ఆయనకు ఇవేమీ గుర్తు రావు. కాబట్టి మీ ఎంక్వైరీలో నన్ను కూడా విచారిస్తే అన్ని విషయాలు చెబుతా. ఒక పర్సన్ వల్ల తీగలాగితే డొంక కదులుతుంది. రింగ్ రోడ్ భూముల విషయంలో ఆయన ఏమేం చేశారో మీకు తెలుస్తుంది. ఆ పర్సన్ ఎవరో ఎంక్వైరీలో మీకు నేను చెబుతాను. ఒక రకంగా ఈ సమాచారం దర్యాప్తులో మీకు హెల్ప్ అవుతుంది' అని ఆ వీడియోలో పొంగూరి ప్రియ పేర్కొన్నారు.

ఏపీ పథకాలు దేశానికే ఆదర్శం

వైఎస్సార్ సీపీ రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి



సీతమ్మధార (విశాఖ ఉత్తర): ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని వైఎస్సార్‌సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఒక్క ఏపీలోనే అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. టీడీపీ హయాంలో అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు. శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలోని అక్కయ్యపాలెం షాదిఖానాలో జేసీఎస్ మండలం-3లో 'జగనే మళ్లీ ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. దీనికి వైవీ సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతిపక్షాల దుష్ప్రచారం తిప్పికొట్టాలని, ప్రభుత్వంపై టీడీపీ, జనసేన, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నవంబర్ ఒకటి నుంచి 175 నియోజకవర్గాల్లో సామాజిక బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని, నాలుగున్నరేళ్ల పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఉత్తర నియోజకవర్గ సమీక్షలో దిశా నిర్దేశం చేశారు. టీడీపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని, చంద్రబాబు ఆరోగ్యం ఉన్నారని వైద్యులే చెబుతున్నారన్నారు. రోజాపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, మహిళా మంత్రి అని చూడకుండా సోషల్ మీడియాలో ట్రోల్ చేయడం తగదని హితవు పలికారు. 2024లో ప్రజలు తిరిగి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం ఖాయమన్నారు.

అప్పులపై తప్పుడు కథనం

- అప్పులపై ఈనాడు రామోజీ దిగజారుడు రాతలు
- ఐదు నెలల్లోనే ఏడాది అప్పు అంటూ గగ్గోలు
- బాబు హయాంలో 2018–19లో బడ్జెట్ అనుమతికి మించి అదనంగా రూ.9,546 కోట్లు అప్పు
- బడ్జెట్‌లో పెట్టిన దానికంటే 139 శాతం అదనం
- ఈనాడు రామోజీకి ఇది కనిపించలేదు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తెచ్చిన అప్పు 72.28 శాతమే
- ఇదే నేరమైనట్లు చిత్రీకరిస్తూ ఈనాడులో కథనం



ఫ్యాక్ట్ చెక్

సాక్షి, అమరావతి: 'తప్పులెన్ను వాడు **తన** తప్పులెరుగడు' అన్నది గతం. ఈనాడు **రామోజీ** రావు విషయంలో 'ఒప్పులన్నింటినీ తప్పులనే వాడు తన తప్పులెరుగడు' అంటూ అన్వయించుకోవాల్సి వస్తుంది. ఎందుకంటే.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అహరహం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తూనే అభివృద్ధికీ బాటలు వేస్తున్నారు. అందులో భాగంగా కొంతమేర అప్పులూ తెస్తున్నారు. ఈ అప్పులపై ఈనాడులో తప్పుడు రాతలు రాస్తూ.. రామోజీ గత ప్రభుత్వాలు తెచ్చిన అప్పులను, వాటిని అవి ఏ విధంగా పక్కదారి పట్టించాయన్న విషయాన్ని ఉద్దేశపూర్వకంగా విస్మరించారు. ఏడాదిలో చేయాల్సిన అప్పులు ఐదు నెలల్లోనే అంటూ ఓ దిగజారుడు కథనాన్ని ఈనాడులో అచ్చేశారు. ఇదే రామోజీకి గత చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే చివరి ఏడాది చేసిన భారీ అప్పులు, వాటిని పక్కదారి పట్టించిన వైనం కనిపించలేదు. ఆ తర్వాత వచ్చే ప్రభుత్వాలు చేయాల్సిన అప్పు కూడా చంద్రబాబే చేశారని కాగ్ గణాంకాలు స్పష్టంగా చెప్పినా రామోజీ చూడనట్లే ఉన్నారు. ఎందుకంటే అప్పుడు ఆయన ఇష్టమైన చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు సీఎంగా ఉన్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. ఎప్పుడూ చంద్రబాబే సీఎంగా ఉండాలనే కాంక్ష బలీయంగా ఉన్న రామోజీకి ఆ సీట్లో వైఎస్ జగన్ ఉండటం ససేమిరా ఓర్చుకోలేరు. అందుకే అవే కాగ్ గణాంకాల్లో కేపిటల్ వ్యయం, సామాజిక రంగ వ్యయం ఉన్నా సరే వాటిని మరుగున పరిచేసి కేవలం అప్పులపైనే కథనం అల్లారు. అదేదో మహా తప్పిదమైనట్లు రోత రాతలు రాశారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిబంధనలకు లోబడి, కేంద్ర అనుమతుల మేరకే అప్పులు చేసినప్పటికీ ఈ రుణాలపై రామోజీ పదే పదే విష ప్రచారానికి దిగుతున్నారు.

గత చంద్రబాబు ప్రభుత్వం 2018–19 బడ్జెట్‌లో రూ.24,205 కోట్లు అప్పు చేస్తామని చెప్పి ఏకంగా రూ.34,751 కోట్లు అప్పు చేసింది. అంటే బడ్జెట్‌లో చెప్పిన దానికన్నా రూ.9,546 కోట్లు ఎక్కువగా (139 శాతం అదనంగా) అప్పు చేసినట్లు కాగ్ గణాంకాలే తెలిపాయి. ఇది తప్పు అని రామోజీకి అనిపించలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో చెప్పిన అప్పుల్లో ఆగస్టు నెలాఖరు వరకు 72.28 శాతమే అప్పు చేసింది. అదీ నిబంధనల మేరకే. అంతే కాదు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం ఐదు నెలల్లోనే సామాజిక రంగంపై ఏకంగా రూ.68,012 కోట్లు వ్యయం చేసినట్లు కాగ్ స్పష్టంగా లెక్కగట్టి చెప్పింది. గత చంద్రబాబు ప్రభుత్వం సహా దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వమూ సామాజిక రంగంపై ఇంతగా ఎప్పుడూ ఖర్చు చేయలేదని కాగ్ తేటతెల్లం చేసింది. సామాజిక రంగ వ్యయం అంటే విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, తాగునీటి రంగాలపై చేసే ఖర్చు. ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలివి. ప్రజా సంక్షేమంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉన్న దృఢ సంకల్పానికి నిదర్శనమిది. మరో పక్క బడ్జెట్‌లో కేపిటల్ వ్యయానికి చేసిన కేటాయింపుల్లో కేవలం ఐదు నెలల్లోనే.. అంటే ఆగస్టు వరకు 40.79 శాతం ఖర్చు చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే రెండో స్థానంలో ఉందని కాగ్ వెల్లడించింది. ప్రజా సంక్షేమాన్ని, కేపిటల్ వ్యయాన్ని వక్రీకరిస్తూ తప్పుడు సమాచారం ఇచ్చే స్థాయికి ఈనాడు రామోజీ దిగజారారు.

బాబు తెచ్చిన అప్పులు బండెడు

చంద్రబాబు దిగిపోయే ఆర్థిక సంవత్సరంలో తరువాతి ప్రభుత్వానికి కూడా అప్పు పుట్టనంతగా ముందుగానే రుణాలు తెచ్చేసినా రామోజీ ఒక ముక్క కూడా రాయలేదు. చంద్రబాబు ప్రభుత్వం అదనంగా చేసిన అప్పులను తరువాతి సంవత్సరాల్లో ప్రభుత్వానికి ఇవ్వాల్సిన అప్పుల నుంచి తగ్గిస్తామని కేంద్రం హెచ్చరించినా రామోజీకి తప్పనిపించలేదు. కేవలం వైఎస్ జగన్ సీఎంగా ఉన్నారని, ఆయన ప్రజా సంక్షేమానికి ఎక్కువ ఖర్చు చేస్తున్నారన్న దుగ్ధే రామోజీలో కనిపిస్తోంది.

కాగ్ గణాంకాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు సామాజిక రంగంపై రాష్ట్రాల వ్యయం

రాష్ట్రం	సామాజిక రంగ వ్యయం (రూ.కోట్లలో)
ఆంధ్రప్రదేశ్	68,012
తమిళనాడు	39,581
తెలంగాణ	29,274
కేరళ	20,589

కాగ్ గణాంకాల మేరకే ఈ ఆర్థిక సంవత్సరం ఆగస్టు వరకు బడ్జెట్ కేటాయింపుల్లో కేపిటల్ వ్యయం

రాష్ట్రం	కేటాయింపుల్లో వ్యయం శాతం
తెలంగాణ	49.12
ఆంధ్రప్రదేశ్	40.79
కేరళ	32.44
గుజరాత్	27.24
తమిళనాడు	22.43
కర్ణాటక	10.42

ఐటీ ఉద్యోగుల ముసుగులో | మెట్రోలో టీడీపీ నేతల రభస



హైదరాబాద్ పోలీసులతో టీడీపీ మద్దతుదారుల వాగ్వాదం

- హైదరాబాద్ 'మెట్రో'లో దురుసు ప్రవర్తన
- టీడీపీ నేతలకు షాకిచ్చిన ప్రయాణికులు
- నిరసన కార్యక్రమాలు విజయవాడలో చేసుకోవాలంటూ చీవాట్లు
- అరగంట సేపు మియాపూర్, ఎల్బీనగర్ మెట్రోస్టేషన్‌ల మూసివేత
- పలువురి అరెస్ట్.. కేసు నమోదు

గచ్చిబౌలి (హైదరాబాద్): స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడంపై రభస సృష్టించేందుకు ఐటీ ఉద్యోగుల ముసుగులో టీడీపీ నేతలు ప్రయత్నించగా.. 'మెట్రో' ప్రయాణికులు షాకిచ్చారు. 'లెట్స్ మెట్రో ఫర్ సీబీఎన్' పేరిట టీడీపీ ఐటీ వింగ్‌కు చెందిన వ్యక్తులు మెట్రో రైలులో శనివారం హంగామా చేసేందుకు ప్రయత్నించారు. మెట్రో ప్రయాణికులు తిరగబడటంతో వారి ప్రయత్నాలు బెడిసికొట్టాయి. నల్ల టీషర్ట్‌లు ధరించిన టీడీపీ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టేందుకు రాగా.. వారిని అడ్డుకున్న మియాపూర్ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఐటీ ఉద్యోగుల ముసుగులో టీడీపీ నేతలు మియాపూర్ మెట్రో స్టేషన్‌కు వస్తున్నారన్న ముందస్తు సమాచారంతో టికెట్ కౌంటర్లను మూసివేశారు. వాటిని తెరవాలంటూ టీడీపీ నేతలు ఘర్షణకు దిగారు. దీంతో స్టేషన్‌ను కొంత సేపు మూసివేశారు. నల్ల టీషర్ట్‌లతో వస్తున్న వారిని ఓ వ్యక్తి అడ్డుకుని.. ప్రయాణికులకు ఇబ్బంది ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించడంతో టీడీపీ నాయకులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ప్రయాణికుడు కలగజేసుకుని తనది విజయవాడని, చంద్రబాబు న్యాయ పోరాటం చేస్తున్నారు కదా, ఎక్కడ ఏమి చేయాలో అక్కడే చేయాలని సూచించారు. ఇక్కడికి వచ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించడం తగదని హెచ్చరించాడు. మరికొందరు ప్రయాణికులు కలగజేసుకుని 'వీకెండ్ రోజున భార్యా పిల్లలతో మెట్రోలో వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే ఎలా. మీ నిరసన కార్యక్రమాలకు మెట్రోనే దొరికిందా. సెలవు రోజే దొరికిందా' అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఓపిక ఉంటే విజయవాడలో నిరసన చేయాలి కానీ.. హైదరాబాద్‌లో చేయడం ఏమిటంటూ చికాకు పడ్డారు. దీంతో అసహనానికి గురైన టీడీపీ నేతలు ప్రయాణికులపై రెచ్చిపోయారు. ప్రయాణికులను నోటికొచ్చినట్టు దూషించారు. కాగా, పోలీసులు అమీర్‌పేట్, మియాపూర్ స్టేషన్లలో పలువురిని అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదు చేశారు.

ఎల్బీ నగర్ వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం

కాగా, ఎల్బీనగర్ మెట్రోలో ప్రయాణించేందుకు అనుమతి లేదని తిరిగి బస్సులలో వెళ్లాలని నిరసనకారులకు పోలీసులు సర్ది చెబుతుండగా.. వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం రోడ్డుపై పాదయాత్ర చేసేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. విషయం తెలుసుకున్న ఏపీకి చెందిన తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి ఎల్బీ నగర్ చేరుకుని నిరసనకారులకు మద్దతు తెలపగా.. ఏసీపీ జానకిరెడ్డి, సీఐ అంజిరెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది ఆమెను అడ్డుకుని అక్కడ నుంచి పంపించివేశారు. అయితే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ శనివారం ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా నిరసనకు దిగిన టీడీపీ ఆందోళనకారులపై ఎల్బీ నగర్ పోలీసులు ఐపీసీ 151 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.



మహాలక్ష్మి మహా ఘనత

‘శ్రీ’ సినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం అయిన తమన్నా భాటియా ఆ తరువాత ఎన్నో హిట్ చిత్రాల్లో నటించింది. ‘మిల్కీ బ్యూటీ’గా పేరు గాంచింది. ‘100 పర్సంట్ లవ్’ సినిమాలో వీర వెంకట సత్య సాయి నాగ దుర్గ శేష అవతార సీతా మహాలక్ష్మి’ పాత్రతో ఫస్ట్ క్లాస్ మార్కులు కొట్టేసింది.

తాజాగా మన మహాలక్ష్మి సరికొత్త రికార్డ్ సృష్టించింది.

జపాన్‌కు చెందిన ప్రసిద్ధ బ్యూటీ అండ్ కాస్మెటిక్స్ మల్టీ నేషనల్ కంపెనీ ‘షిసైడో’కు ఫస్ట్ ఇండియన్ బ్రాండ్ అంబాసిడర్‌గా అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకుంది. ఈ ఘనత గురించి తమన్నాను ఆకాశానికి ఎత్తుతూ ఆమె అభిమానులు సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు. ‘అందంతో పాటు ఆత్మవిశ్వాసం ఉండాలి’ అంటుంది తమన్నా. ఆమె విజయపరంపరకు ఇదే ప్రధాన కారణం అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు కదా.



చూపున్న పాట

‘నవ్వినా ఏడ్చినా కన్నీళ్లు వస్తాయి’ అన్నాడు కవి. పట్టలేని ఆనందంలో, ప్రశంసించడానికి మాటలు దొరకని పరిస్థితుల్లో కూడా కన్నీళ్లు వస్తాయి.

మేనుక పొదెల్ పుట్టు అంధురాలు. మంచి గాయకురాలు. ఇండియన్ ఐడల్ 14 సీజన్‌లో ‘లగాన్’ సినిమాలో లతా మంగేష్కర్ పాడిన ‘ఓ పాలన్ హారే’ పాట పాడింది. అద్భుతమైన ఆమె పాట వింటూ జడ్జీలలో ఒకరైన శ్రేయా ఘోషల్ ఏడ్చేసింది. ఈ ఎపిసోడ్ ఇంటర్నెట్‌లో వైరల్ అయింది. వైరల్ కావడం మాట ఎలా ఉన్నా ‘శ్రేయ ఓవర్‌గా రియాక్ట్ అయ్యారు’ అని కొందరు విమర్శించారు.

మరి ఆమె అభిమానులు ఊరుకుంటారా? వాళ్లు ఇలా స్పందించారు...

‘రెండు దశాబ్దాలకు పైగా శ్రేయ మ్యూజిక్ ఇండస్ట్రీలో ఉన్నారు. ఎన్నో జాతీయ అవార్డులు అందుకున్నారు. ఆమెకు ప్రతిభ లేకపోతే ఇలా వచ్చి అలా వెళ్లిపోయేవారు. ఇలాంటి టాలెంటెడ్ సింగర్ గురించి నెగెటివ్ కామెంట్స్ పెట్టడం తగదు’.



ప్లాస్టిక్ బాటిళ్లే స్కూల్ ఫీజులు

అస్సాంలోని పామోహి ప్రాంతంలో ఉన్న ‘అక్షర్ స్కూల్’ ప్రత్యేకత ఏమిటంటే ఈ స్కూల్లో ఫీజులకు బదులు ప్లాస్టిక్ బాటిల్స్ తీసుకుంటారు. పరిమిత శర్మ, మజిన్ ముఖ్తార్ అనే దంపతులు ఈ స్కూల్‌ను స్థాపించారు. ఫీజుల రూపంలో వచ్చిన బాటిల్స్‌ను వివిధ రూపాల్లో పునర్వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్‌ను ఎలా రీసైకిల్ చేయాలో విద్యార్థులకు నేర్పుతున్నారు. నాగాలాండ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి టిమ్‌జెన్ ఈ స్కూల్ గురించి ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన వీడియో వైరల్ అయింది. ‘గుడ్ ఐడియా’ అంటూ నెటిజనులు ప్రశంసలు కురిపించారు.





అమ్మను స్కూటర్‌లో కూచోబెట్టి తిప్పేవాళ్లున్నారు.
కార్లలో తిప్పేవాళ్లున్నారు.
కాని విమానంలో తిప్పేవాళ్లు...
అదీ విమానం నడుపుతూ తిప్పేవాళ్లు కొంచెం అరుదు.
ఈ తల్లికి తన కుమారుడే తను ప్రయాణిస్తున్న ఫ్లయిట్‌కి పైలెట్ అని తెలియదు.
కాని తెలిసి గొప్పగా ఆనందించింది.
మురిసిపోయింది.
నెటిజన్లు బోలెడు ముచ్చటపడ్డారు

కొడుకు ‘ఎత్తు’కు ఎగిరినప్పుడు



అది ఇండిగో విమానం. కొచ్చి నుంచి బయలుదేరబోతోంది. ఒకామె అదే ఫ్లయిట్‌లో చాలా క్యాజువల్‌గా ఎక్కింది. ఇంతలో ‘అమ్మా’ అనే పిలుపు. తిరిగి చూస్తే కాక్‌పిట్ నుంచి బయటికొచ్చి నిలబడిన పైలెట్. ‘హాన్ని.. నువ్వేనా’ అని ఆమె సంబరంగా నోరు తెరిచేసింది. ఎందుకంటే ఆ పైలెట్ ఆమె కొడుకే. అతని పేరు విమల్ శశిధరన్. తను ప్రయాణించే ఫ్లయిట్‌కి కొడుకే పైలెట్ అని తెలిసిన తల్లి సంతోషంగా కొడుకును హగ్ చేసుకుంది. ఆ స్వీట్ సర్‌ప్రయిజ్‌కి మురిసిపోయింది.

కొచ్చికి చెందిన విమల్ శశిధరన్ ఇదంతా వీడియో తీయించి ఇన్‌స్టాలో పోస్ట్ చేశాడు. ‘ఇలాంటి క్షణాలే జీవితాన్ని అత్యద్భుతం చేస్తాయి’ అని కామెంట్ చేశాడు. ఆ వీడియోలో కన్నకొడుకు ఉన్నతి చూసి గర్వపడే తల్లిని, తల్లిని ఆనందపరిచే కొడుకును చూసి నెట్‌లోకం పులకించింది. కామెంట్లు, లైక్‌లు మామూలే. ‘మీ అమ్మ వయసులో చిన్నదిగా కనిపిస్తోంది. పిల్లలు బాగా చూసుకుంటే తల్లిదండ్రుల వయసు తగ్గుతుంది’ అని ఒకరు రాస్తే ‘ఆ అమ్మ నవ్వు ఎంత బాగుంది’ అని మరొకరు రాశారు. ఏమైనా అమ్మను విమానంలో కూచోబెట్టి తానే నడిపి తిప్పే అదృష్టం ఎంతమందికొస్తుంది చెప్పండి.





సినిమాల అట్ల... సూరత్‌ల ఇట్ల

అమెరికన్ సైన్స్ ఫిక్షన్, యాక్షన్, కామెడీ ఫిల్మ్ ‘మెన్ ఇన్ బ్లాక్’లో ఏజెంట్స్ కె అండ్ జె ఉపయోగించే గైరోసైకిల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ‘అంత కాకపోయినా నా లెవెల్లో నేను’ అన్నట్లుగా గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన ఒక వ్యక్తి గైరోసైకిల్‌ను పోలిన సెల్ఫ్–మేడ్ వాహనంతో రోడ్ల మీద చక్కర్లు కొడుతున్నాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఈ వీడియో వైరల్‌గా మారింది.

‘కాక ఈజ్ టైమ్ ట్రావెలర్ ఫ్రమ్ ఫ్యూచర్’ అని ఒకరు ప్రశంసా పూర్వకంగా కామెంట్ పెడితే, ‘వర్షం పడినప్పుడు రోడ్డు మీది బురద నెత్తి మీద పడడం ఖాయం’ అని మరొకరు వెక్కిరించారు.

వైరల్

వినోద్ ఖన్నా ఆ రోజు అలా ఎందుకు మాయం అయ్యాడు?!

78 సంవత్సరాల వయసులో ఇన్‌స్టాగ్రామ్‌లోకి అడుగు పెట్టి అందరినీ ఆశ్చర్యపరిచింది ప్రసిద్ధ బాలీవుడ్ నటి సైరాభాను. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సందర్భానుసారంగా తన జ్ఞాపకాలను సినిమా ప్రేమికులతో పంచుకుంటోంది. తాజాగా వినోద్ ఖన్నా గురించి కొన్ని జ్ఞాపకాలను రాసింది. వాటిలో నుంచి రెండు... ‘ఆరోప్ సినిమాలోని సీన్ కోసం నేను, వినోద్, జానీవాకర్ భయ్యా రిహార్సల్స్ చేస్తున్నాం, సాహెబ్(దిలిప్ కుమార్) స్టూడియోలోకి అడుగు పెట్టే సమయానికి వినోద్ మాయమయ్యాడు. సాహెబ్ వెళ్లిన తరువాతగానీ రాలేదు. ఇప్పటి వరకు ఎక్కడ ఉన్నావు? అని అడిగితే... ది మాస్టర్ ఆఫ్ యాక్టింగ్ ముందు నేను నటించగలనా? వణుకు రావడం ఖాయం. అందుకే మాయమయ్యాను అని చెప్పాడు వినోద్’. ‘కెరీర్ పీక్‌లో ఉన్నప్పుడు వినోద్ ఓషో శిష్యుడిగా మారి తన అభిమానులను, ఇండస్ట్రీని షాక్‌కు గురి చేశాడు. నీకు అద్భుతమైన భవిష్యత్ ఉంది. దయచేసి సినిమాలకు విరామం ఇవ్వవద్దు. అక్కడికి వెళ్లవద్దు అని ఎన్నోసార్లు చెప్పాను’



సినిమా

ఆస్కార్ రేసులో...



● అక్షయ్ కుమార్

ఆస్కార్ రేసులో హిందీ చిత్రం ‘మిషన్ రాణిగంజ్’ను ప్రవేశపెట్టారు. టినూ సురేష్ దేశాయ్ దర్శకత్వంలో అక్షయ్ కుమార్, పరిణీతీ చోప్రా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం ‘మిషన్ రాణిగంజ్’. ఈ నెల 6న విడుదలైన ఈ సినిమా వసూళ్ల పరంగా చెప్పుకోదగ్గ విధంగా లేనప్పటికీ మేకింగ్ పరంగా మెప్పించింది. పశ్చిమ బెంగాల్‌లోని ఓ బొగ్గు గనిలో వరదలు సంభవించినప్పుడు జస్వంత్ సింగ్ గిల్ అనే ఇంజనీర్ 65 మంది కార్మికులను ఏ విధంగా రక్షించాడు? అన్నదే ఈ చిత్రకథ. జస్వంత్ సింగ్ గిల్‌గా అక్షయ్ కుమార్ నటించారు. ఇక 96వ ఆస్కార్ అవార్డ్స్ పోటీకి జనరల్ కేటగిరీలో ఇండిపెండెంట్‌గా ఆస్కార్ నామినేషన్ కోసం ఈ చిత్రం యూనిట్ దరఖాస్తు చేసిందని బాలీవుడ్ టాక్. ఇదే తరహాలో ‘ఆర్ఆర్ఆర్’ చిత్రం కూడా ఆస్కార్ రేసులో నిలిచి, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో అవార్డు గెలుచుకుంది. మరి.. ‘మిషన్ రాణిగంజ్’కు ఆస్కార్ నామినేషన్ దక్కుతుందా? నామినేషన్ దక్కించుకుంటే.. ‘ఆర్ఆర్ఆర్’ ఆస్కార్‌ని తీసుకువచ్చినట్లే ఈసారి ఈ సినిమా తెస్తుందా? అనేది 2024 మార్చిలో తెలిసిపోతుంది. మార్చి 10న ఆస్కార్ అవార్డుల ప్రదానం జరగనుంది. మరోవైపు ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో నామినేషన్ కోసం మలయాళ చిత్రం ‘2018’ పోటీలో ఉన్న విషయం తెలిసిందే.

పొలిమేర 3 ఉంటుంది

– నిర్మాత ‘బన్నీ’ వాసు


● కార్తికేయ, ‘సత్యం’ రాజేశ్, హరీష్ శంకర్, ‘బన్నీ’ వాసు

‘సత్యం’ రాజేశ్, డా. కామాక్షీ భాస్కర్ల, ‘గెటప్’ శ్రీను, రాకేందు మౌళి, బాలాదిత్య ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం ‘మా ఊరి పొలిమేర 2’. డా. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో గౌరు గణబాబు సమర్పణలో గౌరీకృష్ణ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ హక్కులను పంపిణీదారుడు వంశీ నందిపాటి సొంతం చేసుకున్నారు. ఈ చిత్రం నవంబరు 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన వేడుకకు అతిథులుగా హాజరైన దర్శకుడు హరీష్ శంకర్, హీరో కార్తికేయ, నిర్మాత ‘బన్నీ’ వాసు ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్తికేయ మాట్లాడుతూ– ‘‘ఈ తరహా సినిమాలను థియేటర్స్‌లో చూస్తే ఆడియన్స్ కొత్త అనుభూతికి లోనవుతారు’’ అన్నారు. ‘‘పొలిమేర 1’ మాదిరి ‘పొలిమేర 2’ కూడా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నాను’’ అన్నారు హరీష్ శంకర్. ‘‘ఫస్ట్ పార్ట్ చూడనివారికి కూడా ‘పొలిమేర 2’ స్క్రీన్‌ప్లే అర్థం అవుతుంది. ‘పొలిమేర 3’ కూడా ఉంటుంది’’ అన్నారు ‘బన్నీ’ వాసు. ‘‘ఈ సినిమా అందరికీ నచ్చుతుంది’’ అన్నారు వంశీ నందిపాటి. ‘‘పొలిమేర’కు మించి ‘పొలిమేర 2’ ఉంటుంది. సినిమా విజయంపై మాకు పూర్తి నమ్మకం ఉంది’’ అన్నారు ‘సత్యం’ రాజేశ్, గౌరీకృష్ణ, అనిల్ విశ్వనాథ్.


● సోమ సుందరం, మెహరీన్, విక్రాంత్, హేషమ్

నా మూడేళ్ల కల స్పార్క్

– విక్రాంత్

విక్రాంత్ హీరోగా పరిచయం అవుతూ, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం ‘స్పార్క్ ఎల్.ఐ.ఎఫ్.ఈ’. మెహరీన్, రుక్సార్ థిల్లాన్ హీరోయిన్లు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం నవంబరు 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విక్రాంత్ మాట్లాడుతూ – ‘‘నాకు సినిమాలంటే ఇష్టం. అమెరికాలో జాబ్ చేస్తున్న క్రమంలో సంపాదనలో పడి కలను మర్చిపోకూడదని ఈ సినిమా తీశాను. ఏడాదిన్నర పాటు ‘స్పార్క్’ కథ రాసుకుని, కష్టపడి మరో ఏడాదిన్నర పాటు ఈ సినిమాను నిర్మించాం. ‘స్పార్క్’ నా మూడేళ్ల కల. యాక్షన్, థ్రిల్, లవ్, కామెడీ, డ్రామా.. అన్ని అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. యూనివర్సల్ అప్పీల్ ఉన్న మల్టీజానర్ ఫిల్మ్ ఇది’’ అన్నారు. ‘‘ఈ చిత్రంలో నా పాత్ర కొత్తగా ఉంటుంది’’ అన్నారు తమిళ నటుడు గురు సోమసుందరం. ‘‘టైటిల్‌కు తగ్గట్టే మా సినిమా ‘స్పార్క్’లా ఉంటుంది’’ అన్నారు మెహరీన్. ‘‘ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలకు మంచి స్పందన వస్తుండటం హ్యాపీ’’ అన్నారు చిత్ర సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్.


● గౌతమి, రాజేంద్ర ప్రసాద్

నా కెరీర్‌లో స్పెషల్ ఫిల్మ్ ఇది

– రాజేంద్ర ప్రసాద్

రాజేంద్ర ప్రసాద్, గౌతమి ప్రధాన పాత్రధారులుగా రాజ్ మదిరాజు దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘#కృష్ణారామా’. వెంకట కిరణ్, కుమార్ కళ్లకూరి, హేమ మాధురి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 22 నుంచి ఈటీవీ విన్ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా టీజర్ రిలీజ్ వేడుకలో రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ– ‘‘సోషల్ మీడియా నేపథ్యంలో ఓ రిటైర్డ్ ఓల్డ్ పెయిర్ కోణంలో సాగే చిత్రం ఇది. అన్ని తరాల ప్రేక్షకులకు తగ్గట్లుగా నటించే అవకాశాలు నాకు వస్తుండటం నా అదృష్టం. ఈ తరానికి చెందిన కథ ఇది. నా కెరీర్‌లో స్పెషల్ ఫిల్మ్’’ అన్నారు. ‘‘మోడ్రన్ సబ్జెక్ట్‌తో రూపొందిన చిత్రం ఇది’’ అన్నారు గౌతమి. ‘ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుంది’’ అన్నారు రాజ్ మదిరాజు.

మార్టిన్ వస్తున్నాడు


● సంపూర్ణేష్

సంపూర్ణేష్ బాబు టైటిల్ రోల్‌లో వీకే నరేశ్, శరణ్య ప్రదీప్, వెంకటేశ్ మహా కీలక పాత్రల్లో నటించిన చిత్రం ‘మార్టిన్ లూథర్ కింగ్’. పూజ కొల్లూరు దర్శకత్వంలో ఎస్. శశికాంత్, చక్రవర్తి రామచంద్ర నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న రిలీజ్ కానుంది. తెలుగు రాష్ట్రాల్లో నిర్మాత ‘దిల్’ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పంపిణీ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ‘‘స్థానికంగా చెప్పులు కుట్టే వ్యక్తి కథే ఈ చిత్రం. అతని గ్రామంలో ఎన్నికలు వచ్చినప్పుడు, అతని ఓటు విజేతను నిర్ణయించే పరిస్థితులు ఏర్పడినప్పుడు, ఆ వ్యక్తి జీవితం రాత్రికి రాత్రే ఏ విధంగా మలుపు తిరిగింది? అనేది ఈ చిత్రం ప్రధానాంశం’’ అని యూనిట్ పేర్కొంది.

హెల్త్

WORLD TRAUMA DAY

అకస్మాత్తు ప్రమాదాలూ... అవసరమైన చికిత్సలు!



జీవితం అనిశ్చితం. ఎప్పుడే ప్రమాదం జరుగుతుందో తెలియదు. అకస్మాత్తుగా ఏదో రోడ్డు ప్రమాదానికో గురై గాయాలు కావచ్చు. అనుకోకుండా మంటలు చెలరేగి చర్మం కాలవచ్చు. హఠాత్తుగా వర్క్‌ప్లేస్‌లోనో లేదా పెద్దవయసువారు బాత్‌రూమ్‌లోనో పడిపోయి, గాయం కావచ్చు. ఇలా అనుకోకుండా ప్రమాదం జరగడం, యాక్సిడెంటల్‌గా బాధలకు గురికావడాన్ని వైద్య పరిభాషలో ‘ట్రామా’ కేసులుగా పరిగణిస్తారు. ఇలాంటి ప్రమాదాలప్పుడు అనుసరించాల్సిన మార్గదర్శకాలపై అవగాహన కోసం ప్రతి ఏడాదీ అక్టోబరు 17వ తేదీని ‘వరల్డ్ ట్రామా డే’గా నిర్వహిస్తుంటారు. ప్రమాద సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలూ, అందించాల్సిన ప్రథమ చికిత్సలపై అవగాహన కోసం ఈ కథనం.

సాధారణంగా రోడ్డు ప్రమాదాల్లోనే ట్రామా కేసులెక్కువ. దీనివల్ల తలకు గాయాలు, ఎముకలు విరగడాలు వంటివి జరుగుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డం వల్ల ఏటా 50 లక్షల మంది మృతిచెందుతున్నారు. ప్రతి ఆరు సెకండ్లకు మరణం సంభవిస్తోంది. ఇలా మన దేశంలో ఏటా 10 లక్షల మంది మృతిచెందడంతో పాటు రెండు కోట్ల మంది ఆసుపత్రుల పాలవుతున్నారు. యువతలో సంభవించే మరణాల్లో రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందేవారూ, అందునా 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసువారే ఎక్కువ.

యాక్సిడెంట్లలో లేదా పెద్ద వయసు కారణంగా తలకు గాయాలు, ఎముకలు విరగడాలు

రోడ్డు లేదా ఇతరత్రా ప్రమాదాల్లో తలకు గాయం కావడం మామూలే. పెద్దవయసు వారిలో మజిల్‌మాస్ తగ్గడం, కాళ్లలో స్పర్శ జ్ఞానం మందగించడం, అకస్మాత్తుగా స్పృహ తప్పడం, అకస్మాత్తుగా బీపీ తగ్గిపోవడం, కొందరిలో పక్షవాతం, పార్కిన్‌సన్స్ డిసీజ్ వంటి కారణాలతో పడిపోతే తలకు గాయాలు, ఎముకలు... ప్రధానంగా తుంటి ఎముక వంటివి విరగడం లాంటి ప్రమాదాలు జరగవచ్చు.

ముందుగా పరిశీలించాల్సిన లక్షణాలు...

● స్పృహ కోల్పోవడం ● ఫిట్స్ రావడం ● రెండు, అంతకన్నా ఎక్కువ వాంతులు కావడం ● చెవి, ముక్కులోంచి రక్తం రావడం. ● ప్రమాదానికి ముందు మొదలుకొని 30 నిమిషాల లోపు జరిగిన సంఘటనలు గుర్తులేకపోవడం.

తలకు గాయాలు తక్షణ సాయాలు

ముందుగా అంబులెన్స్ ద్వారా పారామెడికల్ లేదా ఎమర్జెన్సీ వైద్య సిబ్బంది నుంచి సహాయం అందాలి. ఆసుపత్రికి తీసుకొచ్చాక ఎమర్జెన్సీలోనే చికిత్స ప్రారంభం కావాలి. ఎందుకంటే మెదడుకు జరిగిన నష్టాన్ని మళ్లీ భర్తీ చేయడం కష్టం కాబట్టి చికిత్స వీలైనంత త్వరగా అందాలి. ● రక్తస్రావం అవుతుంటే దాన్ని ఆపాలి.

రోడ్డు ప్రమాదాలూ.. ప్రథమ చికిత్స

● **సహాయం కోసం పిలవడం (కాల్ ఫర్ హెల్ప్):** దీనివల్ల సమీప హాస్పిటల్‌కు బాధితుల్ని వీలైనంత త్వరగా తరలించడానికి వీలవుతుంది. దగ్గర్లోని ఆసుపత్రి వివరాలను, అంతకంటే ప్రధానంగా అంబులెన్స్ నంబర్లను అందుబాటులో ఉంచుకోవడం మంచిది.



● **సీన్ సేఫ్టీ:** బాధితులను పక్కన చేర్చే సమయంలో అక్కడ సురక్షితంగా ఉందా అన్నది చూసుకోవాలి. ఉదా: ప్రమాద బాధితుల్ని రోడ్డు మధ్యన ఉంచడం కంటే ఓ పక్కగా తీసుకురావడం సురక్షితం.



● **తలను కదల్చకుండా ఉంచడం (హెడ్ ఇమ్మొబిలైజేషన్):** తలను కదల్చకుండా ఉంచాలి. ఎందుకంటే... తలకు గాయాలైన సందర్భాల్లో మెడకూ, వెన్నుపూసకూ గాయాలైనప్పుడు, తలను కదల్చకుండా ఉంచడం వల్ల వెన్నుపూసలకు సంబంధించిన అనర్థాలను నివారించినట్లు అవుతుంది.

● **రక్తస్రావాన్ని అరికట్టడం:** రక్తస్రావం జరగడం... రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయాలకు దారితీసే ప్రధాన అంశం. అందుకే రక్తస్రావాన్ని అరికట్టడం... రోడ్డు ప్రమాద చికిత్సలో చాలా కీలకమైన అంశం. అందుకోసం చేయాల్సినవి...

● రక్తస్రావానికి కారణమైన గాయం ఏదైనా ఉందేమో పరిశీలించాలి. గాయం కనిపిస్తే, దానిపై తగినంత ఒత్తిడితో రక్తస్రావం ఆగేలా చేయాలి. శుభ్రమైన గుడ్డ లేదా గాజుగుడ్డను కూడా ఇందుకు ఉపయోగించవచ్చు. గాయంపై శుభ్రమైన గుడ్డతో రెండు చేతులతో ఒత్తిడి కలిగిస్తూ పదినిమిషాలు అలాగే ఉంచాలి.


డా॥ రాహుల్ కట్టా, ట్రామా కేర్ స్పెషలిస్ట్

టూర్నికేట్: ఒకవేళ పైన చెప్పినట్టు పదినిమిషాల పాటు ఒత్తిపట్టినా రక్తం ఆగకపోతే ఏదైనా గుడ్డతో గాయంపై రక్తం ఆగేందుకు గట్టిగా కట్టుకట్టి, అలా ఎంతసేపు కట్టి ఉంచారో వైద్య బృందాలకు తెలపాలి. అయితే ఇలా గట్టిగా ఒత్తిపట్టి ఉంచడమన్నది కాళ్లు లేదా చేతుల విషయంలోనే జరగాలి తప్ప శరీర భాగాల్లోని మిగతా చోట్ల చేయకూడదు.

కంటి గాయాలు

కంటికి అనేక రకాలుగా గాయాలయ్యే అవకాశముంది. రైతులు పొలాల్లో, డొంకల్లో నడిచేప్పుడు ముళ్ల చెట్లు, తుప్పలు కంటికి కొట్టుకోవడం, ఇటుక, ఇసకలారీల్లోంచి పార్టికిల్స్ వచ్చి కళ్లలో పడటం, రాత్రి ప్రయాణాల్లో పురుగులు కళ్లకు కొట్టుకోవడం, వంటి ప్రమాదాలు జరిగి, కళ్లు గాయపడవచ్చు. ఇక పిల్లల విషయంలో బంతి / షటిల్‌కాక్ వేగంగా ఎగిరొచ్చి కంటికి ఢీకొనవచ్చు.

పరిశీలించాల్సిన లక్షణాలు...

● కన్నునొప్పి, కంటివాపు ● కంట్లో ఏదైనా పడినట్లు (ఫారిన్ బాడీ) అనిపించడం ● మసగ్గా కనిపించడం ● ఏమీ కనిపించకపోవడం

అందించాల్సిన ప్రథమ చికిత్సలు

● పొలాల్లో మందు పిచికారి చేస్తున్నప్పుడు కంట్లో పడితే, దాని ప్రభావం తగ్గించడం కోసం నీళ్లతో కంటిని కడగాలి. ● రోడ్డు ప్రమాణంలో ఫుల్ ఫేస్ హెల్మెట్ వాడాలి. ● బంతి/షటిల్‌కాక్ కళ్లకు తగలగానే వెంటనే డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాలి. ● ఒక గ్లాసు నీళ్లు తీసుకుని, కన్ను ముంచి, రెప్పలను ఆడిస్తూ ఉండాలి. కొద్ది కొద్దిసేపటికి ఈ నీళ్లను మారుస్తూ ఉండాలి. ● కంటి డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లేలోపు కంటిని ఎట్టిపరిస్థితుల్లో నలపకూడదు.

కాలిన గాయాలు... తీసుకోవాల్సిన జాగ్రత్తలు

● గాయం కాగానే... కంగారు పడకుండా దానిపై నీళ్లు ధారగా పడేలా చూడాలి. అలా కనీసం 10 నిమిషాల పాటు, మంట తగ్గేవరకు కడగాలి. ● కాలినప్పుడు బట్ట చర్మానికి అంటుకుంటే దాన్ని తీయకూడదు. డాక్టర్ మాత్రమే దాన్ని తొలగిస్తారు. ● కాలిన గాయలపై ‘క్లింగ్ ర్యాప్’ (తినే పదార్థాలపై కప్పే ట్రాన్స్‌పరెంట్ షీట్)తో చుట్టడం గానీ లేదా కప్పడం గానీ చేయాలి. ● గాయాన్ని కడగడానికి గది ఉష్ణోగ్రతతో ఉన్న నీళ్లనే వాడాలి. ఐస్ వాటర్ వద్దు. ● కాలిన గాయం మందం... మన అరచేయి మందంలో సగానికంటే ఎక్కువగా ఉన్నప్పుడూ లేదా రసాయనాల వల్ల కాలిన గాయమైతే బాధితుల్ని వెంటనే డాక్టరు దగ్గరికి తీసుకెళ్లాలి. ● గాయాన్ని ఎప్పుడూ రుద్దకూడదు. ● గాయాలపై పసుపు, పేస్టు, నెయ్యి వంటివి రాయకూడదు.



కోహ్లి 'జెర్సీ' మారింది!

పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కోహ్లి కాస్త గందరగోళానికి కేంద్రంగా మారాడు. మైదానంలోకి దిగినప్పుడు అతను వేసుకున్న జెర్సీ సహచరుల జెర్సీకంటే భిన్నంగా ఉండటంతో సమస్య మొదలైంది. సాధారణంగా టీమ్ కిట్ స్పాన్సర్ 'అడిడాస్'కు సంబంధించిన మూడు అడ్డగీతలు మన ఆటగాళ్ల జెర్సీల భుజాలపై తెల్ల రంగులో కనిపిస్తాయి. కానీ వరల్డ్ కప్ కోసం ప్రత్యేకంగా సిద్ధం చేసిన జెర్సీపై త్రివర్ణ పతాకాన్ని పోలిన రంగులతో ఈ గీతలు కనిపిస్తాయి. అయితే కోహ్లి తెలుపు గీతల టీ షర్ట్‌తోనే వచ్చేశాడు. ఆరు ఓవర్లు ముగిసేవరకు దీనిని ఎవరూ గుర్తించలేదు. ఆ తర్వాత విషయం తెలియడంతో కోహ్లి ఏడో ఓవర్‌లో డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి జెర్సీని మార్చుకొని తర్వాతి ఓవర్లో గ్రౌండ్‌లోకి వచ్చాడు.

3.5 కోట్ల వీక్షకులు! డిస్నీ హాట్‌స్టార్ రికార్డు

భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన వరల్డ్‌కప్ మ్యాచ్ మొబైల్ స్ట్రీమింగ్‌లో కొత్త రికార్డు సృష్టించింది. ఒకదశలో మ్యాచ్‌ను ఒకేసారి గరిష్టంగా 3.5 కోట్ల మంది వీక్షకులు చూసినట్లు డిస్నీ హాట్‌స్టార్ ప్రకటించింది. ఈ ఏడాది చెన్నై, గుజరాత్ మధ్య జరిగిన ఐపీఎల్ ఫైనల్‌ను 3.2 కోట్ల మంది ఏకసమయంలో చూడగా... ఇప్పుడు ఆ రికార్డును తాజా ప్రపంచకప్ మ్యాచ్ బద్దలు కొట్టింది.

ప్రపంచకప్‌లో నేడు

ఇంగ్లండ్ X అఫ్గానిస్తాన్
వేదిక: న్యూఢిల్లీ

మధ్యాహ్నం 2 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
భారత్	3	3	0	6	1.821
న్యూజిలాండ్	3	3	0	6	1.604
దక్షిణాఫ్రికా	2	2	0	4	2.360
పాకిస్తాన్	3	2	1	4	-0.137
ఇంగ్లండ్	2	1	1	2	0.553
బంగ్లాదేశ్	3	1	2	2	-0.699
శ్రీలంక	2	0	2	0	-1.161
నెదర్లాండ్స్	2	0	2	0	-1.800
ఆస్ట్రేలియా	2	0	2	0	-1.846
అఫ్గానిస్తాన్	2	0	2	0	-1.907

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే.-నెట్ రన్‌రేట్

"మా బౌలర్లే ఈ రోజు మ్యాచ్ ఫలితాన్ని శాసించారు. పాక్ కనీసం 290 వరకు వెళుతుందనుకుంటే 191 పరుగులకే కట్టడి చేయడం అద్భుతం. బౌలర్లంతా సమష్టిగా సత్తా చాటారు. అందరూ అన్ని రోజుల్లో బాగా ఆడలేరు. మనదైన రోజును మరో అవకాశం ఇవ్వకుండా చెలరేగిపోవాలి. నేను అదే పని చేశాను. కెప్టెన్‌గా కూడా నాపై అదనపు బాధ్యత ఉంది. ఈ మ్యాచ్‌లో కూడా పాక్‌ను మేం మరో ప్రత్యర్థిగానే చూశాం తప్ప ఎలాంటి ప్రత్యేకత లేదు. మేం గత రికార్డును పట్టించుకోలేదు. ప్రపంచకప్‌లోకి అడుగు పెట్టక ముందే జట్టులో అందరికీ తమ బాధ్యతలపై స్పష్టత ఉంది. అందుకే అందరూ తమదైన పాత్ర పోషిస్తున్నారు. అయితే ఈ విజయంతో మేమేమీ అతిగా ఉప్పొంగిపోవడం లేదు. టోర్నీలో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి కాబట్టి జాగ్రత్తగా ముందుకు వెళ్లాలి.

–రోహిత్ శర్మ, భారత కెప్టెన్



రిజ్వాన్‌ను అవుట్ చేశాక బుమ్రా సంబరం

'అష్ట' దిగ్బంధనం

ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై భారత్‌కు ఎనిమిదో విజయం

మరోసారి అదరగొట్టిన టీమిండియా | 7 వికెట్ల తేడాతో పాక్ చిత్తు | చెలరేగిన రోహిత్, బౌలర్లు | గురువారం బంగ్లాదేశ్‌తో భారత్ మ్యాచ్

వన్డే వరల్డ్ కప్‌లో లెక్క మారలేదు. 31 ఏళ్లుగా పాకిస్తాన్‌పై వేర్వేరు వేదికల్లో కనిపించిన ఆధిపత్యం అహ్మదాబాద్‌లోనూ కొనసాగింది. ఫేవరెట్‌గా భావించిన భారత జట్టు అన్ని రంగాల్లో చెలరేగి పాక్‌ను ఊపిరాడనీయకుండా చేసింది. ఒకవైపు భారత బౌలర్లంతా సమష్టిగా చెలరేగుతుంటే... మరోవైపు లక్ష మంది జనం 'భారత్ మాతాకీ జై' అంటూ హోరెత్తిస్తుంటే... మైదానంలో దాయాది జట్టు బెంబేలెత్తిపోయింది... బ్యాటింగ్‌లో కనీస స్థాయి ప్రదర్శన కూడా ఇవ్వలేక... కనీసం 200 పరుగులు కూడా చేయలేక కుప్పకూలింది... ఆపై మొదటి బంతి నుంచే ఇండియా జోరు మొదలైంది... సిక్సర్లతో చెలరేగిపోతున్న రోహిత్ శర్మను నిలువరించలేక పాక్ బౌలర్లు చేతులెత్తేయగా మరో అలవోక విజయం మన ఖాతాలో చేరింది. ఏకంగా 19.3 ఓవర్లు మిగిలి ఉండగానే మ్యాచ్‌ను ముగించిన టీమిండియా వరల్డ్ కప్‌లో చిరకాల ప్రత్యర్థిపై తన అజేయ రికార్డును ఘనంగా నిలబెట్టుకుంది. 8-0తో సంపూర్ణ ఆధిక్యాన్ని ప్రదర్శించింది.

స్కోరు వివరాలు

పాకిస్తాన్ ఇన్నింగ్స్: షఫీక్ (ఎల్బీ) (బి) సిరాజ్ 20; ఇమామ్ (సి) రాహుల్ (బి) పాండ్యా 36; బాబర్ ఆజమ్ (బి) సిరాజ్ 50; రిజ్వాన్ (బి) బుమ్రా 49; షకీల్ (ఎల్బీ) (బి) కుల్దీప్ 6; ఇఫ్తికార్ (బి) కుల్దీప్ 4; షాదాబ్ (బి) బుమ్రా 2; నవాజ్ (సి) బుమ్రా (బి) పాండ్యా 4; హసన్ (సి) గిల్ (బి) జడేజా 12; షాహిన్ అఫ్రిది (నాటౌట్) 2; రవూఫ్ (ఎల్బీ) (బి) జడేజా 2; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (42.5 ఓవర్లలో ఆలౌట్) 191. వికెట్ల పతనం:** 1-41, 2-73, 3-155, 4-162, 5-166, 6-168, 7-171, 8-187, 9-187, 10-191. **బౌలింగ్:** బుమ్రా 7-1-19-2, సిరాజ్ 8-0-50-2, పాండ్యా 6-0-34-2, కుల్దీప్ 10-0-35-2, జడేజా 9.5-0-38-2, శార్దుల్ 2-0-12-0.

భారత్ ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (సి) ఇఫ్తికార్ (బి) షాహిన్ 86; గిల్ (సి) షాదాబ్ (బి) షాహిన్ 16; కోహ్లి (సి) నవాజ్ (బి) హసన్ అలీ 16; అయ్యర్ (నాటౌట్) 53; కేఎల్ రాహుల్ (నాటౌట్) 19; ఎక్స్‌ట్రాలు 2; **మొత్తం (30.3 ఓవర్లలో 3 వికెట్లకు) 192. వికెట్ల పతనం** : 1-23, 2-79, 3-156. **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 6-0-36-2, హసన్ అలీ 6-0-34-1, నవాజ్ 8.3-0-47-0, రవూఫ్ 6-0-43-0, షాదాబ్ 4-0-31-0.



శ్రేయస్ అయ్యర్



కుల్దీప్



రోహిత్ శర్మ

అహ్మదాబాద్: ప్రపంచకప్‌లో తిరుగులేకుండా దూసుకుపోతున్న భారత జట్టు వరుసగా మూడో విజయంతో 'హ్యాట్రిక్' నమోదు చేసింది. పటిష్టమైన టీమిండియా అంచనాలకు అనుగుణంగా చెలరేగి పాకిస్తాన్‌పై ఏకపక్ష విజయాన్ని అందుకుంది. శనివారం నరేంద్ర మోదీ స్టేడియంలో ఎలాంటి హోరాహోరీ, పోటాపోటీ లేకుండా సాగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 42.5 ఓవర్లలో 191 పరుగులకే ఆలౌటైంది. కెప్టెన్ బాబర్ ఆజమ్ (58 బంతుల్లో 50; 7 ఫోర్లు), మొహమ్మద్ రిజ్వాన్ (69 బంతుల్లో 49; 7 ఫోర్లు) మినహా ఇతర బ్యాటర్లంతా విఫలమయ్యారు. ఒకదశలో 155/2తో మెరుగైన స్థితిలో కనిపించిన పాక్ 36 పరుగుల తేడాలో 8 వికెట్లు కోల్పోయింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జస్‌ప్రీత్ బుమ్రా (2/19) రెండు కీలక వికెట్లు తీయగా... పాండ్యా, కుల్దీప్, జడేజా, సిరాజ్ కూడా తలా 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం భారత్ 30.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 192 పరుగులు సాధించి గెలిచింది. కెప్టెన్ రోహిత్ శర్మ (63 బంతుల్లో 86; 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) దూకుడైన బ్యాటింగ్‌తో భారత్ గెలుపును సులువుగా మార్చగా... శ్రేయస్ అయ్యర్ (62 బంతుల్లో 53 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధసెంచరీతో ఫామ్‌లోకి వచ్చాడు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను గురువారం పుణేలో బంగ్లాదేశ్‌తో ఆడుతుంది.



బాబర్ ఆజమ్ బౌల్డ్



సిరాజ్



హార్దిక్ పాండ్యా



జడేజా

ఆ భాగస్వామ్యం మినహా...

పాకిస్తాన్ తమ ఇన్నింగ్స్‌ను సానుకూలంగానే ప్రారంభించింది. ఓపెనర్లు ఇమామ్ ఉల్ హక్ (38 బంతుల్లో 36; 6 ఫోర్లు), అబ్దుల్లా షఫీక్ (20) ఒత్తిడికి లోనుకాకుండా చక్కటి షాట్లతో పరుగులు రాబట్టారు. అయితే షఫీక్‌ను సిరాజ్ ఎల్బీగా అవుట్ చేయడంతో పాక్ తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇమామ్‌ను పాండ్యా వెనక్కి పంపించాడు. ఈ దశలో జట్టును ఆదుకునే బాధ్యత సీనియర్లు బాబర్, రిజ్వాన్‌లపై పడింది. జడేజా తన తొలి ఓవర్లోనే రిజ్వాన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నా... బ్యాటర్ రివ్యూలో అది నాటౌట్‌గా తేలింది. ఇద్దరు బ్యాటర్లు జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను నిర్మించే ప్రయత్నం చేశారు. భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ వీరిద్దరు మూడో వికెట్‌కు 82 పరుగులు జోడించారు. ఈ క్రమంలో 57 బంతుల్లో బాబర్ అర్ధసెంచరీ పూర్తయింది. అయితే సిరాజ్ వేసిన చక్కటి బంతి స్టంప్స్ పైభాగాన్ని తాకడంతో బాబర్ అదే స్కోరు వద్ద నిరాశగా నిష్క్రమించాడు. అంతే... ఆ వికెట్ తర్వాత పాక్ పతనం వేగంగా సాగింది. కుల్దీప్ ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీసి దెబ్బ కొట్టగా, బుమ్రా ఆఫ్‌కటర్‌కు రిజ్వాన్ బౌల్డ్ కావడంతో భారీ స్కోరుపై పాక్ ఆశలు వదులుకుంది. మిగిలిన నాలుగు వికెట్ల లాంఛనాన్ని పూర్తి చేయడానికి భారత్‌కు ఎంతో సమయం పట్టలేదు. పాకిస్తాన్‌పై 2011 వరల్డ్ కప్ సెమీఫైనల్ (మొహాలిలో) తరహాలోనే భారత్ తరఫున ఐదుగురు బౌలర్లు తలా 2 వికెట్లు పంచుకోవడం విశేషం.

మెరుపు బ్యాటింగ్...

డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్, వైడ్ లాంగాన్, మిడాన్, కవర్స్, స్క్వేర్ లెగ్, డీప్ మిడ్ వికెట్... రోహిత్ శర్మ అలవోకగా వేర్వేరు దిశల్లో బాదిన ఆరు సిక్సర్లు ఇవి! స్వల్ప లక్ష్యాన్ని భారత్ ఛేదించేందుకు సిద్ధమైన తరుణంలో స్టేడియంలోని అభిమానులకు ఇదే తరహా రోహిత్ ఆట వినోదం పంచింది. ఇన్నింగ్స్ తొలి బంతిని ఫోర్‌తో మొదలు పెట్టిన రోహిత్ ఎప్పుడెప్పుడు మ్యాచ్‌ను ముగిద్దామా అన్నట్లుగా వేగంగా దూసుకుపోయాడు. మరో ఎండ్‌లో శుబ్‌మన్ గిల్ (11 బంతుల్లో 16; 4 ఫోర్లు), కోహ్లి (18 బంతుల్లో 16; 3 ఫోర్లు) మాత్రం విఫలమయ్యారు. షాదాబ్ చక్కటి క్యాచ్‌కు గిల్ వెనుదిరగ్గా, పేలవ షాట్ ఆడి కోహ్లి నిష్క్రమించాడు. అయితే రోహిత్ జోరును మాత్రం పాక్ అడ్డుకోలేకపోయింది. 36 బంతుల్లోనే అతను 3 ఫోర్లు, 4 సిక్సర్లతో రోహిత్ అర్ధసెంచరీ పూర్తయింది. ఆ తర్వాతా పాక్ బౌలర్లను వదలకుండా మరో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు బాదిన రోహిత్ జట్టును గెలుపు దిశగా తీసుకెళ్లాడు. కానీ విజయానికి మరో 36 పరుగులు చేయాల్సిన స్థితిలో అవుటై రోహిత్ వరల్డ్ కప్ చరిత్రలో ఎనిమిదో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అనంతరం అయ్యర్, కేఎల్ రాహుల్ (29 బంతుల్లో 19 నాటౌట్; 2 ఫోర్లు) కలిసి ఎలాంటి ఇబ్బంది లేకుండా మ్యాచ్‌ను ముగించారు. నవాజ్ వేసిన 31వ ఓవర్ మూడో బంతిని నేరుగా శ్రేయస్ బౌండరీకి తరలించగా అతని అర్ధసెంచరీతో పాటు భారత్ విజయం పూర్తయింది.

విజేతలు రిషిత, హృతిక్





న్యూఢిల్లీ: ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ ప్లేయర్లు బసిరెడ్డి రిషితా రెడ్డి, కటకం హృతిక్ మెరిశారు. రిషిత అండర్-16 బాలికల సింగిల్స్ విభాగంలో... హృతిక్ అండర్-14 బాలుర సింగిల్స్ విభాగంలో చాంపియన్స్‌గా నిలిచారు. శనివారం ఇక్కడి డీఎల్‌టీఏ కాంప్లెక్స్‌లో జరిగిన ఫైనల్స్‌లో రిషిత 6-4, 6-3తో ఐషి బిష్త్ (ఢిల్లీ)పై, హృతిక్ 6-4, 6-3తో ప్రకాశ్ శరణ్ (కర్ణాటక)పై విజయం సాధించారు.

షాంఘై ఓపెన్ టోర్నీ ఫైనల్లో బోపన్న జోడీ

షాంఘై: ఈ ఏడాది మూడో టైటిల్ సాధించేందుకు రోహన్ బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ విజయం దూరంలో నిలిచింది. షాంఘై ఓపెన్ మాస్టర్స్ సిరీస్-1000 టెన్నిస్ టోర్నీలో బోపన్న-ఎబ్డెన్ ద్వయం టైటిల్ పోరుకు అర్హత సాధించింది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ జంట 7-6 (7/0), 4-6, 10-2తో 'సూపర్ టైబ్రేక్'లో సాదియో డుంబియా-ఫాబియన్ రెబూల్ (ఫ్రాన్స్) జోడీపై గెలిచింది. గంటా 39 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న-ఎబ్డెన్ ఎనిమిది ఏస్‌లు సంధించారు. నేడు జరిగే ఫైనల్లో మార్సెల్ గ్రానోలెర్స్ (స్పెయిన్)-హొరాసియో జెబలాస్ (అర్జెంటీనా)లతో బోపన్న-ఎబ్డెన్ తలపడతారు. ఈ ఏడాది బోపన్న-ఎబ్డెన్ ద్వయం ఇండియన్ వెల్స్ ఓపెన్ మాస్టర్స్ టోర్నీలో, దోహా ఓపెన్‌లో టైటిల్స్ సాధించి... యూఎస్ ఓపెన్, మాడ్రిడ్ ఓపెన్ మాస్టర్స్ టోర్నీ, రోటర్‌డామ్ ఓపెన్ టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచింది.



2036 ఒలింపిక్స్ ఆతిథ్యంపై భారత్ దృష్టి

ఐఓసీ సెషన్స్ ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి

ముంబై: విశ్వక్రీడల ఆతిథ్యంపై భారత్ దృష్టి పెట్టినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు భారత ప్రభుత్వం ఆసక్తిగా ఉందన్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) సెషన్స్ ప్రారంభోత్సవ సందర్భంగా ఇక్కడికి విచ్చేసిన మోదీ మాట్లాడుతూ 'ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారతీయులంతా ఎదురుచూస్తున్నారు. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే ప్రణాళికల్లో ఉన్నాం. ఇది 140 కోట్ల భారతీయుల కల. దీన్ని ఐఓసీ సహకారంతో సాకారం చేస్తాం. దీనికంటే ముందు 2029లో యూత్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు మేం రెడీగా ఉన్నాం' అని మోదీ అన్నారు. క్రీడాస్ఫూర్తి అనేది విశ్వవ్యాప్తమని, ఇందులో పరాజితులెవరూ ఉండరని... కేవలం విజేతలు, నేర్చుకునేవారే ఉంటారని మోదీ చెప్పారు. 141వ ఐఓసీ సెషన్స్ శనివారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతాయి. 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో కొత్త క్రీడాంశాలకు చోటు కల్పించడం, ఓటింగ్, ఆమోదం తదితర నిర్ణయాలను ఐఓసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు తీసుకుంటుంది.



ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్‌తో మోదీ

'భారీ విజయాలపై ఇంగ్లండ్ దృష్టి పెట్టాలి'

కృష్ణమాచారి శ్రీకాంత్

డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌కు ఆదివారం అఫ్గానిస్తాన్‌తో పెద్దగా సవాలైతే ఎదురుకాదు. ఢిల్లీలో అఫ్గాన్ స్పిన్నర్లకు పిచ్ నుంచి సానుకూలత లేకపోతే మ్యాచ్ ఏకపక్షమయ్యే ఫలితంలో ఏ మార్పు ఉండదు. ఈ నేపథ్యంలో నేడు అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు పెద్దగా ప్రాధాన్యం లేదనే చెప్పొచ్చు. అయితే గాయం నుంచి కోలుకున్న బెన్ స్టోక్స్ బరిలోకి దిగేందుకు, ఫామ్‌ను అందిపుచ్చుకునేందుకు ఈ మ్యాచ్ ఉపయోగపడుతుంది. ఇంగ్లండ్‌కు ఈ స్టార్ ఆల్‌రౌండర్ ఫిట్‌నెస్ ఎంతో కీలకం. ఏడాది క్రితం వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించిన స్టోక్స్ ఇంగ్లండ్ ప్రపంచకప్ టైటిల్ నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతోనే ఈ ఫార్మాట్‌లో పునరాగమనం చేశాడు. 50 ఓవర్ల మ్యాచ్‌లో అతను ఎప్పుడైనా ప్రమాదకర ఆటగాడని ఇదివరకు ఎన్నో సార్లు రుజువు చేశాడు. మరోవైపు దక్షిణాఫ్రికా చేతిలో ఆస్ట్రేలియా చిత్తుగా ఓడటం ఇంగ్లండ్ సహా సెమీస్ బరిలో ఉంటామనుకున్న మిగతా జట్ల ఉత్సాహంపై నీళ్లుచల్లింది. ఎందుకంటే ఇంగ్లండ్ కూడా న్యూజిలాండ్ చేతిలో అలాంటి పరాజయాన్నే చవిచూసింది. ఇలాంటి అత్యల్ప స్కోర్ల మ్యాచ్‌లతో నాకౌట్ దశ చేరేందుకు చివరికొచ్చేసరికి రన్‌రేట్ కీలకమవుతుంది. కాబట్టి సెమీస్‌లో ఎవరూ ఖాయమని అనుకోవడానికి లేదు. అయితే ఇంగ్లండ్... అఫ్గాన్ తదితర జట్లపై భారీ విజయాలపై దృష్టి పెడితే మంచిది. ఢిల్లీ లాంటి పిచ్‌పై ఇంగ్లండ్ బ్యాటర్లు చెలరేగేందుకు చక్కని అవకాశం కల్పిస్తుంది.

పోరాడి ఓడిన రష్మిక

సాక్షి, హైదరాబాద్: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నమెంట్‌లో హైదరాబాద్ క్రీడాకారిణి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం ముగిసింది. బ్యాంకాక్‌లో శనివారం జరిగిన సింగిల్స్ సెమీఫైనల్లో రష్మిక 7-6 (7/5), 6-7 (5/7), 2-6తో టాప్ సీడ్ పటాచారిన్ చీప్‌చందెజ్ (థాయ్‌లాండ్) చేతిలో పోరాడి ఓడిపోయింది.



సెమీఫైనల్లో సింధు పరాజయం

వాంటా (ఫిన్‌లాండ్): ఈ ఏడాది తొలి టైటిల్ కోసం భారత స్టార్ షట్లర్ పీవీ సింధు నిరీక్షణ కొనసాగుతోంది. ఆర్కిటిక్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో సింధు పోరాటం ముగిసింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ప్రపంచ 13వ ర్యాంకర్ సింధు 63 నిమిషాల్లో 12-21, 21-11, 7-21తో ప్రపంచ 11వ ర్యాంకర్ వాంగ్ జి యి (చైనా) చేతిలో ఓడిపోయింది. గతంలో వాంగ్ జి యితో ఆడిన రెండుసార్లూ గెలిచిన సింధు మూడోసారి మాత్రం పరాజయం చవిచూసింది. సెమీఫైనల్లో ఓడిన పీవీ సింధుకు 6,090 డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 5 లక్షలు)తోపాటు 6,420 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ఈ ఏడాదిలో సింధు ఇప్పటి వరకు 18 టోర్నమెంట్‌లు ఆడగా... స్పెయిన్ మాస్టర్స్ టోర్నీలో రన్నరప్‌గా నిలిచి, మరో మూడు టోర్నీల్లో సెమీఫైనల్ చేరింది.



విలియమ్సన్‌కు గాయం: మూడు మ్యాచ్‌లకు దూరం

చెన్నై: ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ! అనుభవజ్ఞుడైన కెప్టెన్ కేన్ విలియమ్సన్ బొటన వేలి గాయంతో ఏకంగా మూడు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా బ్యాటింగ్‌లో పరుగు తీస్తున్న సమయంలో ఫీల్డర్ విసిరిన త్రో కారణంగా అతని ఎడమ చేతి బొటన వేలికి గాయమైంది. దీంతో 78 పరుగుల వద్ద కేన్ రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. అయితే తదనంతరం ఎక్స్‌రే తీయగా వేలికి ఫ్రాక్చర్ అయినట్లు తేలింది. దీంతో తదుపరి మూడు మ్యాచ్‌లకు (18న అఫ్గానిస్తాన్‌తో; 22న భారత్‌తో; 28న దక్షిణాఫ్రికాతో) అతను దూరం కానున్నాడు. అతను గాయం నుంచి కోలుకున్న తర్వాతే వచ్చే నెల మ్యాచ్‌లకు అందుబాటులో ఉండేది లేనిది తెలుస్తుంది.



గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



వడ్డెర/దేరంగుల, వయస్సు: 26 సం॥లు, /5'9" ఎత్తు/ B.Tech/ సివిల్ ఇంజినీర్ వరుడికి తగిన వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ సంప్ర: 8096873849, 9502335059 [HA-11794]

SC మాదిగ/కట్న ప్రసక్తిలేదు/28/5'10"/ B.Tech (సివిల్), అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (A.C.T.O), 90,000/- PM, వెల్‌సెటిల్డ్ వరుడికి అందమైన సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువు కావలెను. Ph: 9966775825 [HA-11794]

55, ఎన్నారై/80 వేలు, సొంత ఇల్లు, '60, రిటైర్డ్, చిల్డ్రన్ సెటిల్ విదేశంలో', హెల్తీ, '65, సొంత ప్రాపర్టీస్, చెన్నై, ఒంటరి, 'లైఫ్ పార్ట్‌నర్ లేదని దిగులు ఎందుకు? మీ డీటైల్స్‌ని వాట్సప్. 6304826162 [HA-11794]

36 సంవత్సరాల బిజినెస్ చేస్తున్న వరుడికి వధువు కావలెను. రెండవ/విడో పిల్లలు ఉన్నవారు అయినా సంప్రదించండి. ధౌరీ, కుల ప్రసక్తిలేదు. Ph: 8885582668 / 7396730091 [H-793471]

SC మాల క్రిస్టియన్/36y/5'7"/B.Tech/ Govt. ఎంప్లాయి (ONGC), 1,10,000/- గల వరుడికి వధువు కావలెను. సంప్ర: 040-35047058 / 8523086602 [H-788698]

BC-C క్రిస్టియన్/30y/5'7"/ Govt. జాబ్ సచివాలయం, B.Tech (ECE), 50,000/- (pm) గల వరుడికి (Believer) వధువు కావలెను. సంప్ర: Ph: 040-35047058 / 8523086602 [H-788698]

SC మాదిగ & క్రిస్టియన్: M.Tech, NIT/ C.Govt. AEE/ ONGC/ 14 Lakhs. PA/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్నప్రసక్తి లేదు. Ph: 9676995093 [H-13201]

SC మాల : కట్నప్రసక్తి లేదు/ B.Tech /C.Govt. మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 80,000/- PM/ 5'10"ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195 [H-13201]

బ్రాహ్మణ: 2వ పెళ్లి/ గుడ్ లుకింగ్ & ఫ్యామిలి/ 45/5'10"/ MBA, BE/SWE/5L.PM /కోట్ల ఆస్తి/ వరుడికి 1st మ్యారేజ్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 8367619527, 9515349877 [H-13201]

2వ పెళ్లి: డిగ్రీ/ Govt. జాబ్/A.P. ట్రాన్స్‌కో/ 1,20,000/- PM/ 5'8"ఎత్తు/ 45 సం॥ల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [H-13201]

40 సం॥ వయసు కలిగి, అవివాహితుడైన PG చదివిన 5.7" ఎత్తు, 25 లక్షల ఆదాయం, హైదరాబాద్‌లో సెల్ఫ్ ఎంప్లాయి వరునికి వధువు కావలెను. సం॥ 9985637279 [WB-30813]

రెడ్డి: 32y/ 5'9"/ M.Tech/ 3 లక్షలు నెలకు/ 100Cr/ ప్రాపర్టీ WELL Settled వరుడికి వధువు కావలెను డైరెక్ట్ No Brokers. Ph: 8019468462, 8897213126 [H-793411]

Mala/Hindu/30/5'6"/ B.Tech/ NIT/SWE/ Hyd/ 50L P.A/ Crores Property All are family Eng, Dr, Well Settled Family గల వరుడికి తగిన అమ్మాయి కావలెను. Ph: 9494252545 [H-793471]

కాపు, CNB, 31, 5'9", M.Tech, 200 Cr. ఆస్తి, సొంత వ్యాపారం గల అందమైన వరునకు Any PG డాక్టర్ / Any PG ఇంజనీర్ వధువుగా కావలెను. డైరెక్ట్. 96429 57888 [B-788038]

★★

డైరెక్ట్. కాపు/5'5"/55Years/M.Sc. కుల పట్టింపు లేదు. నెలకు రూ. నలభైవేల ఆదాయం కలిగి, 50 లక్షల స్థిరాస్తి గల వ్యక్తికి వివాహానికి మంచి మనసున్న వధువు కావలెను. పిల్లలు ఉన్నా, లేకున్నా ఓకె. సంప్ర : 83414 82731 [H-1021999]

కుమ్మరి/ 52yrs/ తిరుపతి/ కులపట్టింపులేదు/ 43000/- ఎలాంటి బాదర బందీలేని,తల్లితో పాటు ఉంటున్న పెన్షన్ దారునికి విడో,డైవర్సీ అయిన వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర: 8008068229. [T-764092]

వైశ్య, 42Y, 5'3, B.A నాకు కుల ప్రసక్తి లేదు. 42Y, లోపు వధువు కావలెను. D.No. 14-32-21 వార్డు 22 తెనాలి-2 డైరెక్ట్. 63015 54541 [B-1210194]

ఎరుకుల 42 నుండి 50 మధ్య ఉన్న ఏ బాదర బందీలేని వితంతువు చదువు లేని కలర్ ఎరుపు, సెల్ : 80089 75044 [B-1210193]

భీమవరం క్షత్రియ రాజులు, సెంట్రల్ Govt Job, సొంత ఇల్లు, 2వ పెళ్లి, 46 సం॥ వెల్ సెటిల్డ్ వరుడికి కుల ప్రసక్తిలేని సంప్రదాయ వధువు కావలెను. నో బ్రోకర్స్. 95734 28169 [B-788048]

రెడ్డి Male, 33 సం॥ Fair 5'-10", M.Tech, M.S (USA) 2.5 Cr ప్రోపర్టీ Rs. 3.L / PM గల వరుడుకి డిగ్రీ చదివిన వధువు కావలెను. Cont: 94932 42896 [G-786001]

ముస్లిం షేక్ : 27 yrs/ 5.8/ BBM, MBA 8 Lakhs salary:P.A. వరుడికి తగిన చదువుకున్న, సాంప్రదాయమైన ముస్లిం వధువు కావలెను. డైరెక్ట్ వాట్సప్ - 79815 61643. [L-781040]

వరుడు కావలెను



కుల, ఆస్తి పట్టింపులేదు/బిజినెస్, జాబ్, 2L pm, 8 కోట్ల ప్రాపర్టీ అందమైన వధువుకి 1, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం Ok. ఖచ్చితంగా కుదర్చబడును. Ph: 9704477206 [H-793471]

రెడ్డి/45yrs/కులపట్టింపు లేదు/2nd మ్యారేజ్, Govt ఎంప్లాయ్ 60K (pm). వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 9492081545 [H-788697]

కాపు/50yrs/5'4"/కులపట్టింపు లేదు/ ఫెయిర్/ PG/Govt ఎంప్లాయ్ 85K (pm) బిజినెస్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8008474869 [H-788697]

2వ పెళ్లి/37yrs/Govt.ఎంప్లాయ్/ 2,00,000/- (pm) వెల్ సెటిల్డ్, కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను. (పిల్లలు ఉన్నా OK) సంప్ర : 7386550413 [H-788697]

కాపు/35yrs/కులపట్టింపు లేదు/2nd మ్యారేజ్/ ఫెయిర్/Govt ఎంప్లాయ్ 60K (pm), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-788697]

కాపు/40yrs/కులపట్టింపు లేదు/2nd మ్యారేజ్/Govt ఎంప్లాయ్ 80K (pm)/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర : 7095282404 [H-788697]

రెడ్డి/విడో/ 49y / 5'5"/V.Fair / Govt (HM)/ సొంత ఇల్లు/25 ఎకరాల మాగాణి/2L/ PM పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9492718486 [H-793369]

పద్మశాలి/ విడో / 51y /సొంత ఇల్లు & షాప్/6 ఎకరాల పొలం గల ఒంటరి వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9703982351 [H-793369]

పద్మశాలి/60y / విడో / 53y / ఫ్యామిలీ పెన్షనర్/50,000/- PM/ సొంత ఇల్లు/కోచింగ్ సెంటర్ /1L PM ఆస్తి, కుల పట్టింపు లేని వధువుకి వరుడు కావలెను. పిల్లలులేరు. Ph: 6303063858 [H-793369]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 26, 6' 1", Engineer, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 6', Software Developer, 140 K, H1. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Germany, BE, MS, 28, 6', Data Architect, 15 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 28, 6' 2", Associate, 15 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి MBBS, MD, 27, 5' 2", PG Doctor, 15 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Motati, BE, MS, 27, 5' 4", SWE, 200 K, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 27, 5' 7", Deloitte, 10 L P/A, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 8", Data Engineer, 110 K, H1, USA, Rich. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Business, MBA, 29, 5' 11", Hyd, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 9", SWE, 175 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (BITS), 30, 5' 7", SWE, 20 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Pittsburgh, M Tech (IIIT), MS, 30, 6' 2", Sr Engineer, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BS, 24, 5' 5", Analyst, 75K, H1, USA, Rich Family, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 5' 4", SWE, 72 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 27, 5' 3", PG Doctor, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 32, 5' 7", Data Manager, 200 K, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

FC/విడో /60y / రిటైర్డ్ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/5 ఎకరాల పొలం/ఏ బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 9121509718 [H-793369]

రెడ్డి/విడో/51y/5'3"/ డిగ్రీ / 25,000PM / సొంత ఇల్లు/3 ఎకరాల ల్యాండ్/సొంత బిజినెస్ కలిగిన వధువుకి కులప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8019324258 [H-793369]

SC మాల/25/5'5"/ B.Tech (NIT), Preventive Officer in Customs, 65,000/- pm, Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 8978880072 [HA-11794]

కమ్మ/విడో/53y/5'2"/ ప్రొఫెసర్ ఆంధ్రా, Hydలో సొంత బిజినెస్/ రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. (ఇల్లరికం) వారికి ప్రాధాన్యత (నో బ్రోకర్స్). Ph: 7799083390 / 7386660643 [H-793471]

కమ్మ/28/5'6"/ B.Tech/ 30L P.A * రెడ్డి /36/5'7"/B.A, * కాపు/26/5'4"/MBA/ 75K. అందమైన వధువులకు వెల్‌సెటిల్డ్ వరులు కావలెను. Ph: 9247217621 [H-793471]

రెండోపెళ్ళి: విడో/49y/Govt Emp/ EE(PCB Dept)/ 2L P/M సొంత విల్లా / 30ఎ॥ ల్యాండ్స్/కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు, కులప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8019657451 [H-793510]

రెడ్డి: 28y/ 5'4"/ Fair/ డైవర్సీ/MBA / బిజినెస్/26L P/A & వైశ్య 25Y/ 5'5"/ B.Tech. MS(Job in USA) గల వధువులకు తగిన వరులు కావలెను. Ph: 6309344166 [H-793510]

కాపు: 24y/ 5'6"/ Fair/Degree /Own House/ 7ఎ॥ ల్యాండ్స్ గల అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 9553652167 [H-793510]

రెడ్డి: 25y/ 5'4"/ Fair/ BE/MNCలో Job /24LP/A/ వెల్ సెటిల్ ఫ్యామిలీ వధువుకు తగిన వరుడు కావలెను Ph: 9848226983 [H-793510]

ఉచిత పెళ్లి చూపులు/ అన్ని కులాల 1వ, 2వ పెళ్లి సంబంధాలు వెంటనే కుదుర్చబడును. వధువులు, వరులు కావలెను. No Age Limit. ఫోన్ : 9392001961. [HA-788337]

కాపు/34, Govt. Emp/ 40,000/- PM, Partial Blind తల్లిదండ్రులు లేరు, కన్వర్టెడ్ క్రిస్టియన్, No Caste Bar, క్రిస్టియన్ వరుడు కావలెను. ఫోన్: 9059035448, 9290746424 [HA-788337]

రెడ్డి/ 2nd మ్యారేజ్ / కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/ వయస్సు: 32, Qly: డిగ్రీ / బిజినెస్‌లు కలిగిన అందమయిన వధువు కి వరుడు కావలెను. (ఇల్లరికము అయినా OK) ఫోన్ : 8143011223. [HA-788337]

రజక/ కట్న ప్రసక్తి లేదు. B.Tech/ C. Govt. మేనేజర్ / SBI Bank / 70,000/- PM గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7013449343 [HA-788337]

కాపు/45/డిగ్రీ/విడో, పెన్షనర్, 60,000/- PM, 50cr. స్థిరాస్తి Hyd లో బాగా స్థిరపడిన బాదరబందీలేని వధువుకు ఇల్లరికం వరుడు కావలెను. ఫోన్:9573943211, 9346929647 [HA-788337]

SC మాదిగ క్రిస్టియన్/30y/5'1"/ E.E (IIT Hyd) Govt. AP TRANSCO (PM) 1,10,000/- అందమైన వధువుకి (Spiritual) వరుడు కావలెను. సంప్ర: Ph: 040-35047058 / 8523086602 [H-788698]

SC- మాదిగ/28y/5'2"/(SG) Teacher, 50K (pm) గల వధువుకి వరుడు కావలెను. Ph: 8523086602 / 8886866774 [H-788698]

కాపు క్రిస్టియన్/27y/5'7"/ B.Tech (Civil) Enigineering Software, 70K (pm) గల వధువుకి వరుడు కావలెను. సంప్ర: Ph: 8523086602 / 8886866774 [H-788698]

వడ్డెర: B.Tech/C.Govt Asst మేనేజర్ / కెనరా బ్యాంక్/ 55,000/- PM/5'4" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [H-13201]

SC మాల&క్రిస్టియన్ : M.Tech/ C.Govt. డిప్యూటి మేనేజర్/SBI/ 65000/- PM/ 5'4" ఎత్తు / 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [H-13201]

యాదవ: B.Tech/ ఏకైక కుమార్తె / C.Govt. Asst. మేనేజర్/ కెనరా బ్యాంక్/ 45,000/- PM/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [H-13201]

కాపు: 53yrs/ 2వ పెళ్లి/ఫ్యామిలి పెన్షన్ 50,000/- pm & సొంత ఇల్లు, 20 ఎ॥రాల వ్యవసాయ భూమి గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 8885374003 [H-13201]

SC క్రిస్టియన్ : 26/ 5'4"/ B.Tech/ SWE/ 50K.pm/ వెల్ సెటిల్డ్ ఫ్యామిలి గల అందమైన వధువుకు తగిన వరుడుకావలెను. వాట్సప్: 8125548806, 9515658310 [H-13201]

వైశ్య: 46y/ 5'5"/ G.Employ/ 1లక్ష నెలకు/50 కోట్ల ప్రాపర్టీ Well Settled Rich Ladyకి వరుడు కావలెను. కులప్రసక్తి లేదు Ph: 7396608019, 8897213126 [H-793411]

కమ్మ: 50y/5'3"/ సొంత బట్టల షాపు/ 2 లక్షలు నెలకు 10Cr కోట్ల ప్రాపర్టీ Widow వధువుకి వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 8019484384, 7396608019 [H-793411]

రెడ్డి: 28y/5'6"/ MBA/ 80 వేలు నెలకు 40Cr కోట్ల ప్రాపర్టీ Only Daughter వధువుకి వరుడు కావలెను. Ph: 8897213126, 8019484384 [H-793411]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc '27/5'4"/MBA '30/5'3"/ B.Sc '27/5'2"/ఇంటర్ '32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/పురోహితులకు మ్యారేజ్ త్వరగా కుదర్చబడును. Ph:7842635086 [HA-13201]

కమ్మ/27/ఇంటర్/25/ ఇంటర్/30/ డిగ్రీ / వధువులకు, కమ్మ కులమునకు చెందిన వరులు కావలయును. కంట్రాక్ట్ నెం: 89855 80896 [L-798846]

మాల (SC) క్రిస్టియన్ 27/5.4, B.Tech Software 6Lacs P/A కు వరుడు కావలెను సంప్రదించండి: 93984 50329 [P-127]

★★

అదృష్టవంతమైన ఆధ్యాత్మికమైన కాపు వరుడు కావలెను. అందమైన విద్యావంతురాలైన ఐశ్వర్యవంతురాలైన 26 సం॥ విశాఖపట్నం మూగ వధువుకి. Cell: 7032375388, 8341014640 [S-771189]

పద్మశాలి, క్రిస్టియన్, డైవర్సీ (BPT, MIAP) 30 yrs, 5'.1", Good Look, ఉద్యోగం, 35,000/- (PM), Property : 50 Lakhs, Girl. 5 Yrs, No Caste, No Brokers, VJA ✆ 94946 50753 [B-1210228]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ, లేట్ మ్యారేజెస్, డైవర్సీ, విడోస్, విడోయర్స్, పెన్షనర్స్, అన్ని కులాలవారికి త్వరగా కుదుర్చబడును స్త్రీలకు ఫ్రీ. Ph: 7702526428 [H-793510]

హై/రిచ్/ఎలైట్ సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, టాప్ బిజినెస్, NRI, ఉన్నత ప్రొఫెషనల్ మ్యాచెస్. అన్నికులాల మొదటి, సెకండ్, అలస్య పెళ్లి సంబంధాలు చూడబడును. రిజిస్ట్రేషన్ కోసం వాట్సప్ 9347668696 చేయండి. [HA-11794]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13202]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13202]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13202]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles తో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13202]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7093016945/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13202]

మైత్రి రెడ్డి మ్యారేజ్ బ్యూరో USA, Local Matches చూడబడును 5Cr to 500Cr Rich Profiles Only Whatsapp: 8897213126, 8019468462 [H-793411]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10275]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-788919]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-189422]

18 సం.ల అనుభవం. జాతక లగ్నంలో వివాహ సమస్య-పరిష్కారములతో సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI,Govt., రిచ్ వార్కి పెళ్లి సంబంధాలు ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, ఒక నమ్మకం. నమో వెంకటేశాయ. 7093722724. [T-1953]

★★


హిందూ, క్రైస్తవ, మాలల వివాహ పరిచయ వేదిక కళ్యాణ మాల 14-10-2023 శనివారం ఉ. 10 గం. నుండి 2 గం. వరకు సెయింట్ జాన్స్ లూథరన్ చర్చి, రామారావుపేట, కాకినాడ. ✆ 9440545049 [B-788195]



సంక్షేమం X మౌలికం

ఛత్తీస్‌గఢ్‌లో ఈసారి హోరాహోరీ! • కాంగ్రెస్‌కే స్వల్ప మొగ్గంటున్న సర్వేలు • గిరిజన పార్టీతో చేటెవరికో!





ఛత్తీస్‌గఢ్‌లో ఈసారి అసెంబ్లీ ఎన్నికలను పాలక కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు, బీజేపీ మౌలిక సదుపాయాల వాగ్దానాలకు మధ్య పోరుగా భావిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా స్వీప్ చేసిన కాంగ్రెస్, మళ్లీ అదే ఫలితాన్ని పునరావృతం చేయాలని పట్టుదలగా ఉంది. దక్షిణాదిలో కీలకమైన కర్ణాటకలో ఇటీవలే బీజేపీ నుంచి అధికారాన్ని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం తెలిసిందే. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఛత్తీస్‌గడ్‌తో పాటు రాజస్తాన్‌లో **కూడా ఆ పార్టీ అధికారంలో ఉంది. అక్కడ కాస్త కష్టమేనన్న అంచనాల నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌ను ఎలాగైనా నిలుపుకోవాలని పట్టుదలగా ఉంది. అందుకే** ఇప్పటికే అమల్లో ఉన్నవాటికి **తోడుగా** మరెన్నో సంక్షేమ పథకాలను సీఎం భూపేశ్ భగేల్ ప్రకటిస్తున్నారు. మరోవైపు చిరకాలం పాటు తమ పాలనలో ఉన్న రాష్ట్రాన్ని గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కోల్పోయిన నేపథ్యంలో ఈసారి ఎలాగైనా సత్తా చాటాలని బీజేపీ పట్టుదలగా ఉంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ కొంతకాలంగా తరచూ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. పుంఖానుపుంఖాలుగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రకటిస్తున్నారు. వాటితో రాష్ట్ర భాగ్యరేఖలే మారతాయని, యువతకు భారీగా ఉపాధి దొరుకుతుందని చెబుతూ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు పార్టీల ప్రచారంలో ఓటరు దేనికి జై కొడతాడో చూడాలి...

బీజేపీ బలాలు...

- ఇతర అంశాలు ఎన్నున్నా అన్నింటి కంటే ప్రధానమైనది ఎప్పట్లాగే హిందుత్వ కార్డే. కాకుంటే ఈ విషయంలో గ్రామీణ ఓట్లను ఈ మేరకు సంఘటితం చేస్తుందన్నది ఈసారి కీలకం కానుంది.
- 15 ఏళ్ల వరుస పాలనలో చేసిన అభివృద్ధిని కూడా కమలదళం బాగానే ప్రచారం చేస్తోంది.
- కాంగ్రెస్ ఐదేళ్ల పాలనలో అవినీతిలో కూరుకుపోయిందని గట్టిగా ప్రచారం చేస్తోంది.
- అయితే గతంలో రమణ్‌సింగ్‌లా ఈసారి బీజేపీ సీఎం అభ్యర్థిగా ఎవరినీ ప్రచారం చేయడం లేదు. ఇది కాస్త ప్రభావం చూపే అంశమేనని అంటున్నారు.

అభివృద్ధే కాంగ్రెస్ మంత్రం

- బీజేపీ హిందూత్వ వాదానికి కౌంటర్‌గా రాష్ట్ర కాంగ్రెస్ కొంతకాలంగా ఉదారవాద హిందూత్వ గళం వినిపిస్తోంది. ఇది కొంతవరకు కలిసొస్తుందని భావిస్తోంది.
- సీఎం భగేల్ ఓబీసీ నేత కావడం ఆ సామాజిక వర్గంలో తమ ఓట్లను మరింత సంఘటితపరుస్తుందని ఆశిస్తోంది.
- పేదలకు, రైతులకు అనుకూలంగా అమలు చేస్తున్న పలు పథకాలు ఈసారి కచ్చితంగా గట్టెక్కిస్తాయని భగేల్ నమ్ముతున్నారు.
- వీటికి తోడు ఛత్తీస్‌గఢ్ ఆత్మగౌరవాన్ని ఇటీవలి కాలంలో పదేపదే తెరపైకి తెస్తున్నారు. తద్వారా ఓటర్లను ఆకట్టుకోజూస్తున్నారు.
- అయితే అవినీతి ప్రచారం, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారేలా కనిపిస్తున్నాయి.

కీలకాంశాలు

- వరికి సరైన మద్దతు ధర కావాలని రైతులు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తున్నారు. క్వింటాలుకు రూ.2,500 మద్దతు ధర చెల్లిస్తామన్న 2018 నాటి హామీని భగేల్ సర్కారు నెరవేర్చలేదని ఆగ్రహంగా ఉన్నారు.
- కాంగ్రెస్ తరఫున సీఎం భగేల్ అన్నీ తానై నడిపిస్తున్నారు. అయితే పార్టీలో అసమ్మతులు ఆయనకు తలనొప్పిగా మారారు.
- డిప్యూటీ సీఎం కేపీ సింగ్‌దేవ్ రూపంలో భగేల్‌కు సొంత పార్టీలోనే గట్టి ప్రత్యర్థి పొంచి ఉన్నారు.
- ఇక బీజేపీకి ఇప్పటికీ మాజీ సీఎం రమణ్ సింగే రాష్ట్రంలో ఏకైక పెద్ద దిక్కు. 15 ఏళ్లు పాలించిన నేతగా ఈసారి తన అనుభవాన్నంతా రంగరిస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో గత మూడు ఎన్నికల్లో ఫలితాలు...

2013 అసెంబ్లీ ఎన్నికలు... (మొత్తం అసెంబ్లీ స్థానాలు 90)

పార్టీ	సీట్లు	ఓట్ల శాతం
బీజేపీ	49	41
కాంగ్రెస్	39	40.3
ఇతరులు	2	18.7

2018 అసెంబ్లీ ఎన్నికలు...

పార్టీ	సీట్లు	ఓట్ల శాతం
బీజేపీ	15	33
కాంగ్రెస్	68	43
ఇతరులు	7	24

2019 లోక్‌సభ ఎన్నికలు... (రాష్ట్రంలో మొత్తం లోక్‌సభ స్థానాలు 11)

పార్టీ	సీట్లు	ఓట్ల శాతం
బీజేపీ	9	51
కాంగ్రెస్	2	41
ఇతరులు	0	8



బరిలోకి గిరిజన పార్టీ

ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీ సంఘాల సమాహారమైన సర్వ ఆదివాసీ సమాజ్ ఇటీవలే హమార్ రాజ్ పేరుతో రాజకీయ పార్టీగా మారింది. ఒకనాటి కాంగ్రెస్ నేత అరవింద్ నేతం సారథ్యంలో ఎన్నికల బరిలో దిగుతోంది. ఫక్తు గిరిజన ఆచార వ్యవహారాలకు కట్టుబడి పని చేస్తామనే హామీతో దూసుకెళ్తోంది. రాష్ట్రంలో సంఖ్యాధికులైన గిరిజనుల్లో ఇది గట్టిగా ప్రభావం చూపితే అది బీజేపీ, కాంగ్రెస్‌ల్లో దేన్ని దెబ్బ తీస్తుందన్నది ఆసక్తికరం.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఆ లాకర్లలో రూ. 500 కోట్ల నల్లధనం

- 50 కేజీల బంగారం కూడా
- ఆరోపిస్తూ ధర్నాకు దిగిన బీజేపీ ఎంపీ

జైపూర్: బీజేపీ రాజ్యసభ సభ్యుడు కిరోడి మీనా రాజస్తాన్‌లో ఎన్నికల వేడిని మరింత రాజేశారు. జైపూర్‌లోని ఓ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలోని లాకర్లలో ఏకంగా రూ.500 కోట్ల నల్లధనం దాగుందని సంచలన ఆరోపణలు చేశారు. '50 కేజీల బంగారం సైతం దాచిపెట్టారు. రాష్ట్రంలో ప్రశ్నాపత్రాల లీకేజీ స్కామ్, ఐటీ స్కామ్, జల్‌జీవన్ మిషన్ స్కామ్‌లతో దీనికి సంబంధం ఉంది. పోలీసులు వచ్చి ఈ లాకర్లను తెరవాలి' అంటూ నగరంలో ఆ లాకర్లను నిర్వహించే సంస్థ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. లాకర్ల విషయం తేల్చేందుకు ఆదాయ పన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లు ఇప్పటికే అక్కడికి చేరుకున్నాయని బీజేపీ తెలిపింది. అయితే ఈ విషయంపై ఐటీ, ఈడీ స్పందించలేదు. '50 లాకర్లు ప్రస్తుతం నిర్వహణలోనే ఉన్నాయి. వాటిలో పది కొందరు ఉన్నతాధికారులకు చెందినవి' అని కిరోడి చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ స్పందించారు. 'లాకర్ల విషయంలో మేం మాత్రం ఏం చేయగలం?. మీడియాను వెంటేసుకొచ్చి కిరోడి ధర్నాలో కూర్చున్నారు. ఈడీ ఆఫీస్‌కెళ్లి తప్పుడు ఫిర్యాదులిచ్చారు. రాజస్తాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కిరోడి, మోదీ సర్కార్ చేస్తున్న కుట్ర ఇది' అని గెహ్లోట్ అన్నారు.

రాజస్తాన్‌లో బీజేపీపై ఏక్‌నాథ్ షిండే పోరు

జైపూర్: మహారాష్ట్రలో బీజేపీ మద్దతుతో ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న శివసేన చీలిక వర్గం నేత ఏక్‌నాథ్ షిండే రాజస్తాన్‌లో మాత్రం భిన్నంగా వ్యవహరించనున్నారు. రాజస్తాన్‌లో పలు చోట్ల షిండే వర్గం అభ్యర్థులు పోటీకి దిగుతూ ఎన్‌డీఏ పక్షానికి సవాల్ విసరనున్నారు. చాలా స్థానాల్లో బీజేపీతో తలపడే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పార్టీ అభ్యర్థుల్ని బరిలో దింపడంపై ఇప్పటికే ఏక్‌నాథ్ షిండే కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారని సమాచారం. శివసేన విల్లు, బాణం గుర్తును ఈ రాష్ట్ర ఎన్నికల్లో వినియోగించుకునేందుకు అనుమతించాలని ఈసీని షిండే కోరారని తెలుస్తోంది. ఇటీవల షిండే వర్గంలో చేరిన రాజస్తాన్ మంత్రి రాజేంద్ర సింగ్ తాజాగా 'ఎర్ర డైరీ'ని అసెంబ్లీలో బహిర్గతంచేయడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మరోవైపు ఇదే రాజేంద్రసింగ్‌పై బీజేపీ తమ అభ్యర్థి సుభ్‌కరణ్ చౌదరీని పోటీకి నిలబెట్టింది.

ఎరువుల కొరత లేకుండా చర్యలు

- రబీకి 20.53 లక్షల టన్నుల ఎరువులు అవసరం
- సీజన్ ప్రారంభానికి ముందే 8.14 లక్షల టన్నుల ఎరువులు

సాక్షి, అమరావతి: రబీ 2023–24 సీజన్‌లో ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రబీ సీజన్‌లో 20.53 లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయని అంచనా వేశారు. ఆ మేరకు కేటాయింపులు జరిపేందుకు కేంద్రం కూడా సంసిద్ధత వ్యక్తం చేసింది. రబీ కోసం అక్టోబర్ నెలలో 4.52 లక్షల టన్నుల ఎరువులు అవసరం. ప్రారంభ నిల్వలు 6.59 లక్షల టన్నులు ఉండగా.. అక్టోబర్ నెలకు సంబంధించి 1.55 లక్షల టన్నులు వచ్చాయి. దీంతో 8.14 లక్షల టన్నుల ఎరువుల నిల్వలుండగా, ఇప్పటివరకు 1.62 లక్షల టన్నుల అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం 6.52 లక్షల టన్నులు అందుబాటులో ఉన్నాయి. నవంబర్ నెలకు 2.50 లక్షల టన్నులు, డిసెంబర్ నెలకు 2.73 లక్షల టన్నులు, జనవరి–2024కు 4.38 లక్షల టన్నులు, ఫిబ్రవరి నెలకు 3.97 లక్షల టన్నులు, మార్చి నెలకు 2.43 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా వేయగా, ఆ మేరకు నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సీజన్‌లో ఆర్బీకేల ద్వారా 4.90 లక్షల టన్నులు ఎరువులు సరఫరా లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటివరకు 96,899 టన్నులను ఆర్బీకేల్లో నిల్వ ఉంచగా.. 13వ తేదీ నాటికి 15,144 టన్నులను రైతులకు విక్రయించారు. ప్రస్తుతం 81,755 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి.

ఆర్బీకేల్లోనూ ఎరువులు

రబీలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. డీఏపీ, ఎంటీపీలపైనే పూర్తిగా ఆధార పడకుండా కాంప్లెక్స్ ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచుతున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

వృద్ధ దంపతులపై ఏనుగుల గుంపు దాడి

భర్త దుర్మరణం, ప్రాణాలు దక్కించుకున్న భార్య

కుప్పం(చిత్తూరు జిల్లా): వృద్ధ దంపతులపై ఏనుగుల గుంపు చేసిన దాడిలో భర్త దుర్మరణం చెందగా, భార్య ప్రాణాలు దక్కించుకున్న ఘటన కుప్పం సరిహద్దులోని తమిళనాడు రాష్ట్రం నల్లచేన్లు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే... తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి సమీపంలోని మహారాజ్ కడా అటవీ ప్రాంతంలో నుంచి ఏనుగుల గుంపు శుక్రవారం రాత్రి పంట పొలాలపై పడి ధ్వంసం చేసుకుంటూ ఆంధ్ర అటవీ ప్రాంతం వైపు మళ్లింది. కుప్పం సరిహద్దుకు మూడు కిలో మీటర్ల దూరంలోని ఖాళీకోహిల్ గ్రామానికి చెందిన లక్ష్మణ్(60) తన భార్యతో కలసి పక్కనే ఉన్న నల్లచేన్లు గ్రామంలోని తమ వరి పొలాలకు కాపలాగా వెళ్లారు. పంటలను ధ్వంసం చేసుకుంటూ వచ్చిన ఏనుగుల గుంపు లక్ష్మణ్‌పై దాడి చేసింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయన భార్య ముగురమ్మ అక్కడి నుంచి పారిపోయి ప్రాణాలు దక్కించుకుంది. సమాచారం అందుకున్న తమిళనాడు అటవీశాఖ అధికారులు శనివారం ఉదయం ఘటనాస్థలానికి చేరుకున్నారు. లక్ష్మణ్ మృతదేహాన్ని కృష్ణగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, ప్రస్తుతం తమిళనాడు సరిహద్దు కాళైకోయిల్ గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తోంది. కుప్పం వైపునకు రాకుండా అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. సరిహద్దు గ్రామాల్లోని రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఏనుగులు ఏ క్షణంలోనైనా కుప్పం సరిహద్దులోకి వచ్చే అవకాశం ఉందని అటవీశాఖ అధికారి వైసీ రెడ్డి తెలిపారు.



ఏనుగుల దాడిలో మృతి చెందిన లక్ష్మణ్

ఈశాన్య రుతుపవనాలు మరింత ఆలస్యం

వర్షాల కోసం మరికొన్నాళ్లు ఎదురుచూపు

సాక్షి, విశాఖపట్నం: నైరుతి రుతుపవనాల తిరోగమనం నెమ్మదించింది. నిర్ణీత సమయంకంటే వారం రోజులు ఆలస్యంగా అంటే సెప్టెంబర్ 25న రాజస్థాన్ నుంచి ఈ రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభమైంది. తాజాగా ఈ ఉపసంహరణ రేఖ ఆంధ్రప్రదేశ్ మీదుగా విశాఖపట్టణాన్ని తాకుతూ పయనిస్తోందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శనివారం తెలిపింది. ఏటా 'నైరుతి' అక్టోబరు 15 నాటికి దేశం నుంచి పూర్తిగా నిష్క్రమించాల్సి ఉంది. ఉపసంహరణలో జాప్యం కారణంగా దీనికి మరింత సమయం పడుతుందని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఐఎండీ తాజా నివేదిక ప్రకారం ఈనెల 23–25 తేదీల మధ్య ఈశాన్య రుతుపవనాలు తమిళనాడులోకి ప్రవేశించే అవకాశం ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో వీటి ప్రవేశానికి మరింత సమయం పడుతుందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి జల్లులు, లేదా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.


తీరంలో 'సాగర్ కవచ్'


సాగర్ కవచ్ విన్యాసాల్లో భారత రక్షణ వ్యవస్థలు

సాక్షి, విశాఖపట్నం: ఉగ్రవాదులకు సవాల్ విసురుతూ..ఇండియన్ నేవీ, తీరగస్తీ దళం, మెరైన్ పోలీస్, ఫిషరీస్, కస్టమ్స్, ఇంటెలిజెన్స్, లైట్‌హౌస్‌లు, పోర్టులు, అటవీ శాఖ తదితర విభాగాలు..తీర ప్రాంతంపై భారత రక్షణ దళ పట్టుని ప్రదర్శించేందుకు 12,13 తేదీల్లో సాగర్ కవచ్ పేరుతో రెండు రోజుల పాటు సమర సన్నద్ధ విన్యాసాలు నిర్వహించాయి. ఇందులో భాగంగా సముద్ర తీర రేఖ కలిగి ఉన్న ఏపీ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఒడిశా, పుదుచ్చేరి తీర ప్రాంతాల్లో భద్రతా బలగాలు మోహరించాయి. ఇండియన్ నేవీ, కోస్ట్‌గార్డ్, మెరైన్ పోలీసు బృందాలు ద్వీపాల్లోనూ, సముద్ర మధ్య ప్రాంతాలు, మత్స్యకారుల బోట్లు ఒడ్డుకు చేరే ప్రాంతాల్లో విన్యాసాలు నిర్వహించారు. అంతర్రాష్ట్ర ఏజెన్సీల సమన్వయం, సమాచార భాగస్వామ్యం, సాంకేతిక పర్యవేక్షణలో మాక్ డ్రిల్ నిర్వహించి ఔరా అనిపించేలా తీర రక్షణ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పాయి. నేవీ, కోస్ట్‌గార్డ్‌కు చెందిన 40 నౌకలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు, హెలికాప్టర్లు ఈ విన్యాసాల్లో పాల్గొన్నాయి. విశాఖ, చెన్నై తీరాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేసి మాక్ డ్రిల్‌ని నిర్వహించారు. జాతీయ భద్రతని మరింత పెంపొందింప చేసేందుకు సాగర్ కవచ్ విన్యాసాలను నిరంతరం నిర్వహిస్తామని తూర్పు నౌకాదళ వర్గాలు వెల్లడించాయి.


దేశ సగటును మించి
రాష్ట్రంలో వేతన జీవులు
2022-23 లేబర్ ఫోర్స్ సర్వేలో వెల్లడి

సాక్షి, అమరావతి: దేశ సగటు కన్నా రాష్ట్రంలోనే వేతన పురుషులు, వేతన మహిళల శాతం ఎక్కువగా ఉంది. మహిళల దేశ సగటు 15.9 శాతం ఉంటే రాష్ట్రంలో అది 17.3గా ఉంది. అలాగే, పురుషులు దేశ సగటు 23.2 శాతం ఉంటే రాష్ట్రంలో 26.8 శాతం ఉన్నట్లు 2022–23 లేబర్ ఫోర్స్ సర్వే వెల్లడించింది. ఈ సర్వే నివేదికను కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. పట్టణాల్లో అయితే.. రాష్ట్రంలో పురుషులతో పాటు దాదాపు అదేస్థాయిలో మహిళలు కూడా వేతనాలపై జీవిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో రెగ్యులర్ వేతన మహిళలు 42.4 శాతం ఉండగా వేతన పురుషులు 47.4 శాతం మేర ఉన్నారు. అదే గ్రామీణ ప్రాంతాల విషయంలో 2021–22తో పోలిస్తే రాష్ట్రంలో వేతన పురుషులు, మహిళల శాతం కొంతమేర పెరిగింది. 2021–22లో వేతన పురుషులు 15.7 శాతం ఉండగా 2022–23లో 18.7 శాతం ఉన్నారు. అలాగే, 2021–22లో గ్రామీణ ప్రాంతాల్లో వేతన మహిళలు 9.7 శాతం ఉండగా 2022–23లో 10.7 శాతానికి పెరిగింది.



అతితక్కువ వేతన మహిళలు, పురుషులు

- అస్సాంలో 8.8 శాతం, బిహార్‌లో 9.0 శాతం చొప్పున అతితక్కువగా వేతన పురుషులున్నారు.
- బిహార్‌లో 6.7 శాతం జార్ఖండ్‌లో 4.7 శాతం, రాజస్థాన్‌లో 6.6 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 7.4 శాతం అతి తక్కువగా వేతన మహిళలున్నారు.



గెలాక్సీ గ్రానైట్‌లో ప్లాటినం

- చీమకుర్తి గనుల్లో విలువైన ఖనిజం
- గుర్తించిన భూగర్భ శాస్త్రవేత్తలు
- మార్కెట్‌లో బంగారానికి పోటాపోటీగా డిమాండ్
- కాన్సర్, పేస్‌మేకర్ ఇతర ఫార్మాస్యూటికల్స్‌కు ఉపయుక్తం
- జ్యువెలరీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కూడా వినియోగం
- రాష్ట్రంలో ఖనిజాదాయాన్ని పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలం



సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: ఎంతో ప్రఖ్యాతిగాంచిన గెలాక్సీ గ్రానైట్‌లో అత్యంత విలువైన ప్లాటినం నిక్షిప్తమై ఉంది. విభిన్న రంగాలకు ఎంతో ఉపయుక్తమైన ఈ ఖనిజం ప్రకాశం జిల్లా చీమకుర్తిలో లభ్యమవుతున్న గెలాక్సీ గ్రానైట్‌లో మిళితమై ఉందని భూగర్భ శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) లాంటి కేంద్ర సంస్థలు పరిశోధనలు నిర్వహించి ప్లాటినం లభ్యత ఏ స్థాయిలో ఉందనేది నిర్ధారిస్తే ప్రభుత్వానికి ఖనిజాదాయం పెరుగుతుంది. చీమకుర్తి మండలం రామతీర్థం పరిసరాల్లో 500 హెక్టార్లకు పైగా విస్తీర్ణంలో గెలాక్సీ గ్రానైట్ నిక్షిప్తమై ఉన్న సంగతి తెలిసిందే. గ్రానైట్ వెలికితీతకు ప్రభుత్వాలు 136 లీజులను మంజూరు చేయగా 32 మందికి పైగా లీజుదారులు 139 క్వారీలను నడుపుతూ గ్రానైట్ బ్లాక్‌లను తీస్తున్నారు. విభిన్న కారణాల రీత్యా పలు క్వారీల నుంచి బ్లాక్‌లు ఆశించిన స్థాయిలో రావడంలేదు. దాదాపు మూడు దశాబ్దాలుగా నడుస్తున్న ఈ క్వారీలకు సంబంధించిన డంప్‌లు సుమారు 200 హెక్టార్లకు విస్తరించాయి. ఈ డంప్‌ల్లో 200 కోట్ల టన్నులకు పైగా గ్రానైట్ వేస్ట్ ఉంటుందనేది అంచనా.

దక్షిణాఫ్రికాలో 80 శాతం వరకు...

ప్రపంచంలో అత్యధికంగా దక్షిణాఫ్రికాలోని సుర్‌బురి బేసిన్‌లో 80 శాతం వరకు ప్లాటినం నిల్వలు ఉండగా, రష్యాలోని యురల్ పర్వత శ్రేణులు, అమెరికా, జింబాబ్వే, ఆస్ట్రేలియాలోనూ ఇది లభిస్తోంది. మన దేశంలో కర్ణాటకలోని హుట్టి బంగారు గనుల దిగువన, ఒడిశాలోని బౌలా–నౌషాహిలలో, తమిళనాడులోని సీతంపూడి గనులు, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల్లోనూ 'ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ (పీజీఎం)' లభ్యతను నిర్ధారిస్తూ పదేళ్ల కిందటే జీఎస్ఐతో సహా ఇతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తమ పరిశోధనల ఫలితాలను వెల్లడించాయి.

ఎన్నెన్నో ప్రయోజనాలు..

నిజానికి.. ప్లాటినం, పల్లాడియం, ఇరిడియం, రోడియం, రుథేనియం, ఓస్మియం ఖనిజాల మిళితాన్ని 'ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ (పీజీఎం)' అంటారు. ఈ ఆరు ఖనిజాలు భౌతిక, రసాయనిక గుణాల సారూప్యతను కలిగి ఉంటాయి. ఈ ఖనిజాల సమ్మిళితాన్ని ఇరిడియం, ప్లాటినం సబ్ గ్రూపులుగా విభజిస్తారు. ప్లాటినం, పల్లాడియం, రోడియం ఖనిజాలు శాస్త్ర సాంకేతిక, ఆరోగ్య రంగాలకు ఎంతగానో ఉపయుక్తమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే..


- పెట్రోలియం రిఫైనరీ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇండస్ట్రీ (యాంటీ పొల్యూషన్ డివైజస్), ఫార్మాస్యూటికల్స్, గ్లాస్, ఫెర్టిలైజర్స్, ఎక్స్‌ప్లోజివ్స్, లాబ్స్ పరికరాల తయారీలో ప్లాటినం ఎంతగానో ఉపయోగపడుతుంది.
- జ్యువెలరీ రంగంలో ప్లాటినానిది ప్రత్యేక స్థానం. బంగారం, వెండి, రాగి లోహాలతో కూడిన అలంకరణ వస్తువుల తయారీలోనూ వినియోగిస్తారు.
- వైద్య రంగానికి సంబంధించి క్యాన్సర్ చికిత్సలో ప్లాటినం గ్రూప్ ఆఫ్ మెటల్స్ కీమోథెరపీకి ప్రాథమికంగా ఉపయోగపడతాయి. పేస్‌మేకర్ తయారీకి, (డెంటిస్ట్రీ.. దంతసంబంధ వైద్యం) ఎగుడు దిగుడు దంతాలు, ఎత్తు దంతాలను సరిచేసి వాటిని ఒకేరీతిన అమర్చి అందాన్ని ఇనుమడింపజేయడంలోనూ ప్లాటినానిది ప్రధానపాత్ర. ఇక ప్లాటినం– ఇరిడియంలను బయోమెడికల్ పరికరాల తయారీకి విరివిగా వినియోగిస్తారు.
- ప్లాటినం–రోడియం కలిసిన ఖనిజాలు ఫ్లాట్ స్క్రీన్ టెలివిజన్, కంప్యూటర్ మోనిటర్, హార్డ్‌డిస్క్‌లు, సెల్‌ఫోన్లు, డిజిటల్ కెమెరాలు, డిస్‌ప్లే ప్యానల్స్, ఆటోమొబైల్ డిస్‌ప్లేల తయారీకి ఉపయోగపడతాయి.

గ్రానైట్ డంప్‌ల నుంచి..

చీమకుర్తి గ్రానైట్‌లో ప్లాటినం ఉందనేది నిర్ధారితమైనందున ఇందులో ప్లాటినం సమ్మిళితాలు ఎంతశాతం.. ఎంతమేరకు లాభదాయకమనే స్పష్టత కోసం తదుపరి పరిశోధనలు నిర్వహించాలని గనుల శాఖ కేంద్ర ప్రభుత్వ సంస్థలను కోరాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర విభజన జరగకముందు వరకు జీఎస్ఐ, ఓఎన్‌జీసీ, ఎన్‌జీఆర్ఐ, ఎన్ఎండీసీ, ఎంఇఎల్ఎల్ (మినరల్ ఎక్స్‌ప్లోరేషన్ కంపెనీ లిమిటెడ్), ఏఎండీ (అటామిక్ మినరల్ డివిజన్), ఐబీఎం (ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్) తదితర కేంద్ర సంస్థలతో పాటు రాష్ట్ర పరిధిలోని అటవీ, జలవనరులు తదితర శాఖలతో సంయుక్తంగా స్టేట్ జియలాజికల్ ప్రోగ్రామింగ్ బోర్డు సమావేశాలు జరిగేవి. ఈ సందర్భంగా.. రాష్ట్రంలో తమకు కావాల్సిన సర్వేలు చేయాలని మైనింగ్ విభాగాలు కోరడంతో పాటు కేంద్ర సంస్థలు నిర్వహించిన ఖనిజాన్వేషణ నివేదికలను పొందేవి. తద్వారా మైనింగ్ రంగంలో ఏ రీతిన పురోగతి సాధించాలి, ఆదాయ సముపార్జన మార్గాల ప్రణాళిక సాధ్యమవుతుంది. ఇందులో భాగంగానే చీమకుర్తిలోని డంప్‌ల్లోని దాదాపు 200 కోట్ల టన్నుల గ్రానైట్ వేస్ట్‌ను ప్రాసెస్ చేయడానికి సాధ్యాసాధ్యాలపై దృష్టిసారించాలని నిపుణులు సూచిస్తున్నారు.

వంద గ్రాములు రూ.2.37 లక్షలు..

ప్లాటినం ధర కూడా ఎక్కువే. పలు సందర్భాల్లో బంగారం ధరతో పోటీపడుతుంది. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక గ్రాము ప్లాటినం ధర రూ.2,374లు. వంద గ్రాములు రూ.2.37 లక్షలకు పైగా పలుకుతోంది. ఆభరణాల తయారీ, అలంకరణలకు ప్లాటినం పెట్టింది పేరు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.